epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.
VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
24-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 113, పేజీలు : 10+6 వెల : 6.50

నేపాల్‌లో తలదాచుకొన్న మావోయిస్టు అరెస్టు

బెంగళూరు వరదలో కొట్టుకు పోయిన బంగారం



సిడ్నీలో ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ ఆత్మీయ ఆలింగనం

# ఈ బంధం.. బలోపేతం

## సిడ్నీలో ముక్తకంఠంతో భారత్, ఆస్ట్రేలియా పిఎంలు మోడీ, అల్బనీస్

## మోడీ ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా రాక్‌స్టార్ స్వాగతమే: అల్బనీస్

## మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత్: మోడీ

**సిడ్నీ,మే 23:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఉన్న బంధం యేళ్లనాటిదని, అన్నిరంగాల్లోను పరస్పర సహకారంతో ముందుకు పోతున్నట్లు ప్రధానిమోడీ పేర్కొన్నారు. క్రికెట్‌కు మించిన అనుబంధం రెండుదేశాలమధ్య ఉందన్నారు. కామన్‌వెల్త్, క్రికెట్, ప్రజాస్వామ్యం, రెండుదేశాల ప్రజలు, రెండుదేశాల దోస్తీతోపాటే ఇపుడు ఇంధనం, ఆర్థికవ్యవస్థ, విద్యారంగాలపరంగా కూడా రెండు దేశాలమధ్య విడదీయలేని బంధం నెలకొన్నదన్నారు. అన్నింటికంటే రెండుదేశాల్లోను ఒకరిపై ఒకరికి నెలకొన్న అపార విశ్వాసమే బంధం బలపడేందుకు దోహదంచేసిందన్నారు. సిడ్నీలో 20 వేలమందికిపైగా సిఇఒలు, వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులు హాజరైన సదస్సులో ఆయన మాట్లాడారు. మాబంధంకేవలం దౌత్యసంబంధాలకే పరిమితం కాలేదని చెపుతూ ప్రతి భారతీయుడు ఇపుడు ఆస్ట్రేలియాలోనివసిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రెండుదేశాలమధ్య సంబంధానికి షేన్‌వార్న్ మృతిగుర్తుచేస్తూ ఈ ఆస్ట్రేలియా క్రికెటర్ మృతిపట్ల వందలాదిగా భారతీయులు ప్రగాఢ సంతాపం ప్రకటించారన్నారు. మన ప్రియమిత్రుడు కోల్పోయినట్లు బాధపడ్డారని మోడీ వెల్లడించారు. తాను మొదటిసారి ప్రధానమంత్రి అయినపుడు 2014లో ఆస్ట్రేలియాకు వచ్చానని, ఆనాడే తాను ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చానని, త్వరలోనే మళ్లీ వస్తానని, 28 యేళ్లపాటు వేచి చూడాల్సిన అవసరం లేదని చెప్పానన్నారు. ఇపుడు ప్రపంచస్థాయి ఆర్థికసంస్థలు సైతం భారత్ ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందుతోందని విశ్వసిస్తున్నారన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకు భారత్‌కీలకం అని ఐఎంఎఫ్ చెప్పిందని, ప్రపంచబ్యాంకు కూడా అదేస్థాయిలో ≫2



మంగళవారం సిడ్నీలో జరిగిన మోడీ సభకు హాజరైన అశేష ప్రజానీకం

# ప్రతి పరిశ్రమలో 75% ఉద్యోగాలు స్థానికులకే



## మానవ వనరుల సద్వినియోగానికి పూర్తిస్థాయిలో చర్యలు

## సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం అండ

## వివిధరంగాల్లో యువతకు శిక్షణ: ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ.మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు అనుగుణంగా సీఎం జగన్ కీలకాదేశాలను అనుసరించి మానవవనరులను సద్వినియోగం చేసుకునేందుకు సన్నద్ధమగుతుంది. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగుపోర్టులు అందుబాటులోకి రానున్నాయి. వీటిన్నంటిలో కలిపి లక్షమందిపైగా ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వం లక్ష్యం. వీటిలో స్థానికులకు అధిక అవకాశాలు కల్పిస్తామని బందరు పోర్టు శంకుస్థాపన సందర్భంలో సీఎం జగన్ ప్రకటించారు. అంతేకాకుండా రాష్ట్రంలో త్వరలో అందుబాటులోకి వచ్చే పరిశ్రమల్లో స్థానికులకు అవకాశాలు వచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణను చేపట్టింది. మరో పక్క సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంలోను ప్రత్యేక శిక్షణ ఇచ్చి మరియువతకు అవకాశాలు కల్పించేందుకు సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి సిద్ధమగుతుంది. ఎమ్‌ఎస్‌ఎంఇల్లో అవసరతను బట్టి ఇతరరాష్ట్రాలకు, దేశాలకు ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలను పంపించాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. ఈ దిశలో ఆ రంగంలో బ్యాంకర్లు పెట్టుబడులు అధికంగా ఇచ్చే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఈరంగం నుంచి వచ్చే ఉత్పత్తులకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం ఇస్తుందని సీఎం వైఎస్‌జగన్ ప్రకటించారు. రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమలకు పెట్టుబడులు వస్తున్న క్రమంలో ఆయారంగాల్లో నిపుణత వున్న యువతీ, యువకులను గుర్తించి వారికి మరింత నైపుణ్యాన్ని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసి, అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. అధికారులకు ఉపాధిరంగంలో స్థానిక యువతకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే అంశానికి సంబంధించి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేస్తున్న మార్గదర్శకాల్లోస్పష్టం చేసారు. విశాఖలో జీఐఎస్ విజయవంతం కావడం, రూ. వేలకోట్లు పెట్టుబడికి అంతర్జాతీయ, జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. కొన్ని పరిశ్రమల గ్రౌడింగ్‌కు సంసిద్ధమవుతున్నాయి. నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా చట్టం తీసుకుని వచ్చామన్నారు. వీటన్నింటి నడుమ డిగ్రీ, ఇంజినీరింగ్ కోర్సుల్లో వాటి నిర్దిష్ట కాలపరిధికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కల్పించడంలో భాగంగా అప్రెంటీస్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. దీని వలన విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సృజనాత్మకరంగంలో రాష్ట్రీయ, జాతీయ. అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు. స్కిల్, కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు ≫2

# 'సివిల్స్'లో తెలుగు మెరుపులు



ఉమా హారతి (3వ ర్యాంకు)-తెలంగాణ



ఇషితా కిషోర్ (ఫస్ట్ ర్యాంకు)



గరిమా (2వ ర్యాంకు)

## తెలంగాణకు చెందిన ఉమా హారతికి 3వ ర్యాంక్

### 933 మందిని ఎంపిక చేసిన యుపిఎస్‌సి

### ఐఎఎస్-180, ఐపిఎస్- 200, ఐఎఫ్ఎస్‌కు 38 మంది ఎంపిక

### ఫలితాలు ప్రకటించిన సర్వీస్ కమిషన్

### పవన్ దత్తా (తిరుపతి) 22వ ర్యాంక్

### తరుణ్ పట్నాయక్ (రాజమండ్రి) 33

### సాయి ఆశ్రిత్ (వరంగల్) 40

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తోపాటు సెంట్రల్ సర్వీసెస్‌లో నియామకాల కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) నిర్వహించిన సివిల్స్-2022 ఫలితాల్లో ఈ ఏడాది కూడా అమ్మాయిలే టాపర్లుగా నిలిచారు. టాప్-4 ర్యాంకులను అమ్మాయిలే సొంతం చేసుకున్నారు. తెలంగాణకు చెందిన ఉమా హారతి ఆలిండియా 3వ ర్యాంక్‌ను సొంతం చేసుకోగా.. ఆలిండిమా మొదటి ర్యాంక్‌ను యూపీకి చెందిన ఇషితా కిశోర్ సొంతం చేసుకుంది. రెండో ర్యాంక్‌ను బీహార్‌కు చెందిన గరిమా లోహియా, 3వ ర్యాంక్‌ను తెలంగాణకు చెందిన ఉమా హారతి, 4వ ర్యాంక్‌ను యూపీకి చెందిన స్మృతి మిశ్రా సొంతం చేసుకున్నారు. సివిల్స్ ర్యాంకుల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ≫2



పవన్ దత్తా (22వ ర్యాంకు)



సాయి ఆశ్రిత్ (40వ ర్యాంకు)



మహేష్ (200వ ర్యాంకు)



శ్రవణ్ (222వ ర్యాంకు)

# 'నీతి ఆయోగ్' సమావేశంపై సమీక్ష జరిపిన సిఎం జగన్

## గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంపై ఉన్నతాధికారులతో చర్చలు జరిపిన సిఎం

13లో



కర్నూలు ఆసుపత్రి వద్ద ఎంపి అభిమానులు, నాయకులు

# సుందర తిరుమల..శుద్ధి తిరుమల



## ఇక సంపూర్ణ ప్లాస్టిక్ రహిత ఘాట్‌రోడ్లు!

## శేషాచలం రెండోఘాట్‌లో నిరంతరాయంగా ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేత

**పి.పద్మనాభమ్/తిరుమల**

ప్రతినిత్యం ఏడుకొండలకు చేరుకొంటున్న లక్ష మందికిపైగా భక్తులు, ఐదువేల వరకు వాహనాలు దేశవిదేశాల నుంచి తరలివస్తున్న యాత్రికులు వినియోగించి పడేసిన ప్లాస్టిక్ నిరుపయోగ వ్యర్థాలు తొలగింపు ప్రక్రియను తిరుమల తిరుపతి దేవస్థానం ఒక మహాయజ్ఞంలా సవాల్‌గా తీసుకుంది. తిరుమల ఘాట్‌రోడ్లు పరిసరాలతోబాటు సమీపంలోని అటవీప్రాంతంలో భారీగా టన్నులకొద్దీ పేరుకుపోయిన ప్లాస్టిక్‌ను పూర్తిగా తొలగించి 'సుందర తిరుమల శుద్ధతిరుమల' గా తీర్చిదిద్దేందుకు టిటిడి అధికారులతోబాటు తిరుపతి జిల్లా యంత్రాంగం, ఉన్నతాధికారులు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ఉపక్రమించారు. ఈ కార్యక్రమంలో తొలి అడుగుగా మే 13వతేదీ రెండవశనివారం 'సామూహిక శ్రమదానం' చేపట్టి విజయవంతంగా తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డు, తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మొదటిఘాట్‌రోడ్డుతోబాటు అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గం కాలినడకమార్గాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, నిరుపయోగ వస్తువులను తొలగించారు. తొలిరోజు ప్రయోగంలోనే పేరుకుపోయిన నిరుపయోగ ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు మొదటిఘాట్ రోడ్డు(డౌన్ రోడ్డు)లో 582 సంచులు, రెండోఘాట్‌రోడ్డు (అప్‌రోడ్డు)686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో వ్యర్థాలను తొలగించారు. ఒక్కరోజే దాదాపు ఐదుగంటలుపాటు చేపట్టిన సామూహిక శ్రమదానంలో ఇంత మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారంటే, ఇదే స్ఫూర్తితో ఇంకా నిల్వవున్న, పేరుకుపోయి కుళ్లిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు నిరంతరాయంగా ప్రక్రియను చేపడుతున్నారు. తొలుత తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డు పరిసరాల్లోని అటవీప్రాంతంలో ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ శ్రమదానం ప్రతినెలా రెండవశనివారంగాక ప్రతిరోజూ నిరంతరాయంగా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. దేశంలోని నలుమూలలనుంచి తిరుమలక్షేత్రానికి వచ్చే భక్తులు కూడా పరిశుభ్రతను పరిరక్షించడం తమ బాధ్యతగా భావించాలని, నిర్దేశించిన ప్రదేశాల్లోనే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పారవేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

శేషాచలంకొండల్లోని తిరుమలపుణ్యక్షేత్రం ప్రపంచస్థాయిలో ఖ్యాతిచెందింది. పర్యావరణ పరిరక్షణతోబాటు కాలుష్యనియంత్రణ చేపట్టేందుకు మూడుసంవత్సరాల క్రిందట తిరుమలను "సంపూర్ణ ప్లాస్టిక్ రహిత క్షేత్రం"గా తీర్చిదిద్దే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇందుకు 2020నుంచి ఇప్పటి వరకు పూర్తిగా ప్లాస్టిక్ నీళ్ళసీసాలుగానీ, ప్లాస్టిక్ సంచులుగానీ యాత్రికులేగాక తిరుమల స్థానికులు, వ్యాపారులు తీసుకురాకుండా నిషేధించారు. భక్తులు మంచినీటికోసం గాజుసీసాల నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. మూడేళ్ళలో సంపూర్ణప్లాస్టిక్ నిషేధం అమలు విజయవంతం కావడంతో ప్రస్తుతం తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ప్లాస్టిక్ నీళ్ళసీసాలేగాక ప్లాస్టిక్ సంచులు కూడా తిరుమలకు అనుమతించడంలేదు. ఈ నేపథ్యంలో తిరుమలకొండకు ప్రధాన ఘాట్‌రోడ్లు తిరుపతి నుంచి వచ్చే రెండవఘాట్, తిరుమలనుంచి వెళ్ళే మొదటిఘాట్‌రోడ్డు(సుమారు 18-20 కిలోమీటర్లు)లతోబాటు అలిపిరి కాలి నడక మార్గం(ఘాట్ సెక్షన్8కిలో మీటర్లు), ≫2



## ఎస్సీ విద్యార్థుల కోసం విశాఖలో నీట్, జెఇఇ శిక్షణ కేంద్రం

### 56 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ కేంద్రాలు

### మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం, మే23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థుల ప్రస్తుతం ఉన్న నీట్, జేఈఈ శిక్షణ కేంద్రాలు కాకుండా అదనంగా మరో శిక్షణ కేంద్రాన్ని విశాఖ జిల్లాలోని మధురవాడలో ప్రారంభించన్నుట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఎస్సీ గురుకుల విద్యార్థులు పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలను సాధించేందుకు వీలుగా 56 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర ≫2

# అవినాష్ వర్సెస్ సిబిఐ

## కొనసాగుతున్న హైడ్రామా

## కర్నూలుకు చేరుకున్న ఎంపి అభిమానులు

## సిఆర్పీఎఫ్ పోలీసులపై నిరసన

## ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ఆందోళన

**కర్నూలు, మే 23, ప్రభాతవార్త:** కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వర్సెస్ సిబిఐ అధికారుల మధ్యలో నడుస్తున్న హైడ్రామా మంగళవారం కూడా కొనసాగింది. బుధవారంకూడా ఇదే డ్రామా నడుస్తుందా..అంటే ఎవరు చెప్పలేని పరిస్థితి. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ విషయం గురువారం తెలంగాణ హైకోర్టులో తేలనుంది. అప్పటివరకు ఇదే డ్రామా సాగుతుందా లేక డ్రామాలో ట్విస్టులు చోటు చేసుకుంటాయా అన్నది ఆసక్తికరం. ఏది ఏమైనా కర్నూలు నగరంలో ఎంపీ అవినాష్‌రెడ్డి అరెస్టుకు సంబంధించి జరుగుతున్న డ్రామాలు మంగళవారంనాటి ఎపిసోడ్లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ చైర్మన్లు నిరసన తెలియజేస్తూ సిబిఐకి వ్యతిరేకత తెలిపారు. తల్లి ఆరోగ్యం చూసుకుంటున్న కొడుకును అంత అత్యవసరంగా అరెస్టు చేయాల్సిన అవసరం ఉందా... అంటూ సిఆర్పీఎఫ్ పోలీసులను అడ్డుకున్నారు. అయితే సిఆర్పీఎఫ్ పోలీసులు సిబిఐ అరెస్టును ఉద్దేశించి అక్కడికి వెళ్లారా..లేక అక్కడికి వచ్చిన వేల సంఖ్యలో ఉన్న అభిమానులను కంట్రోల్ చేసేందుకు అక్కడికి వెళ్లారా అనేది స్పష్టంగా తెలియడంలేదు. కానీ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత విశ్వభారతి ఆసుపత్రి వద్ద వాతావరణంలో కొంత మార్పు చోటుచేసుకుంది. ఆయన బెయిల్ పిటిషన్ విచారించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ మేరకు 25వ తేదీ తెలంగాణ హైకోర్టులో విచారణ జరపనుంది. సదరు విచారణలో ఆయనకు ముందస్తు బెయిల్ కచ్చితంగా వస్తుంది అన్నది నాయకుల వాదన. దీంతో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వాతావరణంలో మార్పు వచ్చింది. ముందస్తు బెయిల్‌కు వెళ్లకముందే సిబిఐ అధికారులు అరెస్టుకు వచ్చే అవకాశం ఉంది అన్న కోణంలో కర్నూలు మాజీ ఎమ్మెల్యే ≫2

# గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

2లో

24-05Pg2exHMNWJQE:Layout 1 5/24/23 12:48 AM Page 1





మంగళవారం రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

**విజయవాడ,మే23(ప్రభాతవార్తప్రతినిధి):** వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డిని కాపాడేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలుగుదేశంనేతలు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వారు కలిసి కర్నూలు విశ్వభారతి ఆస్పత్రి వద్ద హైడ్రామాపై సమీక్షించాలని కోరుతూ వినతి పత్రం అందించారు.అతి స్వల్పకాలం వారితో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడి బయటకు పంపించారు.అనంతరం రాజ్‌భవన్ వెలుపల టీడీపీ నేత వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ వది మంది ఆరు రోడీలు వచ్చి అరెస్ట్ చేయడానికి వీల్లేదంటే సీబీఐ అధికారులు వెనక్కి వెళ్ళి పోతారా ? అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించాలి పోలీసులు కోరుతూ వేలాదిమంది టీచర్లు రోడ్డుపైకి వస్తే వాళ్ళను కంట్రోల్ చేస్తారు. ప్రతిపక్షనేతలు రోడ్డుపైకి రాకుండా హౌస్ అరెస్టులు చేసారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు భాగోతా ఊరేగింపు వస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.సీబీఐ అధికారులు వస్తే స్థానిక పోలీసు భయపడతారా.అటువంటి జగన్‌నాదర్యంలో స్థానిక పోలీసులతో సీబీఐ అధికారులు బెదిరిస్తున్నారన్నారు.ఈవిషయాలన్ని గవర్నర్ కి వివరించామన్నారు.టీడీపీ నేతలు గద్దె రామ్మోహనరావు, బొండా ఉమామహేశ్వరరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు గవర్నర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఈ బంధం.. బలోపేతం

≫ పరిగణించబడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎదురయిన సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడిన దేశం ఒక్క భారతమాత్రమేనని ప్రపంచ బ్యాంకు రేటింగ్ ఇచ్చిందన్నారు. సవాళ్లు, సమస్యలు వెంటాడుతున్నా భారత్ రికార్డుస్థాయిలో ఎగుమతులు నిర్వహించిందని, అనేకదేశాల్లో బ్యాంకింగ్ వ్యవస్థలు కష్టకాలంలో ఉంటే భారత్‌లో మాత్రం శక్తివంతంగా,పటిష్ఠంగా ఉన్నాయని ప్రపంచదేశాల బ్యాంకింగ్‌ని పుణులు ప్రశంసిస్తున్నారన్నారు. ప్రస్తుతంప్రపంచంలో భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశం అని కొవిడ్‌కాలంలో నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యక్రమం ప్రపంచదేశాలు అనుసరించదగినది అని చెప్పిన మోదీ స్మార్ట్‌ఫోన్ డేటా వినియోగంలోను, ఫిన్‌టెక్ రంగం, పాల ఉత్పత్తిలో కూడా భారత్ నంబర్‌వన్‌గా నిలుస్తోందని చెప్పారు. ఇంటర్నెట్ వందారుల్లో భారత్ రెండోస్థానంలో ఉందని, మొబైల్‌ఫోన్ల ఉత్పత్తి, ధాన్యం, గోధుమలు, చెరకు ఉత్పత్తి, పండ్లు ఉత్పత్తి, కూరగాయల ఉత్పత్తిలోనూ రెండోస్థానంలో ఉందన్నారు. ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోవ్యవస్థను కలిగి ఉందని, ఆటోమొబైల్, సివిల్ ఏవియేషన్ మార్కెట్లపరంగా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచిందన్నారు. ఇదే సదస్సులో పాల్గొన్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ మాట్లాడుతూ ప్రధానిమోదీ ఎక్కడకు వెళ్లినా ఆయనకు రాక్‌స్టార్ స్వాగతం లభించిందంటూ అమెరికా గాయకుడు బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్‌తో మోదీని పోల్చారు. గత ఏడాది ఇదేవేదికపై ఆ సింగర్‌ను చూసానని, అయితే మోడీకి లభించినంత రాక్‌స్టార్ స్వాగతం ఆతడికి లభించలేదన్నారు. మోడీ రాకసందర్భంగా క్వాంటాస్ ఎయిర్‌వేస్‌కు చెందిన చార్టర్డ్ విమానాని మోడీ ఎయిర్‌వేస్‌గా రీబ్రాండ్‌చేసి మెల్‌బోర్న్‌కు తీసుకువచ్చారు. క్వీన్స్‌ల్యాండ్‌నుంచి మోడీ ఎక్స్‌ప్రెస్ అనే ఛార్టర్డ్ విమానం సిడ్నీకి వచ్చింది. మోడీ ప్రసంగానికి లభించిన విశేష ఆధరణను చూసిఆస్ట్రేలియా ప్రధానిసైతం విస్తుపోయారు. బుధవారం ఇద్దరు నేతలమధ్య వాణిజ్యం, పెట్టుబడులు, పునరుత్పత్తి ఇంధనం, రక్షణరంగం, భద్రత, సహకారం రంగాలపై ద్వైపాక్షిక భేటీ జరుగుతుంది.

# ఉద్యోగాలు స్థానికులకే

≫ సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే పనిలేకుండా ,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా,విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.పారిశ్రామికాభివృద్ధి దృక ్పథం తోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్ష ణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచేవిధంగా చేయడంతోపాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలకచర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం,అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం.,వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను,పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు.వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోరు ్సలు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు.పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు.పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హల్ లారెన్‌స్టైన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ,టీసీఎస్,ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు.ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు.హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక యువతకు చదువులు పూర్తయిన వెంటనే ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభించేరీతిల చర్యలు చేపట్టాల్సివుందన్నారు.ఇందులో భాగంగా పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి.కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి.అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు.ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు.కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో,ఉపాధి అవకాశమో కల్పించాలన ్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు,ఇందుకుఅనుగుణంగా నైపుణా ్యభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.



మంగళవారం కోల్‌కతాలో బెంగాల్ సిఎం మమతో భేటీ అయిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్

# 'సివిల్స్'లో తెలుగుమెరుపులు

≫ ఏపీకి చెందిన పవన్‌దత్తా 22వ ర్యాంక్‌ను సాధించింది. సివిల్స్-2022కి సంబంధించిన ఫలితాలను యూపీఎస్‌సీ మంగళవారం ప్రకటించింది. మొత్తం 933 మందిని యూపీఎస్‌సీ ఎంపిక చేసింది. వారిలో జనరల్ కోటాలో 345 మంది ఉండగా.. ఈడబ్ల్యూఎస్ నుంచి 99 మంది.. ఓబీసీ నుంచి 263 మంది.. ఎస్సీ నుంచి 154 మంది.. ఎస్టీ నుంచి 72 మంది ఉన్నారు. కేడర్ వారీగా చూస్తే 180 మంది ఐఏఎస్ సర్వీసుకు, 38 మంది ఐఎఫ్ఎస్‌కు ఎంపిక కాగా.. 200 మంది ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. వీరు కాకుండా సెంట్రల్ సర్వీసెస్‌లోని గ్రూప్-ఏ కేటగిరీలో 473 మంది.. గ్రూప్-బీలో 131 మ ంది ఎంపికైనట్టు యూపీఎస్‌సీ ప్రకటించింది.

## సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన తెలుగు అభ్యర్థులు

సివిల్స్-2022 ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు తమ సత్తా చాటారు. తెలంగాణకు చెందిన ఉమా హారతి ఏకంగా ఆలిండియా 3వ ర్యాంక్ సాధించగా.. ఏపీలోని తిరుపతికి చెందిన పవన్‌దత్తా 22వ ర్యాంక్ సాధించింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన తరుణ్ పట్నాయక్ 33వ ర్యాంక్ సాధించారు. వరంగల్‌కు చెందిన సాయి ఆశ్రిత్ 40వ ర్యాంక్‌ను సాధించారు. వీరు కాకుండా ర్యాంకులు సాధించిన వార వివరాలు..

| ర్యాంక్ | పేరు | ర్యాంక్ | పేరు |
|---|---|---|---|
| 33 | తరుణ్ పట్నాయక్ | 270 | బి ఉమామహేశ్వర్‌రెడ్డి |
| 35 | అజ్మీరా సంకేత్ కుమార్ | 285 | చల్లా కళ్యాణి |
| 40 | శాఖమూరి శ్రీయి ఆశ్రిత్ | 292 | పి విష్ణువర్ధన్‌రెడ్డి |
| 60 | సాయి ప్రణవ్ | 293 | సాయికృష్ణ |
| 94 | ఆవుల సాయికృష్ణ | 311 | లక్ష్మీ సుజిత |
| 110 | నిధి పాయ్ | 346 | ఎస్ చేతనారెడ్డి |
| 132 | ఏనుగు శివమారుతీరెడ్డి | 362 | యారగట్టి శ్రుతి |
| 157 | రాళ్లపల్లి వసంతకుమార్ | 376 | సోనియా కటారియా |
| 200 | కమతం మహేష్ కుమార్ | 384 | యప్పలపల్లి సుష్మిత |
| 217 | రావుల జయసింహారెడ్డి | 410 | రేవయ్య |
| 243 | సాహిత్య | 426 | సీహెచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి |
| 257 | అంకుర్ కుమార్ | 462 | బొల్లిపల్లి వినూత్న |
| | | 548 | దామెర హిమ వంశీ |
| | | 550 | రేవూడి నవీన్ చక్రవర్తి |
| | | 558 | కొట్టె రుత్విక్ సాయి |
| | | 566 | తమ్మదడ్డి పద్మన్న |
| | | 583 | ఎర్రంశెట్టి రమణి |
| | | 607 | భవిరి సంతోష్ కుమార్ |
| | | 640 | తమ్మల సాయికృష్ణారెడ్డి |
| | | 694 | పసులూరి రవికిరణ్ |
| | | 742 | సాయినాథ్ రాందేని |
| | | 772 | రెడ్డి భార్గవ్ |
| | | 868 | నాగుల కృపాకర్ |

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:23/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 863337
2nd Prize Rs.7000/- 17677
3rd Prize Rs.3500/-
03001 10347 20492 21487 32289
34832 43064 52285 56218 57366
4th Prize Rs.200/-
1021 1066 2180 4906 5045 5153 5994
8662 8674 9032
5th Prize Rs.100/-
0747 2018 2540 4860 5565 6148 8140
8166 8360 9504
6th Prize Rs.50/-
0081 1639 3732 5336 7439 8199 9107
0208 1990 3776 5479 7458 8259 9306
0334 2230 3930 5597 7468 8295 9379
0398 2667 4041 5897 7517 8325 9384
0434 2905 4183 5991 7602 8419 9388
0505 2912 4273 6031 7618 8437 9440
0736 2952 4599 6111 7684 8518 9559
0935 2972 4705 6117 7718 8590 9740
1018 3023 4714 6366 7791 8658 9918
1100 3199 4833 6480 7849 8677 9954
1215 3202 4912 6498 7854 8708
1226 3223 4929 6777 7887 8729
1280 3238 4959 7206 7925 8782
1295 3453 5146 7231 7988 8994
1449 3638 5309 7428 8164 9001

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 914390
2nd Prize Rs.7000/- 95713
3rd Prize Rs.3500/-
02229 05441 19325 30319 31418
31580 36122 74258 78173 93963
4th Prize Rs.200/-
0287 1615 3147 3606 4698 6574 7266
8677 9810 9987
5th Prize Rs.100/-
0504 0924 2082 4475 4722 4765 4920
6286 8662 9360
6th Prize Rs.50/-
0022 1628 3534 5048 6099 7416 9260
0047 1656 3579 5052 6120 7505 9304
0311 2027 3841 5053 6179 7651 9336
0738 2121 3873 5105 6203 7690 9430
0841 2152 4163 5113 6410 7948 9540
0847 2390 4212 5130 6457 8372 9549
0871 2418 4264 5325 6465 8392 9635
0896 2449 4500 5343 6628 8507 9777
0899 2593 4561 5462 6781 8604 9857
1063 2604 4565 5640 6858 8828 9935
1236 2644 4659 5746 6878 9006
1246 2875 4672 5867 7064 9167
1291 3238 4851 5920 7165 9188
1436 3384 4897 5990 7171 9191
1599 3391 5042 6005 7310 9257

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:23/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 246247
2nd Prize Rs.7000/- 21253
3rd Prize Rs.3500/-
10961 21241 39060 42372 45686
45840 51355 61915 69034 92646
4th Prize Rs.200/-
0372 1535 2238 3182 4835 5592 6513
8554 8588 9535
5th Prize Rs.100/-
1272 3449 4457 4971 5313 5756 8260
8329 8364 9476
6th Prize Rs.50/-
0086 1611 3313 4408 6009 7468 9046
0401 1645 3397 4537 6171 7481 9202
0466 1866 3418 4584 6314 7517 9239
0607 1952 3528 4596 6322 7752 9325
0646 2054 3546 4632 6517 7765 9483
0791 2071 3647 4698 6753 7776 9548
0888 2140 3668 4782 6773 7795 9610
0952 2189 3675 5249 7043 8193 9813
0972 2298 3813 5296 7133 8225 9918
0975 2416 4048 5410 7192 8323 9976
1145 2507 4087 5466 7206 8404
1243 2544 4093 5485 7268 8421
1262 2687 4329 5521 7274 8520
1311 2920 4353 5597 7404 8550
1575 3085 4360 5617 7424 9036

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 168562
2nd Prize Rs.7000/- 02598
3rd Prize Rs.3500/-
08455 14959 15540 45148 47614
50139 57481 72689 95712 97128
4th Prize Rs.200/-
0121 2416 2708 4880 5302 5684 6834
7899 9072 9421
5th Prize Rs.100/-
0049 0778 3425 5092 5486 6210 6668
8454 9730 9791
6th Prize Rs.50/-
0033 1733 3074 4334 6054 8128 9433
0162 1803 3135 4353 6057 8216 9459
0239 1906 3158 4465 6064 8248 9516
0255 2075 3207 4539 6094 8278 9518
0520 2078 3438 4659 6101 8497 9528
0528 2119 3466 4922 6291 8526 9571
0647 2305 3490 5038 6513 8907 9622
0832 2314 3660 5232 6624 8966 9752
0855 2539 3677 5265 6714 8974 9856
1070 2615 3684 5333 6752 8995 9893
1254 2621 3742 5725 7303 9121
1283 2740 3860 5917 7518 9170
1295 2822 3890 5920 7778 9313
1398 2926 4242 5951 7860 9322
1693 3002 4331 5990 8079 9393

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:23/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 438451
2nd Prize Rs.7000/- 21118
3rd Prize Rs.3500/-
00751 12497 17977 23750 27041
32118 48712 51940 61830 62659
4th Prize Rs.200/-
0072 1677 1853 4432 4959 5090 6428
6982 7910 9850
5th Prize Rs.100/-
1611 2158 2898 3711 4081 4777 5711
6877 7360 9032
6th Prize Rs.50/-
0001 0785 2155 3196 5169 6765 8308
0125 0953 2249 3236 5178 6931 8356
0183 1272 2268 3355 5211 7194 8665
0248 1404 2469 3617 5263 7228 8714
0261 1431 2514 3635 5310 7391 8862
0350 1574 2545 3852 5549 7510 8903
0353 1579 2640 4040 5703 7591 8950
0443 1604 2822 4114 5888 7650 9128
0464 1624 2879 4277 5969 7691 9875
0522 1691 2928 4456 6017 7727 9953
0535 1733 2947 4513 6068 7819
0554 1803 2965 4673 6524 8028
0623 2061 3084 4697 6615 8074
0693 2065 3142 4991 6721 8234
0705 2126 3189 5037 6758 8260

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 214456
2nd Prize Rs.7000/- 77101
3rd Prize Rs.3500/-
04112 34488 44825 47345 52244
53578 61091 72932 85657 87969
4th Prize Rs.200/-
0943 4256 4418 6755 7206 7607 7713
7746 8727 9433
5th Prize Rs.100/-
0540 1503 4252 5086 5117 6867 7470
9599 9651 9828
6th Prize Rs.50/-
0286 2028 3362 4962 6665 7751 8990
0377 2154 3388 5032 6669 7783 9150
0496 2279 3729 5044 6740 7899 9248
0534 2426 3733 5184 6948 7903 9401
0733 2468 3736 5227 6974 7997 9440
0917 2533 3754 5263 7027 8222 9726
1008 2593 3783 5756 7144 8414 9743
1147 2815 4002 5779 7152 8417 9770
1302 2856 4087 5804 7248 8502 9915
1413 2922 4153 6009 7282 8551 9974
1473 2999 4174 6150 7325 8573
1684 3051 4394 6230 7348 8588
1835 3248 4649 6252 7418 8734
1988 3331 4873 6394 7533 8761
1991 3333 4960 6594 7712 8840

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:23/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 551446
2nd Prize Rs.7000/- 30493
3rd Prize Rs.3500/-
33449 42791 54393 65352 72452
73458 74606 75950 77120 95016
4th Prize Rs.200/-
1402 1642 2414 2869 3914 4726 6312
6646 6666 9466
5th Prize Rs.100/-
0578 0889 3779 5743 6203 6679 7112
8869 9061 9402
6th Prize Rs.50/-
0009 1523 3242 4833 6302 7618 8796
0121 1688 3257 4843 6356 7700 8859
0301 1750 3265 5059 6495 7742 8868
0429 1773 3397 5122 6590 7803 8903
0474 1886 3404 5279 6602 8005 9170
0534 1970 3586 5281 6613 8007 9222
0627 2082 3685 5315 6615 8079 9418
0692 2227 3693 5383 6688 8088 9572
0712 2287 3723 5432 6691 8100 9908
0892 2500 3762 5495 6706 8162 9937
0917 2878 3991 5667 6863 8390
0953 2879 4140 5737 6942 8420
1343 2985 4151 5766 6970 8452
1355 3160 4384 6032 7060 8575
1445 3215 4484 6236 7322 8653

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 637393
2nd Prize Rs.7000/- 47870
3rd Prize Rs.3500/-
06710 09909 25660 28534 46847
49680 81128 84548 86128 96761
4th Prize Rs.200/-
3070 3550 4844 5073 5685 6516 6659
7173 7263 7738
5th Prize Rs.100/-
1389 2010 2908 3362 4115 5205 5658
6424 9096 9631
6th Prize Rs.50/-
0040 1117 2654 4369 5392 7333 8745
0313 1208 2926 4440 5541 7477 8804
0387 1210 2936 4447 5625 7625 9124
0463 1401 2938 4456 5637 7772 9142
0491 1424 3205 4485 6002 8016 9194
0637 1443 3359 4541 6042 8038 9382
0701 1535 3797 4736 6327 8064 9568
0770 1642 3929 4921 6445 8261 9764
0803 1842 3933 4951 6507 8354 9767
0994 2080 4011 4976 6630 8374 9951
0996 2203 4031 5031 6727 8413
1001 2282 4227 5100 6819 8469
1033 2335 4261 5111 7148 8573
1070 2422 4300 5173 7199 8678
1075 2580 4329 5312 7317 8705

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:23/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 538615
2nd Prize Rs.7000/- 24156
3rd Prize Rs.3500/-
11752 42846 43077 60525 60964
63461 64918 87409 88095 96786
4th Prize Rs.200/-
0680 1072 1163 1691 4518 4797 4827
6086 6430 9239
5th Prize Rs.100/-
0168 0603 1034 1170 1960 2025 5257
6223 6927 7031
6th Prize Rs.50/-
0186 2135 3445 5149 6414 8075 9361
0188 2222 3574 5209 6633 8113 9566
0397 2231 3594 5221 6693 8144 9687
0710 2312 3689 5248 7070 8251 9689
0871 2446 3749 5254 7080 8268 9706
0956 2612 3772 5653 7340 8353 9726
1075 2647 3792 5698 7360 8396 9756
1326 2694 3813 5709 7469 8561 9834
1367 2752 3907 5747 7519 8831 9969
1789 3108 4023 5809 7572 8919 9985
1813 3165 4044 5835 7611 8920
1942 3193 4070 5862 7617 8935
1977 3200 4326 5904 7637 8971
2060 3352 4397 6165 7725 9135
2128 3424 4999 6171 7772 9303

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 134587
2nd Prize Rs.7000/- 46524
3rd Prize Rs.3500/-
16758 28095 30783 33432 40393
50913 71876 74997 91839 94539
4th Prize Rs.200/-
0313 1644 1888 2408 3459 3963 4476
6050 6214 6440
5th Prize Rs.100/-
2705 2759 4173 4226 4827 6919 8332
8601 8721 9900
6th Prize Rs.50/-
0135 2517 3395 4781 6206 7940 9041
0515 2536 3450 4834 6210 7956 9219
0758 2625 3533 5152 6257 8031 9267
1023 2656 3593 5233 6365 8094 9280
1155 2691 3631 5255 6512 8175 9426
1228 2791 3852 5334 6738 8180 9652
1772 2840 3992 5373 6815 8199 9776
1792 2914 4136 5394 6987 8238 9826
2017 3052 4145 5810 7039 8281 9911
2037 3058 4234 5814 7183 8664 9916
2083 3078 4368 5823 7310 8719
2142 3154 4389 5881 7336 8807
2177 3288 4555 5954 7369 8949
2332 3318 4646 5963 7406 9009
2420 3348 4727 6145 7672 9019

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:23/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 139952
2nd Prize Rs.7000/- 52251
3rd Prize Rs.3500/-
17208 28120 39419 41529 52622
63344 63943 74102 85337 96720
4th Prize Rs.200/-
0812 1928 2696 4325 6452 6635 7082
8335 8758 9077
5th Prize Rs.100/-
0043 0460 4449 4581 5014 5038 7498
8055 8784 8866
6th Prize Rs.50/-
0142 1615 2966 4461 5829 6950 9261
0195 1851 3077 4558 5836 7055 9305
0343 1892 3303 4607 5864 7126 9448
0630 1999 3331 4752 6032 7382 9609
0643 2090 3358 4882 6064 7476 9661
0937 2194 3373 4969 6236 7519 9778
0976 2265 3422 4986 6357 7895 9817
1222 2300 3666 5033 6370 8410 9909
1306 2400 3795 5045 6392 8602 9963
1334 2531 3858 5088 6536 8721 9988
1354 2628 3916 5185 6541 8722
1393 2806 3923 5333 6665 8768
1429 2863 4322 5582 6731 8956
1486 2957 4435 5666 6847 9068
1523 2961 4437 5736 6921 9174

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 449966
2nd Prize Rs.7000/- 73414
3rd Prize Rs.3500/-
16274 27274 27551 38703 49555
51252 51828 62598 84581 95846
4th Prize Rs.200/-
1798 1967 2322 2521 3483 4134 4828
6722 8819 9696
5th Prize Rs.100/-
0393 0948 1310 3316 3719 4083 4886
6662 7349 9139
6th Prize Rs.50/-
0111 1943 3364 4368 6315 7906 9378
0411 1990 3389 4489 6445 8185 9399
0507 2010 3418 4504 6526 8226 9465
0724 2038 3493 4662 6686 8341 9495
0726 2266 3593 4756 6699 8463 9583
0746 2296 3596 4846 6871 8504 9705
0935 2385 3634 5086 6884 8558 9737
0946 2567 3659 5146 7043 8560 9860
0958 2697 3677 5416 7229 8681 9888
1009 2719 3753 5495 7438 8850 9929
1138 2805 3786 5650 7444 9014
1194 2824 3788 5748 7455 9209
1230 2856 4026 6029 7466 9239
1624 3025 4044 6137 7479 9296
1673 3160 4190 6259 7755 9302

# ఎస్సీ విద్యార్థుల కోసం విశాఖలో నీట్, జెఇఇ శిక్షణ కేంద్రం

≫ సచివాలయంలో మంగళవారం జరిగిన అంబేద్కర్ ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ బాలుర కోసం అడవి తక్కెళ్లపాడు, చిన్నటేకూరులోనూ బాలికల కోసం ఈడ్పుగల్లులోనూ నీట్, జేఈఈ శిక్షణ కేంద్రాలు ఉన్నాయనితెలిపారు. గురుకులాల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా మిగిలిపోకుండా చూసుకోవాలని నాగార్జున ఆదేశించారు. ప్రిన్సిపాల్స్‌కు ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడకు వెళ్లి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిపావనమూర్తి, సంయుక్త కార్యదర్శిశివరావు,ఏఎంఓ ఎస్‌సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సుందర తిరుమల..శుద్ధి తిరుమల

≫ శ్రీవారిమెట్టుమార్గం(4కిలోమీటర్లు)వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయాయి. ఈ పరిసరాల్లో యాత్రికులు వినియోగించి పడేసిన నిరుపయోగమైనవి కుళ్ళిపోయాయి. ఇలా ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో ఏళ్ళతరబడి పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల మరింత పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉండటం, భారీ వర్షాలు కురిసినా, వరదలు వచ్చినా శేషాచలం కొండల్లోంచి వరదనీరు సాఫీగా ప్రవహించేందుకు ప్లాస్టిక్ వ్యర్థాలు అడ్డుగామారుతాయి. దీన్ని గుర్తించిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొండపైనేగాక ఘాట్‌రోడ్లు,నడకమార్గాల్లో కూడా పూర్తిగా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని కార్యాచరణ రూపొందించారు. దీన్ని పక్కాగా అమలుచేసేలా వ్యూహాన్ని రచించి అమలుచేసేందుకు సిద్ధమయ్యారు. ఒక్కరోజే సామూహిక శ్రమదానంలో అంతభారీగా వ్యర్థాలను తొలగించడంతో నిరంతరాయంగా ఈ ప్రక్రియ చేపట్టేలా మంచి నిర్ణయం తీసుకున్నారు. దాదాపు దశాబ్దకాలంగా ఘాట్‌రోడ్లపై, పరిసరాల్లోని అటవీప్రాంతాల్లో భక్తులు వాడి పడేసిన ప్లాస్టిక్‌వ్యర్థాలను సంపూర్ణంగా తొలగించడమే లక్ష్యంగా తీసుకుని ప్రత్యేక సిబ్బంది సహాయంతో ముందుకు కదులుతున్నారు. ఈ ఆశయం సంపూర్ణంగా విజయవంతం కావాలనేది తిరుపతి జిల్లా యంత్రాంగం, భక్తుల అభిప్రాయం. మళ్ళీ జూన్ నెలలో రెండవశనివారం చేపట్టనున్న 'సామూహిక శ్రమదానం' కార్యక్రమంలోపు ఘాట్‌రోడ్లు ప్లాస్టిక్ రహితంగా చూడాలనేది టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆశయం.



మంగళవారం ఢిల్లీ నుంచి చండీఘర్‌కు ట్రక్కులో ప్రయాణించిన రాహుల్

# అవినాష్ వర్సెస్ సిబిఐ

≫ ఎస్వీ మోహన్ రెడ్డి, సమీప కోడుమూరు నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే సుధాకర్, ఎమ్మిగనూరు మున్సిపల్ ఛైర్మన్, అనంతపురం జిల్లాకు చెం దిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఆస్పత్రి ముందు తివాచీలు పరుచుకొని రోడ్డుపై కూర్చున్నారు. అదే సమయానికి సిఆర్పిఎఫ్ రోప్ పార్టీ అక్కడికి వచ్చింది.వారితోపాటు సిబిఐ అధికారులు ఎవరూ లేకపోవడం గమనార్హం. పోలీసులు భద్రత కోసం వచ్చారా.. ముందస్తు చర్యల కోసం వచ్చారా.. తెలియదు. అయితే అప్పటికే అక్కడ రోడ్డుపై కూర్చుని ఉన్న నాయకులు సిఆర్పిఎఫ్ బలగాలకు వ్యతిరేకంగా కేకలు వేశారు. అవసరం లేదు వెళ్లిపోండి... తల్లి ఆరోగ్యం కూడా చూసుకోవాల్సిన అవసరం లేదా...మీకు తల్లులు లేరా..మానవత్వం లేదా... మమ్మల్ని దాటి వెళతారా అంటూ ఎవరికి తోచిన రీతీలో వారు సిఆర్పిఎఫ్ పోలీసులపై మండిపడ్డారు. కొద్దిసేపు ఉన్న తర్వాత సిఆర్పిఎఫ్ బలగాలు వెళ్లిపోయాయి. అయితే ఇక్కడే ఒక చిన్న ట్విస్ట్ చోటుచేసుకుంది నిన్న సోమవారం ఉదయం నుంచి కర్నూల్‌లో మకాం వేసిన సిబిఐ అధికారులు మంగళవారం సాయంత్రానికి ఎవరూ లేకుండావెళ్ళిపోయారు. వారు మకాం వేసిన పోలీస్ గెస్ట్‌హౌస్ ఖాళీ చేసి వెళ్లిపోయారు. వారి వాహనాలన్నీ కర్నూలు నుంచి వెళ్ళిపోయాయి. మరి అరెస్టు విరమించుకున్నారా... లేక అవినాష్ వర్గాన్ని దృష్టి మళ్లించి అరెస్టు చేస్తారా..అన్న విషయంపై స్పష్టత రావడంలేదు. ఏది ఏమైనా గురువారం అవినాష్ ముందస్తుబెయిల్ పై హైకోర్టు నిర్ణయం కొనసాగుతూనే ఉంటుంది. కాగా మంగళవారం నాటి ఎపిసోడ్లో ఒక ఫోటో జర్నలిస్ట్ పై దాడి చేశారు. సిఆర్పిఎఫ్ పోలీసు బలగాలపై నిరసన వ్యక్తం చేశారు. విశ్వ భారతి ఆస్పత్రి సమీపంలో సుమారు 150 కార్లు ఆగి ఉన్నాయి అందులో దాదాపు 40 కార్లకు రిజిస్ట్రేషన్ నెంబర్లు కూడా లేకపో వడం గమనార్హం. ఇక మొత్తానికి అవినాష్ అరెస్ట్ ఎపిసోడ్లో మంగళవారం నాటికి సుమారుగా 3000మంది కర్నూలునగరం చేరుకున్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేస్తారని ఒక అంచనాలేదు బుధవారం అరెస్ట్ చేస్తారని మరో పుకారు. ఇలాఎవరికి తోచిన విశ్లేషణ వారుచెప్పున్నారు. అయితే స్పష్టత ఇవ్వాల్సిన సిపిఐ అధికారులు కానీ, జిల్లా పోలీసులు కానీ, ఇతర ప్రజాప్రతినిధులు గాని ఎవరు ఈ విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు.

## వారం - వర్జ్యం

**24-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
పంచమి రా.12-57; పునర్వసు మ.01-44
వర్జ్యం రా.10-33 ల 12-18
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా సంచారం చేస్తారు. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. అన్ని వ్యవహారాల్లో విజయం.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** స్త్రీలకు శుభ యోగం. కంటి సంబంధ సమస్యలు ఉంటాయి.

**ధనస్సు:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. రుణాలు చేస్తారు.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వేసవి ప్రత్యేక రైళ్లు

## జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 23 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వేశాఖ ప్రస్తుతం నడుపుతున్న మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను జూన్ ఆఖరి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**ముజఫర్‌పూర్-యశ్వంతపూర్-ముజఫర్‌పూర్ ప్రత్యేక రైళ్లు :** ముజఫర్ పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 05271 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 2 నుంచి 30వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 :30 గంటలకు ముజఫర్ పూర్ నుంచి బయల్దేరి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్ వెళ్లే నెంబర్ 05272 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 5 నుంచి జులై 3 వరకు ప్రతి సోమవారం ఉదయం 7:30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు ముజఫర్ పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో హాజీపూర్, పాటలీపుత్ర అరా, బాక్సార్, మొగల్ సరాయి, అలహాబాద్, మాణిక్‌పూర్,సత్నా, కట్నీ, జబల్‌పూర్, నరసింగపూర్, పిపారియా, ఇటార్సి, నాగ్ పూర్, బల్హార్షా, సిర్పూర్‌కాగజ్ నగర్, రామగుండం, ఖాజీపేట, జనగాం, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్) గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**బరౌనీ-యశ్వంతపూర్-బరౌనీ ప్రత్యేక రైళ్లు :** బరౌనీ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 05215 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 3 నుంచి 24 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బరౌనీ నుంచి బయల్దేరి సోమవారం సాయంత్రం 4:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి బరౌనీ వెళ్లే నెంబర్ 05216 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 6 నుంచి 27వరకు ప్రతి మంగళవారం ఉదయం 7:30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు బరౌనీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో మొకామా, భక్తియార్‌పూర్, పాట్నా, ఆరా, బాక్సార్, మొగల్ సరాయి, అలహాబాద్, మణిక్ పూర్, సత్నా, కట్నీ, జబల్‌పూర్, నరసింగపూర్, పిపారియా, ఇటార్సి, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, రామగుండం, ఖాజీ పేట, జనగాం, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.


## అవినాష్‌రెడ్డిపై సిబిఐ చేస్తున్న విచారణకు

# ప్రభుత్వానికి ఏం సంబంధం?

### ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంపీ అవినాష్‌రెడ్డిపై సీబీఐ చేస్తున్న విచారణతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు సంబంధం ఉంటుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి ఎదుర్కొంటున్నారు.ఆయనను అరెస్ట్ చేయనివ్వకుండా ప్రభుత్వం సీబీఐని నియంత్రిస్తుందనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మంగళవారం సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో అవినాష్‌రెడ్డి అంశంతో సహా రాష్ట్రానికి కేంద్రం రెవెన్యూలోటు నిధుల విడుదల చేయడంతో సహా వివిధ అంశాలపై మాట్లాడుతూ ఎంపీ అవినాష్‌రెడ్డికి ఒక బాధ్యత కలిగిన ఎంపీ అన్నారు.ఆయన సీబీఐ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా సహకరిస్తున్నారన్నారు.ఇప్పటికే ఆరేడుసార్లు సీబీఐ విచారణకు హాజరయ్యారన్నారు. తన తల్లికి బాగోలేక పోవడంతో విచారణకు హాజరుకాలేనని సీబీఐకి చెప్పారన్నారు. విచారణకు వచ్చేందుకు మరి కొంత సమయం ఇవ్వాలని కోరారన్నారు. అవినాష్ అరెస్టుకు కర్నూలు ఎస్పీ సహకరించడం లేదనడం ఊహాజనితం అన్నారు. ప్రచారం చేయడం అవుతుందన్నారు.అవినాష్ విషయంలో ఏపీలో అన్యాయమని అనుకుంటేనా కర్నూలుకు వస్తున్నారన్నారు,తరువ ఆర్థిక పరమైన అంశాలు ఎదుర్కొకుండా రాష్ట్రానికి రూ.10వేల కోట్లు రెవెన్యూ లోటు నిధులను ఇచ్చిందని తెలిపారు,ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో కృషి చేసారన్నారు.ఆయన ప్రధాని వద్దకు ఢిల్లీకి వెళ్లిన టీడీపీ కట్టు కథలను అల్లిందన్నారు.సీఎం జగన్ నిధులను సాధిస్తే గత ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వలేదని చంద్రబాబు అనుకూల మీడియా ఉద్దేశ్యంతో రాతలు రాస్తుందన్నారు.నిజమైన మీడియాతో వస్తున్న వారిపై దాడి జరుగుతుందన్నారు.గతంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులనే కేంద్రం ఇప్పుడు ఇచ్చిందన్నారు.గత ప్రభుత్వం ఈ విషయంలో తగిన ప్రయత్నాలు చేయలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధుల విడుదల కోసం ఎంతో పరిశ్రమించి సాధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేయడంవల్ల నిధులు విడుదలయ్యాయన్నారు.నిధులు రాకపోయినా పట్టుదలగా సంక్షేమ పథకాలను సీఎం జగన్ అమలు చేస్తున్నామన్నారు. అవినాష్ విషయంలో డ్రామాలు, నాటకాలు ఆడుతున్నారంటే ఎవరికైనా కడుపు మండకుండా ఉంటుందా? అన్నారు.ఎవరికో ఆవేశం వస్తే ప్రశ్నిస్తారు.దీనిపై మీడియాపై దాడి అని అంటున్నారన్నారు. కర్నూలుకు కేంద్రబలగాలు వస్తున్నాయని కొన్ని మాధ్యమాల్లో అసత్య కథనాలు ప్రచారం చేసారన్నారు.



29వ తేదిన ప్రయోగించనున్న ఎన్‌వీఎస్ 01 ఉపగ్రహం

## ఎన్‌వీఎస్ 01 ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న షార్

### జీఎస్ఎల్‌వి ఎఫ్12 ద్వారా ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మే 22 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో కీలక రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఎన్‌వీఎస్ 01 ఉపగ్రహాన్ని ఈ నెల 29న ప్రయోగిస్తున్నారు. జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ (జీఎస్ఎల్‌వీ) ఎఫ్12 రాకెట్ ద్వారా షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం చేపడుతున్నారు. 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌వీఎస్ 01 ఉపగ్రహం నావిక్ సేవల కోసం ఉద్దేశించబడిన రెండవ తరం ఉపగ్రహాలలో మొదటిది. జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో రాకెట్ అనుసంధాన పనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతానికి ఈ నెల 29న ఉదయం 10.42 గంటలకు ప్రయోగ సమయాన్ని నిర్ధారించారు. అయితే తదనంతర సమావేశాలు, పరీక్షల అనంతరం ప్రయోగ సమయాన్ని ఖచ్చితంగా చెప్పే అవకాశముంది. రాకెట్ ప్రయోగ నేపథ్యంలో శ్రీహరికోటలో రాత్రింబవళ్లు శాస్త్రవేత్తలు కష్టపడుతున్నారు.

# తొత్తు సంఘాలు ఉద్యమాన్ని నిలుపుదల చేయలేవు: బొప్పరాజు

## ఎపిఎన్‌జిఒ క్రిందిస్థాయి నేతల అనుచిత వ్యాఖ్యలు సరికాదు, 27న ఏలూరులో ఉద్యోగుల ప్రాంతీయ సదస్సు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రభుత్వానికి తొత్తులుగా వున్న కొన్ని ఉద్యోగసంఘాల ద్వారా లక్షలాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే పోరాట ఉద్యమాన్ని నిలుపుదల చేయలేరని ఏపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విమర్శించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఉద్యమాన్ని ఏపిజెఏసి క్రింది స్థాయి నేతలు సామాజిక మాధ్యమాల్లో కించపరుస్తూ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు వెనుకంజ వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఏలూరులోని రెవెన్యూ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొప్పరాజు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 13 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగ, పింఛనర్ల, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం గత 76 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకువెళ్ళేందుకు నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. ఈ నెల 27వ తేదీన ఏలూరులో, 8వ తేదీన గుంటూరులో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ సుమారు 110 మంది ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించగా వారు కూడా సానుకూలంగా స్పందించి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని హామీలు ఇచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 సంవత్సరాల క్రితం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో అనేక పోరాటాలు చేయడంతో ఏడాది క్రితం ఉద్యోగ సంఘాల నేతలతో చేసుకున్న అనేక ఒప్పందాలు ఇప్పటి వరకు ప్రభుత్వం నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని చెప్పారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కొది పాటి ఆర్థికేతర సమస్యలు ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. ఉద్యోగుల సొమ్మును వినియోగించుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఏపిజెఏసి అమరావతి పోరాట ఫలితంగానే సుమారు రూ.5,600 కోట్లు తిరిగి ఉద్యోగుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా డిఏ, పిఆర్‌సి ఎరియర్స్, 12వ పిఆర్‌సి, పాత డిఏ, కొత్త డిఏలు పెండింగ్‌లో వున్నాయని వీటిపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అదే విధంగా మున్సిపల్ ఉద్యోగుల సమస్యలను సైతం నేటి వరకు పరిష్కరించలేదన్నారు. అందువల్ల ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. తొత్తులుగా వున్న కొన్ని సంఘాలను నిలుపుదల చేయడం వల్ల ఉద్యోగులు నీరుగారిపోతారని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఉద్యోగుల సమస్యల పక్షాన ఎల్లవేళలా ఏపిజెఏసి అమరావతి పోరాడుతూనే వుంటుందని స్పష్టం చేశారు. తాము కేవలం ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం మాత్రమే ఉద్యమిస్తున్నామని చెప్పారు. అయితే ఏపిఎన్‌జిఓ క్రింది స్థాయి నేతలు సామాజిక మాధ్యమాల్లో ఉద్యమాన్ని కించపరిచినట్లు సరికాదన్నారు. ఉద్యోగులను చులకన చేసే మాటలు మాట్లాడవద్దని హితవు పలికారు. ఏపిజెఏసి అమరావతి జిల్లా చైర్మన్ కె.రమేష్ కుమార్ మాట్లాడుతూ 27వ తేదీన ఏలూరులోని పాతబస్టాండ్ సెంటర్‌లోగల టుబాకో మర్చంట్ కళ్యాణ మండపంలో ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో పోలీసు శాఖకు రూ.550 కోట్లు నిధులు విడుదల చేయడానికి కారణం ఏపిజెఏసి అమరావతి ఉద్యమ ఫలితమేనన్నారు. తాము ఉద్యోగుల పక్షాన నిస్పక్షపాతంగా పోరాడున్నామని, ఉద్యోగుల సమస్యలపై వెనుకంజ వేసే ప్రసక్తే లేదన్నారు. సిఐటియు నాయకులు సోమయ్య మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఏఐటియుసి నాయకులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.



ఏలూరులోని రెవెన్యూ భవన్‌లో జరిగిన మంగళవారం జరిగిన మీడియాసమావేశంలో మాట్లాడుతున్న ఏపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

# భాషాభ్యున్నతి పేరిట రాజకీయాలు చేయకండి

### అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు



**విజయవాడ,మే23,ప్రభాతవార్త ప్రతినిధి:** పరిపాలనా వ్యవస్థలో తెలుగు అమలుకు క్రియాశీలకంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు పి.విజయబాబు స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా కొన్ని సాంకేతిక మార్పులు అవసరమన్నారు. భాషకు రాజకీయ రంగును పూసే ప్రయత్నాలు మంచివి కావన్నారు.ఎవ్వరినో మెప్పించడానికి భాషాభిమానం అంటూ ఇతరులపై బురదజల్లే వైఖరిని మానుకోవాలన్నారు. తెలుగుభాషాభ్యున్నతికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్న అంశాన్ని గమనించాలన్నారు.పాలనా భాషకు సంబంధించి విజయబాబు మీడియాతో మాట్లాడుతూ పాలన రంగంలో తెలుగును పూర్తిస్థాయిలో వినియోగించడం ఇప్పటికిప్పుడు జరిగేది కాదన్నారు.క్రమ క్రమంగా ఇది జరుగుతుందన్నారు, ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు.భాష వినియోగంలో లేకుండా పోతుందనే అంశానికి సంబంధించి కొందరు వితండవాదం చేస్తున్నారన్నారు. పాలనా భాషగా తెలుగు అమలు అవుతుందనే విష యంలో సందేహం లేదన్నారు.పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్‌పై తమకు గౌరవం ఉందన్నారు.అయితే ఆయన మాతృభాషాభ్యున్నతి పేరుతో రాజకీయాలుచేయడం సరికాదన్నారు.సుదీర్ఘ ప్రసంగాల్లో తడబాట్లు సహజం అన్నారు. భావోద్వేగంతో మాట్లాడేటప్పుడు మాటలు తడబాడతాయన్నారు.ఈ విషయం మండలికి తెలియంది కాదన్నారు.అలాంటి అనుభవాలు ఆయనకు లేవా?అన్నారు. రాసిచ్చిన ప్రసంగాలను తప్పుగా చదువుతూ మాట్లాడే తమ పార్టీ నాయ కుడు నారా లోకేష్‌కు తెలుగు నేర్పించాలన్నారు.సీఎం జగన్ ప్రసంగాలను తప్పు పట్టే స్థాయి బుద్ధప్రసాద్‌కు లేదన్నారు. భాషను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం బుద్ధప్రసాద్ మానుకోవాలన్నారు. భాషాభ్యున్నతికి మండలి బుద్ధప్రసాద్ సలహాలు, సూచనలు ఇస్తే గౌరవంగా స్వీకరిస్తామన్నారు.

# చెంగల్వరాయ స్వామికి ప్రత్యేకాభిషేకాలు

### సుబ్రమణ్య స్వామి ఆలయాల్లో ప్రత్యేక రద్దీ



షణ్ముఖ స్వామికి ప్రత్యేకాలంకారం

**శ్రీకాళహస్తి,మే 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యంస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయం ఉంది. ఇక్కడ మంగళవారంస్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టు దర్శనానికి వెళ్ళటానికి కంచుగడప నుంచి ప్రవేశించిన తరువాత మొదట ఆకాశ వినాయకుని దర్శించుకుంటాము.తరువాత మూక తీర్థం ఎదురుగా వెలసిన వల్లి దేవసేన సమేత 'చెంగల్వరాయ స్వామి' నిలువెత్తు విగ్రహాలు భక్తులకు దర్శనమిస్తుంది.సాధారణ క్యూలో వెళ్ళే భక్తులు తప్పని సరిగా దర్శించుకుంటారు.ఇక్కడ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు.

**తేరువీధి స్వామి సన్నిధిలో భక్తుల కిట కిట:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని తేరువీధిలో షణ్ముఖ స్వామి ఆలయం వెలసి ఉంది.ఇక్కడ ప్రతి మంగళవారం స్వామికి విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. షోడషాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో వందలాది లీటర్ల పాలతో అభిషేకం జరపటం జరుగుతుంది. పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు మంగళవారం వేకువ జాము నుంచి భక్తులు పాల్గొని మొక్కులుతీర్చుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.కొందరు భక్తులు ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలనుఅందించారు.సాయంత్రంస్వామికి కన్నులుమిరుమిట్లు కొల్పునట్లు అలంకారాలు నిర్వహించారు.ఉదయం నిర్వహించిన చందనాలంకారం భక్తులను ఇట్టే ఆకట్టుకుంది.

## నూతన సాంకేతిక పరిజ్ఞానంతో

# భద్రతా సవాళ్లు ఎదుర్కొందాం

### బంధన విధానం ద్వారా ఏకీకృత విధులు

### తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్షలో ఉన్నతాధికారులు

**తిరుమల,మే 23 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రసిద్ధిచెందిన హిందూ పుణ్యక్షేత్రం, ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతకు సంబంధించి



మారుతున్న కాలానికనుగుణంగా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలుచేసి సవాళ్ళను ఎదుర్కొనేలా పనితీరు సాగించాలని పోలీసు ఉన్నతాధికారులు సమాలోచనలు చేశారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానానన్ని సద్వినియోగం చేసుకుని, భద్రతాపరమైన సవాళ్ళను ఎదుర్కొనేలా తిరుమలలో పనిచేసే వివిధ విభాగాలు బంధన విధానం ద్వారా ఏకీకృతంగా, సమిష్టిగా విధులు నిర్వహించేలా ఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ సాగించాలని నిర్ణయించారు. కలియుగవైకుంఠం తిరుమలలో అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంతో బాటు లక్షలసంఖ్యలో తరలివస్తున్న భక్తుల భద్రతకు సంబంధించి అనుసరించాల్సిన భద్రతాపరమైన అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోంశాఖ ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా సమక్షంలో మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఉన్నత స్థాయి సెక్యూరిటీ ఆడిట్ జరిగింది.ఐఎస్‌డబ్ల్యు ఐజి శశిధర్‌రెడ్డి ,అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఇంటెలిజెన్స్ ఎస్‌పి సుమిత్, ఇంటెలిజెన్స్ బ్యూరో ఎస్‌పి శ్రావణి, అదనపు ఎస్పీలు,డిఎస్పీలు, సిఐలు, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం అధికారులు పాల్గొన్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో అత్యవసర సమయాల్లో, ఏదేని ఉపద్రవాలు తలెత్తిన సమయంలో అలారం సిస్టమ్‌ను ఏర్పాటుచేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కమిటీఏర్పాటుచేయాలని నిర్ణయించారు. శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాలపై మాఢవీధుల్లో పూర్తి ఆయుధాలతో క్యూఆర్‌టి టీమ్‌లను ఏర్పాటుచేసి, నిరంతరం గస్తీ ఉండేలా నియమించనున్నారు. తిరుమలలో భద్రతత విభాగాల్లో విధులు నిర్వహించే వారికి ప్రత్యేక శిక్షణ నిచ్చేలా తీర్మానించారు. తిరుమలలో ఆలయ మాఢవీధుల్లో 24/7 యాక్సెస్‌కంట్రోల్ ఉండేలాగా ఏర్పాటుచేస్తూ, అవసరమైన బిడి టీమ్, సాయుధదళాలను ఏర్పాటుచేసి,మూడంచెల భద్రత వ్యవస్థను బలోపేతం చేసేదిశగా చర్చించారు. కొవిడ్‌అనంతరం తిరుమలకు యాత్రికులు పెరగడం, వాహనాల రద్దీ పెరగడంతో భద్రతను ఎలా పెంచాలనే అంశంపై జరిగిన సమావేశంలో టిటిడి భద్రతాధికారులు, పోలీసు శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తిరుమలకు పటిష్టమైన భద్రత అందించాలంటే అన్ని దళాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని చెప్పారు. అంతకుముందు టిటిడి సివిఎస్వో నరసింహ కిషోర్, తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తిరుమలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాటుచేసిన భద్రత, ఇంకా భద్రతను మరింత పటిష్టం చేయవలసిన ప్రదేశాల గురించి వివరించారు. ఇంకా ఈ సమీక్షలో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్,ఆక్టోపస్,ఎస్పీఎఫ్ ,జిల్ల పోలీసు, అటవీ,అగ్నిమాపక అధికారులు,టిటిడి సీఇ నాగేశ్వరరావు,ఎస్ఈ2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, విజిఒలు బాలిరెడ్డి, మనోహర్, గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి శ్రీవేంకటేశ్వర బధిర పాఠశాలలో ప్రవేశాలు



**తిరుమల,మే 23ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపడుతున్న విద్య,వైద్య రంగాల్లో భాగంగా తిరుపతిలోని అలిపిరి వద్ద నడుపుతున్న శ్రీవేంకటేశ్వర బధిర పాఠశాలలో మూగ,చెవుడు పిల్లల విద్యనభ్యసిం చేందుకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 1వతరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు చెందిన సంబంధిత సమస్యలతో ఉంటున్న పిల్లలను తిరుపతి ఎస్వీబధిర పాఠశాలలో చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో హాస్టల్‌వసతి కూడా కలదు. బధిర విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలాపాఠశాలలో విద్యాబోధన ఉంటుంది. మరిన్ని వివరాలకు 0877-2264616, 9490046318 నంబర్లకు గానీ, పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.



## శాస్త్రోకంగా గోవిందరాజస్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**తిరుపతి,మే 23 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా మంగళవారం శాస్త్రోకంగా వైదిక కార్యక్రమాలు జరిగాయి.ఆలయంలో ఏర్పాటుచేసిన యాగశాలలో హోమగుండాలు వెలిగించి పుణ్యాహవచనం,విష్వక్సేనారాధాన,కుంభారాధన, పంచగవ్యారాధన విశేషపూజలు,సాయంత్రం 6నుంచి రాత్రి 8.30 గంటల వరకు వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు,ఆలయడిప్యూటీ ఇవోశాంతి,ఏఇవో రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్‌రావు,నారాయణ,టెంపుల్ ఇన్స్పెక్టర్లు,ధనుంజయులు,రాధాకృష్ణ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా స్థాయిలో సమీక్షా సమావేశాలు

### బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు

### బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

**సచివాలయం, మే 23, ప్రభాతవార్త:** కార్పొరేట్ విద్యాసంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, అలా పాటించని ప్రవేటు పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు తీసుకు ంటామని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. మంగళవారం మంగళగిరిలోని బాలల హక్కుల పరిరక్షణ కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిషన్ కమిటీ సభ్యులు, సిబ్బందితో కలిసి చైర్మన్ అప్పారావు బాలల సమస్యలు, చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పలు కార్పొరేట్ విద్యాసంస్థల తీరుపై విమర్శలు వస్తున్నాయన్నారు. అధిక ఫీజులు, సెలవుల్లో తరగతులు నిర్వహణ, ఆత్మహత్యలు, వేధింపులు, శారీరక దండనలు వంటి అనేక బాలల సమస్యలు బాలల కమిషన్ దృష్టికి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా వీటిపై రాష్ట్ర. జిల్లా, మండల స్థాయి అదికారులకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. విద్యా హక్కుచట్టం ప్రకారం నిరుపేద కుటుంబంలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని, దీనిపై కూడా సంబంధిత అధికారులు పరిశీలనచేయాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేశామనా న్నరు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, మహిళ పోలీసులు సమన్వయంతో పలు కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26జిల్లాల్లో బాల కార్మికుల నిర్మూలనకు జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి అమలు చేస్తామని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్, గోండు సీతారాం, ఆదిలక్ష్మీ, బత్తుల పద్మావతి, ఎం. లక్ష్మీదేవి, మెంబర్ సెక్రటరీ టి.వి.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## డిఏ, పిఆర్సీ బకాయిలు చెల్లించాలి

### రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షుడు గోపాల్ డిమాండ్

**తిరుపతి (విద్య), మే 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2018 నుండి బకాయిపడ్డ డిఏ అరియర్స్, పిఆర్‌సిలో పేర్కొన్నట్లుగా ఏప్రిల్ 2020 నుండి డిసెంబర్ 2021 వరకు 21 నెలల పాటు ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పిఆర్‌సి అరియర్స్ కొత్త వేతన స్థిరీకరణ వల్ల చెల్లిం చాల్సిన డిఏ, బేసిక్ డిఫరెన్స్ అరియర్స్ ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యా యులకు, పెన్షనర్లకు చెల్లించాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ అధ్య క్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా సహాధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేసారు. మంగళవారం తిరుపతి జిల్లా పెన్షనర్ల సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

# శరత్‌బాబుకు కన్నీటి వీడ్కోలు

### చెన్నైలో జరిగిన అంత్యక్రియలు

**చెన్నై,మే 23:** సీనియర్ నటుడు శరత్‌బాబు అంత్యక్రియలు చెన్నైలో సినీ ప్రముఖులు కుటుంబసభ్యుల మధ్య పూర్తిచేసారు. హైదరాబాద్‌లోని ఏజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన శరత్‌బాబు భౌతికకాయాన్ని ముందు హైదరాబాద్ ఫిలిమ్‌ఛాంబర్‌లో కొంతసేపు ఉంచారు. సన్నిహితులు, తోటి నటులు సంతాపం నివాళి అనంతరం చెన్నైలోని టినగర్‌లో ఉన్న శరత్‌బాబునివాసానికి తరలించారు. చెన్నైలోని గిండి స్మశానవాటికలో శరత్‌బాబు కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో ఆయనకు అంత్యక్రియలు పూర్తిచేసారు. టాలివుడ్, కోలివుడ్ స్టార్లు రజనీకాంత్, జూనియర్ ఎన్టీఆర్, ప్రకాష్‌రాజ్, చిరంజీవి తదితరులు సోషల్‌మీడియాలో తమతమ సంతాప సందేశాలనుపోస్టుచేసారు. శరత్‌బాబుసోదరుల్లో ఒకరు ఆయన చితికి నిప్పంటించారు.దివంగత నటుడికి పిల్లలు లేకపోవడంతో సోదరుల్లో ఒకరు ఆయనకు తలకొరివిపెట్టినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంత్య క్రియల సందర్భంగా తెలుగు, తమిళ చిత్రపరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు హాజరయి చివరిసారి శరత్‌బాబు భౌతికకాయాన్ని చూసి కన్నీటి పర్యంతం అయ్యారు.




VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Short Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 3/2023-24/UFD/VMRDA, Dt. 23-05-2023 | 12,48,301/- | 30-05-2023 by 3.30 PM |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ

నెం.01 నుండి 02/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 18.05.2023

అనకాపల్లి జిల్లా గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీరు వారిచే 2 పనులకు అంచనా విలువ: రూ.20.00 లక్షలకు టెండర్లు పిలువబడినవి. టెండర్ షెడ్యూల్ లభ్యత: 24.05.2023 ఉ.11 గం. నుండి 07.06.2023, సా.4 గం.వరకు. వివరాలు: http:// www.apeprocurement.gov.in ఫోన్: 9100120814.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్యం, అనకాపల్లి.

DIPR.No. 9564/CL/Advt/1/1/2022-23 తేదీ:23.05.2023

24-5Pg4 :Layout 1 5/24/23 12:43 AM Page 1



వార్త

మార్పు అనేది మనుషులకు సహజగుణం. కొన్నిసార్లు అది ముఖ్యం కూడా.

- షేక్స్పియర్

# విస్తరిస్తున్న రేబిస్

దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో చిన్నారులు, పెద్దలపై వీధికుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. కుక్కకాట్లకు గురైన బాధితుల్లో కొందరు ప్రాణాలు కోల్పోతుండగా, మరి కొందరు రేబిస్ వ్యాధికిగురై అసువులు బాస్తున్నారు. ఎప్పటికప్పుడు పాలకులు కుక్కకాట్లకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పదేపదే ప్రకటిస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రాణాలు పోయినప్పుడో, లేక చావుబతుకుల మధ్య ఆస్పత్రికి చేరినప్పుడో ఈ కుక్కకాట్లు వెలుగు చూస్తున్నాయే తప్పమామూలుగా కుక్కకాట్లకు గురైనవారి గురించి బయటప్రపంచానికి అంతగా తెలియడం లేదు. మొన్న వరంగల్ జిల్లా కాజీపేటలో ఉత్తరభారతదేశం నుంచి జీవనోపాధి కోసం వచ్చిన కార్మికుడి కుమారుడిని వీధికుక్కలు దారుణంగా కరిచి పొట్టన పెట్టుకున్నాయి. ఆ మృతదేహాన్ని ఒడిలోపెట్టుకొని ఆ చిన్నారి సోదరుడు విలపించడం అందరిని కలచివేసింది. అలాగే ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ఇటీవలే ఈ సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తరుచుగా జరుగుతున్నాయి. గతంలో అమరావతికి కూతవేటు దూరంలో మధ్యాహ్నం ఘోరం చోటుచేసుకున్నది. రెక్కాడితేకానీ డొక్కాడని దంపతులు ఇరువురు కూలి పనికోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్లకుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేసిన ఆర్త నాదాలు రక్షించలేకపోయాయి. తీరా అడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. ఇటీవల హైదరాబాద్‌లో అలాంటి సంఘటనే మరొకటి జరిగింది. కుక్కల దాడిలో మరణించడం అది మొదటిది కాదు. ఎన్నో జరుగుతున్నాయి. ఇలా ఎందరో ప్రాణాలు కోల్పోయారు. మరెందరో ఆస్పత్రులపాలై సకాలంలో వైద్యం అందక పర లోకానికి పయనం కట్టారు. దాడులు కాకపోయినా కుక్క కరిస్తే తద్వారా వ్యాపించే రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా మారుతున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుహెచ్ఓ) లెక్కల ప్రకారం విశ్వవ్యాప్తంగా యేటా యాభైవేల మందికిపైగా రేబిస్ వ్యాధి వల్ల మృత్యువాతపడుతున్నట్లు బయటపడింది. భారతదేశానికి సంబంధించి యేటా ముప్పైవేల మందివరకు రేబిస్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా భారత్‌లో గ్రామసీమల్లో ఈ రేబిస్ వ్యాధి విజృంభిస్తున్నట్లే చెప్పొచ్చు. కుక్క కరిచిన వెంటనే ఈ వ్యాధి లక్షణాలు కన్పించకపోవడం వల్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. కరిచిన మూడు,ఆరువారాల మధ్య కానీ ప్రభావం చూపే అవకాశాలులేవు.ఒక్కోసారి మూడు నెలలవరకు కూడా కన్పించకపోవచ్చు. కన్పించిన తర్వాత ఎలాంటి మందులు వాడినా ఫలితం ఉండదని డాక్టర్లు చెప్తున్నారు. అందుకే కుక్కకరిచిన వెంటనే వైద్యం చేయించుకోవడం అవసరం. కానీ గ్రామీణ ప్రజల్లో ఈ అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. కుక్కకాటువల్ల వచ్చే ఈ రేబిస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతం భారత్‌లోనే జరుగుతున్నాయి. ఈ వ్యాధిని నిరోధించడానికి అనువైన టీకాలను సామాన్యులందరికి అందుబాటులో తెచ్చేందుకు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్కకరిచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవని చెప్పాలి. మరోకపక్క పిచ్చికుక్కల విజృంభణ కూడా జరిగిపోతున్నది. ప్రధానంగా ఎండాకాలం తర్వాత వచ్చే వర్షాలతో కొత్తనీరురావడం,ఆ కలుషితనీరు తాగి కుక్కలు రకరకాల వ్యాధులబారిన పడుతున్నాయి. చికిత్స అంటూ ఏదీ లేకపోవడంతో వ్యాధులు ముదిరి పిచ్చిబట్టి జనంపై దాడులకు తెగబడుతున్నాయి. ఇలా జనంపైపడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలనుపట్టి దూరంగా వదిలివేసే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. ఇక రేబిస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒక మిథ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయలు వ్యయం చేసి కొన్నట్లు చెప్తున్న మందులు మాత్రం అందుబాటులో ఉండడం లేదు. అలాగే కుక్కల సంఖ్య పెరిగిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు కూడా నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. శునకాలకు శస్త్రచికిత్స చేసినట్లు రికార్డుల్లో రాసుకుంటున్నారు. అవి ఎంతవరకు వాస్తవమో అందరికి తెలుసు. టీకాల ధరల విషయంలో కూడా నిర్దిష్టమైన విధానం లేకుండాపోతున్నది. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీల్లో కానీ, ఇటు పంచాయతీల్లో ప్రణాళికబద్ధమైన కార్యక్రమాలు తీసుకోకపోవడంతో అవి అంతకంతకు పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది ఈకుక్కల బారినపడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే వాదనకు జరుగుతున్న సంఘటనలు బలంచేకూరుస్తున్నాయి. కుక్కల నియంత్రణకు సంబంధించి స్థానిక సంస్థల కార్యాలయాలు, ఒకస్పష్టమైన నిబంధనలు ఏమీ లేవనే చెప్పొచ్చు.ప్రపంచ ఆరోగ్యసంస్థతోపాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవలు డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శకసూత్రాలు త్రికరణశుద్ధిగా అన్నిస్థాయిల్లోనూ అమలు చేయాలి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా కుక్కకాటుకు గురైనవారికి తక్షణ వైద్యసహాయం అందించే ఏర్పాటు చేయాలి. రేబిస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులు మండల కేంద్రాల్లోనూ, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాటు, తద్వారా వచ్చే రేబిస్ వ్యాధి మరెందరినో కబళించక తప్పదు.

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకానీ వారి సామర్థ్యాలు గుర్తుండవు.




నెపోలియన్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు కానీ మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## కనీస సౌకర్యాలు లేని రైళ్లు!

ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ వెళ్లే సుబేదారు గంజు ఎక్స్‌ప్రెస్‌రైలులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు.సుమారు ముప్పయిఅయిదు గంటలపాటు సాగే ఈ ప్రయాణంలో రైల్‌లో కిచెన్ సెంటర్ లేకపోవడంతో టీ,కాఫీ, టిఫిన్,భోజనం లేకుండా ప్రయాణికులు వెళ్లే పరిస్థితి ఉంది. మంచినీటి బాటిళ్లు కూడా దొరకని పరిస్థితి. అదే విధంగాస్పెషల్‌ట్రైన్ అయిన ఈరైల్ ఖచ్చితంగా సమయపాలన పాటించకుండా అయిదు గంటలు ఆలస్యంగా బయలుదేరడం మాత్రమే గాక ఆగిన చోట గంటలపాటు నిలిపి వేరే రైల్‌లను పంపడం ప్రయాణికులు నానా యాతన పడుతూ ఎందుకు ఎక్కాముబాబోయ్ అనే ఫీలింగ్ కలుగుతుంది. వేసవి సెలవుల్లో ఉద్యోగ,ఉపాధ్యాయులు,మిగతవ్యాపారాలు చేసేవారు కుటుంబ సభ్యులతో కాశి, ప్రయాగరాజ్, గయ, అయోధ్య లాంటి దర్శనీయ స్థలాలు వెళ్లడానికి మూడు నెలల ముందు టికెట్స్ బుక్ చేసుకుని వారం పాటు ఎంజాయ్ చేద్దామని బయటుదేరితే రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యంగా రైల్ నడపడం వల్ల శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నారు. ఇకనైనా ఈ స్పెషల్ ట్రైన్‌లోని అన్ని వసతులు కల్పించాలి.

-కామిడి సతీష్,రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## టిడిపికి బురద పూస్తారా?

తండ్రి హంతకులను శిక్షించాలని హత్యకు గురైన వివేకానందరెడ్డి కుమార్తెన్యాయపోరాటం చేస్తుంటేప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిడ తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కైందని నిందలు వేయడం విడ్డూరంగా ఉంది. వివేకానందరెడ్డి స్వయాన డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి గారిసోదరుడు. రాముడికి లక్ష్మణుడు లాంటి బంధంవారిది. అలాంటి వివేకానందరెడ్డిని కిరాతకంగా చంపి,చంద్రబాబునాయుడు హత్య చేయించాడని తప్పుడు కథనాలు సొంత పత్రికలలోరాసిన ఘనత ఎవరికి దక్కాలో వారికే దక్కింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## నోట్ల రద్దుతో ప్రయోజనం లేదు

పెద్దనోటును రద్దు చేయడంవల్ల ప్రయోజనం లేదు. వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తే పెద్దనోట్లరద్దు అవసరం లేదు. ఎన్నికల్లో డబ్బుపంపిణీ పెద్దనోటు, చిన్ననోట్లతో సంబంధం లేదు. కాకపోతే నోట్ల బదులు వస్తువులు, సారా పంపిణీ జరుగుతుంది. ప్రస్తుతం ఎక్కువగా డిజిటల్ మనీ చెలామణి అవుతుంది. ఈ విధంగా నోట్ల రద్దుతోప్రజలు ఇబ్బందిపడవలసి వస్తుంది.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

## మోసం చేస్తున్న పెట్రోల్ బంకులు

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులోఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరోచేయకపోవడం వంటిచర్యలతో వినియోగదారులనుమోసం చేస్తున్నారు.ఇలాచేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతినడమేకాక వాహనదారుల జేబులు ఖాళీఅవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు.ఇటువంటి వారిపై సంబంధిత అధికారులుదాడులు జరిపి వినియోగదారులకు నాణ్యమైనసేవలు అందించేలాచూడాలి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

## రోడ్ల మీద వడ్ల కుప్పలేంటి?

ఈ మధ్యకాలంలో రైతులు వరిపంట గింజలని ఎండబోసేందుకు రోడ్లనివిచ్చలవిడిగా వాడుతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే దీనికి కారణం ప్రభుత్వమే. ధాన్యాన్ని ఎండపోసుకునేందుకు స్థలాలనికేటాయించకపోవడం వల్లనే రైతులు రోడ్ల మీద వడ్లని ఎండబోస్తున్నారు.ఫలితంగా రాత్రివేళవాహనాలు నడిపే వారికి ఇవి ప్రమాదంగా మారాయి. చాలాసందర్భాల్లో ద్విచక్ర వాహనదారులు వడ్లకుప్పలు ఎక్కించి పడిన దాఖలు ఎన్నో ఉన్నాయి. తీవ్ర గాయాలైన వారుఉన్నారు. అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోయిన అమాయకులు ఉన్నారు.కాబట్టి ప్రభుత్వం ధాన్యం ఎండబోసుకునేందుకు అవసరమైనంత స్థలాన్ని ఏర్పాటు చేయాలి.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

## పెండింగ్ డిఎలను ప్రకటించాలి

తెలంగాణ రాష్ట్రంలో జులై 2021 నుంచి చెల్లించాల్సిన ఒక విడత కరవుభత్యం 2.73శాతాన్ని ఈ ఏడాది జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసింది.ఇదే చివరిసారిగా మంజూరు చేసిన కరవుభత్యం.కానీప్రభుత్వం జనవరి2022లో 2.73 శాతం, జులై 2022లో3.64శాతం, జనవరి 2,023లో 3.64 శాతం తోమొత్తం10.01శాతం డిఏను మంజూరు చేయాల్సి ఉండగా, పెండింగులో పెట్టారు.కేంద్రం మంజూరు చేసి నెలలు గడుస్తున్నా మూడు డిఏలు పెండింగ్‌లో పెట్టడం వల్ల ఉద్యోగ వర్గాలు తీవ్రఆవేదనలోఉన్నారు.రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడుడిఏలను వెంటనే ప్రకటించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాణ్యమైన చదువులే కొలువులకు నెలవులు!

***ఇకనైనా విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన గావించాలి. నూతన విద్యావిధానం అమలు చేస్తూనే మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ, చదువుల్లో సంస్కరణలు తీసుకురావాలి. దేశ ఆర్థిక నిర్మాణాన్ని పటిష్టం చేయని చదువులు శుద్ధదండగ. దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లోనూ ఒకే విధమైన పాఠ్యాంశాలుండాలి. వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజల మాతృ భాషల ఉనికిని కాపాడడం కోసం అదనంగా ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలి. అత్యున్నత విద్యాప్రమాణాల ఏర్పాటుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించాలి.***



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక మాంద్యం వలన అనే రంగాలు కుప్పకూలిపోతున్నాయి. ప్రైవేట్ ఉద్యోగులపై ఆర్థికసంక్షోభ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయి. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ప్రస్తుత పరిణామాలు శరాఘాతమనే చెప్పాలి. పరిస్థితులు ఇప్పుడే చక్కబడే సూచనలు కనిపించడం లేదు. అగ్రరాజ్యమైన అమెరికాలో లక్షలాది ఉద్యోగస్తుల ఆర్థికభద్రతకు ముప్పు ఏర్పడబోతున్నది. నలభై లక్షలకుపైగా ఉన్న యు.ఎస్.సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో సుమారు సగం మంది భారతీయులే. విదేశాల్లో పనిచేసే మన భారతీయ ఉద్యోగులు ఈ ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఇప్పటివరకు తట్టుకుని నిలబడ్డారంటే దానికి కారణం వారిలో కష్టించేతత్వం,ప్రతిభ మాత్రమే కారణం. ఆషామాషి చదువులకు, నైపుణ్యత లేని డిగ్రీలకు భవిష్యత్తులో ఎలాంటి విలువ ఉండదు.'గంగిగోవు పాలు గరిటెడైనను చాలు' అనే చందంగా లక్షలు వెచ్చించి చదివినా ఆ చదువుల్లో నాణ్యత లేకపోతే ఉద్యోగాలు లభించే అవకాశం ఇక మీదట ఉండదు. అండ ఉంటే కొండలైనా దాటవచ్చనే విధంగా ఇక మీదట కేవలం నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాల్లో నిలదొక్కుకోగలరు. రోజురోజుకూ విద్యావంతుల శాతం పెరుగుతున్నది. అయితే నాణ్యమైన విద్యమాత్రం చాలా మందికి గగన కుసుమంలా మారింది. ప్రపంచాన్ని మార్చేది విద్య. అదే శక్తివంతమైన ఆయుధం. అలాంటి ఆయుధాన్ని సమర్థవంతంగా వినియోగించాలి. సంపద చదువు వలన సిద్ధిస్తుంది. కాబట్టి సంపద కంటే చదువు గొప్పది. అన్నం ఆకలిని తాత్కాలికంగా తీరిస్తే, విద్య జ్ఞానమనే ఆకలిని శాశ్వతంగా తీర్చి, జనజీవితాల్లో వెలుతురును ప్రసాదించి, సంస్కారాన్ని చిగురింప చేస్తుంది. మంచి విద్య వలన మాత్రమే ఉత్తమమైన ఫలితాలు దేశానికి అందించగలం. ఇందుకు చిత్తశుద్ధి, కార్యదక్షత అవసరం.ఇకనైనా మనచదువుల్లో నాణ్యత పెరగాలి.నాణ్యత లేని చదువులు నిరుపయోగం.అందుకే పటిష్టమైన విద్యావ్యవస్థకు అంకురార్పణ జరగాలి. భారతదేశంలో నూతన విద్యావిధానం అమల్లోకి వచ్చిన తర్వాత దీని వలన జరిగే మేలెంత? కీడెంత? అనే సంశయం కలగడం సహజం. ఎన్.ఇ.పి ఫలితాల కోసం కొంతకాలం వేచి చూడాలి. ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుకుంటూ మన విద్యావ్యవస్థను పటిష్టంగా తయారు చేయాలి. ప్రపంచం వేగంగా మారుతున్నది. చదువుకునే వారిసంఖ్య నానాటికీ పెరుగుతున్నది. గతంలో అక్షరాస్యతా శాతం తక్కువగా ఉండేది. భారతదేశంలో కూడా ఆంగ్లేయుల పాలనకు ముందు అక్షరాస్యతా శాతం కేవలం 12 శాతంగా ఉండేది. ఇప్పుడది 70 శాతానికి పెరిగింది. ఇందులో పురుషుల అక్షరాస్యత 84 శాతం, మహిళల అక్షరాస్యత సుమారు 71శాతం. గతంలో మాదిరిగా చదువుకోవడంలో నేడు ఎలాంటి లింగవివక్షత లేదు. అయితే ఉద్యోగాల్లో పురుషుల కంటే స్త్రీలు ఇంకా చాలా వెనుకబడి ఉన్నమాట వాస్తవం.కుటుంబ పరిస్థితుల నేపథ్యం వల్లనో, ఇతర కారణాల వల్లనో మహిళలు ఉద్యోగాలు చేయడంలో ఇంకా పూర్తి స్థాయిలో ఆసక్తి చూపడం లేదనే చెప్పాలి.అయితే భవిష్యత్తులో అందరూ లింగ వివక్షత లేకుండా ఆర్థిక పరిపుష్టి సాధించడం అవసరం. మనదేశం ఇటీవలనే చైనా, జనాభాను అధిగమించింది. జనాభా పెరుగుదలతోపాటు చదువుకునేవారిసంఖ్య కూడా బాగా పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ఇప్పటి మాదిరిగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాకపోవచ్చు. కేవలం ప్రతిభ, సామర్థ్యం, నైపుణ్యం ఉంటనే ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. కాబట్టి మన చదువుల్లో నాణ్యత పెరగాలి. చదువుకున్న ప్రతీ ఒక్కరూ ఉద్యోగాలు చేయాలనే ధోరణి మారాలి. స్వయంఉపాధి కోసం ప్రయత్నించాలి. అత్యంత వేగంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో, సామాన్యులు సైతం విజ్ఞానవంతులు కావాలి. తమ తమ వృత్తుల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి. నిరక్షరాస్యతను నిర్మూలించాలి. కేరళ, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్‌ప్రదేశ్‌లు, మహారాష్ట్ర, లక్షద్వీప్, మిజోరం, గోవా,త్రిపురలు అక్షరాస్యతలో



ముందుంజలో ఉన్నాయి. ఎన్.ఎస్.ఓ గణాంకాల ప్రకారం కేరళ 94 శాతంతో అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రంగానూ, బీహార్ 62 శాతంతో అత్యల్ప అక్షరాస్యత గల రాష్ట్రంగాను గణాంకాలు చెబుతున్నాయి. భారతదేశంలో అర్బన్ ప్రాంతాల్లో 87శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 73 శాతం అక్షరాస్యత కలదు.భారతదేశంలో 6నుంచి 14 సంవత్సరాల వయసు గల బాలబాలికలందరికీ ఉచితనిర్బంధ ప్రాథమిక విద్య లభిస్తున్నది. భారత విద్యావ్యవస్థలో ప్రాథమిక విద్య మాధ్యమిక విద్య, ఉన్నత విద్య వంటి వివిధ స్థాయిల్లో విద్య లభిస్తున్నది. విద్యకున్న అవశ్యకతను గుర్తించి 1976వ సంవత్సరం వరకు రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యను రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి జాబితాలో చేర్చింది. భారతదేశంలో 1వ తరగతి చదివే విద్యార్థుల వయోపరిమితి ఆరు సంవత్సరాలు లేదా అంతకు పైబడి కూడా ఉండవచ్చు. అమెరికాలో కూడా 5 లేదా ఆరు సంవత్సరాల వయసులో పాఠశాలలో చేరవచ్చు. చైనా 9సంవత్సరాల ఉచిత నిర్బంధవిద్య అమల్లో ఉంది. ప్రపంచంలో అతిపెద్ద విద్యావ్యవస్థ చైనాలో ఉంది. చైనా స్థూల జాతీయ ఉత్పత్తిలో నాలుగు శాతం విద్యారంగానిదే.చైనాలో 99 శాతంపైగా పాఠశాల విద్యనుపొందారు.విద్యను ఆధునీకరించి, నాణ్యమైన విద్యను అందించడానికి చైనా కృషిచేస్తున్నది. చైనాలో ప్రపంచంలోని వివిధ దేశాల నుండివచ్చిన లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శాస్త్రీయ పెంపొందించడం, నైతికతకు ప్రాధాన్యతనిచ్చి, విలువలను పెంచడం, దేశం కోసం నాణ్యమైన విద్యను అందించడం చైనా విద్యావ్యవస్థలో అంతర్లీనంగా చోటు చేసుకున్న ఒక విప్లవాత్మకమైన పరిణామం. ఇక అమెరికా విషయానికొస్తే ఇక్కడ ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో విద్య లభిస్తున్నది. అమెరికా ప్రభుత్వం నాణ్యమైన విద్యకోసం ప్రతి విద్యార్థిపై అధిక మొత్తం ఖర్చు చేస్తున్నది. ఇది ప్రపంచంలోని మిగిలిన దేశాలు విద్య కోసం కేటాయించే నిధులకంటే అధికం.యు.ఎస్‌లో పాఠశాల విద్య 18 సంవత్సరాల వయసు వరకు ఉంటున్నది. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విద్య లభిస్తుంది. యు.ఎస్‌లో విద్య శాస్త్రీయమైన, ఆచరణాత్మక పద్ధతిలో ఉంటుంది. ఇక్కడ ప్రాథమిక పాఠశాల ప్రవేశానికి ఒక సంవత్సరంపు కిండర్ గార్డెన్ విద్య ఉపకరిస్తుంది. అమెరికాలో ఆంగ్లం గణితం, విజ్ఞానశాస్త్రాలదే అగ్రతాంబూలం.కెనడా, యు.కె. జర్మనీ, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, స్వీడన్‌లలో ఉత్తమ ప్రమాణాలు గల విద్య లభిస్తున్నది. యు.కెలో సుమారు 78 శాతం,యు.ఎస్‌లో 72 శాతం, ఆస్ట్రేలియా, స్వీడన్లలో సుమారు 70 శాతం వరకు నాణ్యమైన విద్య లభిస్తున్నది. ఇక్కడ ఉద్యోగావకాశాలు కూడా 60 నుంచి 70 శాతం వరకు ఉన్నాయి.డెన్మార్క్, ఫిన్లాండ్, జపాన్, ఇజ్రాయిల్, సింగపూర్‌లలో కూడా ఉత్తమ విద్యావ్యవస్థ ఉంది. ఇథియోపియా, మాలి, పాకిస్థాన్, అంగోలా, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లు నాణ్యత లేని విద్యతో అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయి. విద్యావ్యవస్థ పటిష్టంగా లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు సమకూరవు. భారతదేశంలో నూతన విద్యావిధానం వలన ప్రాథమిక పాఠశాలలు మూతపడతాయనే ఒక వాదన ఉంది. ఇందులో వాస్తవమెంతో తెలియదు. కర్ణాటక కొత్త జాతీయ విధానం అమలు చేసిన మొదటి రాష్ట్రం. ఏదిఏమైనప్పటికీ నేటి విద్యావిధానంలో ఎన్నో మార్పులు రావాలి. ప్రభుత్వ విద్యకు ప్రైవేట్ విద్యకు గల అంతరాన్ని తొలగించాలి. చదువుల్లో ఒత్తిడి తగ్గించాలి. నాణ్యత పెంచాలి.విద్య అంటే జ్ఞానంతో మానసికంగా ఎదగాలి. చదివే చదువులకు, చేసే ఉద్యోగాలకు సంబంధం లేదు.అరకొర జీతాలతో కూలీల కంటే అత్యంత దారుణంగా పనిచేస్తున్న ప్రైవేట్ ఉద్యోగులను చూస్తున్నాం.ఇరవైఏళ్ల తరువాత వచ్చే ఉద్యోగాల కోసం చిన్న వయసు నుంచే ప్రణాళికలు ఏర్పాటు చేసుకుంటూ మానసిక పరిపక్వత లేకుండా చేస్తూ, బాహ్యప్రపంచంతో సంబంధాలను విధ్వంసం చేస్తున్న నేటి చదువులను పరిశీలిస్తున్నవారు ఎందుకొచ్చిన చదువులంటూ చదువులకు స్వస్తిచెప్పే రోజులొస్తున్నాయి. చదువులు లేకపోయినా,శిక్షణతో స్వయంఉపాధి పొందుతూ లక్షలాది రూపాయలను సంపాదిస్తూ, నేటి విద్యావంతులను, వారి ఉద్యోగాలను సవాల్ చేస్తున్న వారిని మనంగమనించాలి. ఏదోరకంగా చదివేస్తే చాలు డిగ్రీలు సంపాదిస్తే చాలు తిండి ఖర్చులు సంపాదిస్తే చాలు,జీవితం ఏదోలా గడిచిపోతుందనే ఒక భావన నేటి యువతలో ఏర్పడింది. అహరహరం శ్రమించి ఉత్తమమైన ర్యాంకులను సంపాదించిన వారికి, సాదాసీదా మార్కులతో ఉద్యోగాలు సంపాదిస్తున్న వారికి గల వ్యత్యాసం ఏమిటి?ఇకనైనా విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళనగావించాలి.నూతన విద్యావిధానం అమలు చేస్తూనే మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ, చదువుల్లో సంస్కరణలు తీసుకురావాలి. దేశ ఆర్థిక నిర్మాణాన్ని పటిష్టం చేయని చదువులు శుద్ధ దండగ. దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లోనూ ఒకే విధమైన పాఠ్యాంశాలుండాలి. వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజల మాతృ భాషల ఉనికిని కాపాడడం కోసం అదనంగా ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలి. అత్యున్నత విద్యాప్రమాణాల ఏర్పాటుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించాలి. ●

# పాలమూరు ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు!

మన్నారం నాగరాజు

పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. కానీ సిఎం కేసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు ఆ ప్రాజెక్టు నిర్మాణం సాగడం లేదు. 2014, 2018 అసెంబ్లీతోపాటు, పార్లమెంటు ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ గడ్డమీద షాద్‌నగర్ నియోజకవర్గానికి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి నీరు ఇస్తామని చెప్పారు. కానీ గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కనీసం నిరసననో,స్పందన ఇవ్వకపోవడం దారుణం.ఈ ప్రాజెక్టు 2015,జూన్ 11న మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలం కరివెన గ్రామంలో సిఎం కేసిఆర్ శంకుస్థాపన చేశారు.ప్రాజెక్టును పూర్తిస్థాయిలో రీడిజైన్ చేసినసంగతి తెలిసిందే. జూరాలముందు భాగం నుంచి కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగం నుంచి నీటిని ఎత్తిపోయడానికి (లిఫ్ట్) చేయడానికి ఉద్దేశించారు.ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగంలో రేగుమానుగడ్డ వద్ద కల్వకుర్తి ఎత్తిపోతల పథక ప్రాంతానికి ఉత్తరం వైపున పాలమూరు ఎత్తిపోతలకు సర్కారు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. అక్కడి నుంచే కొయిల్ సాగర్‌కు మూడు టిఎంసిల నీళ్లు ఇవ్వాలి. జూరాలకు మొదట పంచెదిన్నెలపాడు లిఫ్ట్‌ద్వారా కొయిల్ సాగర్‌కు నీళ్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో ఈ లిఫ్ట్ మూలంగా ఏడు లక్షలనుంచి 12.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని అధికారిక అంచనా. మహబూబ్‌నగర్‌లో 4,13,167 ఎకరాలు, వికారాబాద్‌లో 3,22,375, నాగర్ కర్నూల్‌లో 1,00,014, రంగారెడ్డిలో, 3,63900, నల్గొండలో 30వేల,వనపర్తిలో 44వేల ఎకరాలుఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 26,851 ఎకరాల భూమిని సేకరించాలి. ఇందులో పట్టా భూమి 21375ఎకరాలకుగాను 15,571ఎకరాలు,ప్రభుత్వ భూమి 5,475 ఎకరాలకు 4,646 ఎకరాలను సేకరించారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 40వేల కోట్లు ఖర్చు పెట్టారు.సమగ్ర ప్రాజెక్టు నివేదిక ప్రకారం రూ. 29,595 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వ లెక్క. గత 2019 మార్చి నాటికి రూ.4,872 కోటు ఖర్చయింది. 2020-21 లో రూ.800 కోట్లు వ్యయం చేశారు. మొత్తం ఇప్పటిదాకా రూ. 5,672 కోట్లు వ్యయం చేశారు.2021-22లో రూ.960 కోట్లు ఇచ్చారు. కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని అంటున్న వారూ లేకపోలేదు. కాగా ప్రస్తుతం ఖర్చు రూ.60వేలకోట్ల అంచనా వ్యయం ఎక్కువ కావడంతోపాటు 2,800 మెగావాట్ల విద్యుత్ అవసరమని చెబుతున్నారు. మొదటి ప్రాజెక్టును రీడిజైన్‌తో 165 అడుగుల ఎత్తుకు అదనంగా నీటిని తోడాల్సివస్తున్నది. 75 మీటర్లు ఉండాల్సిన ఆయకట్టు కాలువ 103కిలో మీటర్ల దూరంపెరిగింది.పైగా శ్రీశైలంలో 840అడుగుల నీరు ఉన్నప్పుడే ఈ పథకంతో ఉపయోగం. ప్రస్తుతం శ్రీశైలం నుంచి అన్ని అవసరాలకు గాను రోజుకు ఎనిమిది టిఎంసిలు వాడుకుంటున్నారు. ఏడాదిలో రెండు,మూడు నెలలు మాత్రమే ఈ పథకానికి నీటి లభ్యత ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు నీరు రావడానికి జూరాలద్వారానే సాధ్యం.అక్కడి నుంచి 70నుంచి 80 టిఎంసిల నీటిని తోడడానికి అవకాశాలున్నాయి.ఈ ప్రాజెక్టు చిన్నదేకానీ ఎగువ నుంచి నీరువస్తుంది.పైగా వరదలు వచ్చినప్పుడు జూరాల ద్వారా ఇతరప్రాజెక్టులనూ నింపుకోవచ్చు.అంచనా వ్యయం కూడా రూ. 40 వేల కోట్లల్లో రూ.10వేల కోట్లు తగ్గుతుంది కూడా. సాంకేతిక విషయాలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఏవిధంగా కావాలని కోరితే ఆ విధంగా ఇంజినీర్లు డిపిఆర్లను తయారు చేయడం మూలంగానష్టం జరుగుతున్నది. వ్యాప్‌కోస్ ఇచ్చిన నివేదిక ఇందుకు సాక్ష్యం.ఆయా సంస్థల ద్వారాప్రాజెక్టుల కోసం తెచ్చిన అప్పును లెక్క వేస్తే రూ.80వేలకోట్లు.కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా కోయిల్ సాగర్ పథకాల కింద కాలువల పనులను చేపట్టకపోవడం. ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ●

# అలంకారప్రాయంగా మిగిలిపోతున్న కామన్వెల్త్



రామకిష్టయ్య సంగనభట్ల

కామన్వెల్త్ అనేది ఆయా దేశాలుఎలాంటి లాంఛనాప్రాయమైన కట్టుబాట్లు లేకుండా సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసి ఉండటానికి గల ఒక మార్గం.కామన్వెల్త్ ప్రపంచంలోని మూడోవంతు జనాభా గల దేశాల కూటమి.ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ అవసరం ఏర్పడింది. కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు ఎంపైర్ డే అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటీ అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ ఎంపైర్ డే జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాదనను 1898లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. అలా ఎంపైర్ డే ఓ జాతీయ కార్యక్రమైనది. 1884లో లార్డ్‌రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్‌గా అభివర్ణించాడు.ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందడం ప్రారంభమైనది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య,ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24వ తేదీన యునైటెడ్ కింగ్డమ్‌లో తొలిసారిగా ఎంపైర్ డేను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. 70వేల స్కూళ్లు, స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. 1921 జనవరిలో ఎంపైర్ డేఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్లాలని భావించిన మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్‌ను లాంఛనంగా ఆహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటుచేసిన కమిటీ మీథ్ బృందాన్ని కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు.1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24వ తేదీన యేటా ఎంపైర్ డే నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్ ఏర్పడింది. 1931లో యునైటెడ్ కింగ్‌డమ్ కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూ



ఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం కింద స్థాపించబడింది. 1931లో బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్ ఏర్పడగా 1949లో ఆ పేరు నుండి బ్రిటిష్ పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయాదేశాల యిష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధంలేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా,కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకెలు సభ్యదేశాలుగా స్వతంత్ర దేశాల ఫ్రీ అసోసియేషన్ పేరుతో అది ఏర్పడింది. ఆ తర్వాత అది కామన్వెల్త్ నేషన్స్‌రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రువాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం.రువాండా 2009లో మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి.సమోనా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి.దాదాపు 790 కోట్ల ప్రపంచజనాభాలో 260కోట్ల మంది అంటే మూడోవంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువ మంది 30ఏళ్లలోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారత్ అతిపెద్ద దేశం.మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షలు కంటే తక్కువే.2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు.ఆ తర్వాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతిభద్రత, లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యారంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి.కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు.అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూసే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమిలోనో అంతర్జాతీయ కూటమిలోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్లకోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకారప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలుకూడా లేకపోలేదు. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 24 మే, 2023


## ఉపముఖ్యమంత్రి బూడిని కలిసిన లంకవానిపాలెం గ్రామ ప్రజలు



-పలు సమస్యలను బూడికి తెలియపరచుకున్న గ్రామ ప్రజలు

-బూడి హామీతో ఆనందం వ్యక్తం చేసిన ప్రజలు

7లో

## వైసీపీ పార్టీ గెలిచి 4 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో సంబరాలు

- టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి



7లో

## మళ్ళ విజయప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి గుడివాడ



**విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సాయంత్రం మంత్రి అమర్నాధ్ మళ్ళ విజయప్రసాద్ గృహానికి వెళ్లి శుభాకాంఓలు తెలియజేశారు. తర్వాత మళ్ళ కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.


## సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఇదేరోజు వచ్చిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ప్రగతి పథంలో పరుగులు

### -ఆంధ్రప్రదేశ్ పాలక పక్షంపై ప్రజల్లో మున్నెన్నడూ లేనంత అనుకూల దృష్టి : ఎంపీ విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం మే 23, ప్రభాతవార్త**

సరిగ్గా నాలుగేళ్ల క్రితం 2019 మే నెల 23న ఆంధ్రప్రదేశ్ 15వ శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగునాట మున్నెన్నడూ కనీవినీ ఎరగని రీతిలో బ్రహ్మాండమైన మెజారిటీతో విజయం సాధించింది. రాష్ట్ర విభజన జరిగిన ఐదేళ్లకు జరిగిన ఈ ఎన్నికల్లో మొత్తం 175 స్థానాలకు గాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు 151 సీట్లు లభించాయి. నాటి పాలకపక్షం ప్రస్తుత ప్రధాన ప్రతిపక్షం అయిన తెలుగుదేశం పార్టీకి కేవలం 23 సీట్లు దక్కాయి. వైఎస్సార్సీపీకి 49.95 శాతం ఓట్లు రాగా, టీడీపీ కేవలం 39.26 శాతం ఓట్లతో సరిపెట్టుకుంది. ఐదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన ఒక రాజకీయపక్షం పది శాతం ఓట్ల తేడాతో ఓడిపోవడం మరిచిపోలేని పరిణామం మరుసటి రోజు మే 24న కొత్త శాసనసభ ఏరా ్పటయింది 2019 మార్చి 10న ఎన్నికల తేదీల ప్రకటనతో ఎన్నికల సంఘం ప్రారంభించిన ఈ ఎన్నికల ప్రక్రియ మే 24న కొత్త అసెంబ్లీ ఏర్పాటయినట్టు ప్రకటించడంతో ముగిసింది. ఏపీ చరిత్రలో ఒక పాలకపార్టీ ఇంత ఘోరంగా ఓడిపోవడం అంతకు ముందు 2014 మే స్వల్ప శాతం ఓట్ల తేడాతో ఓడిపోయిన ప్రతిపక్షం భారీ విజయం నమోదు చేసుకోవడం అదే మొదటిసారి 2019 ఏప్రిల్ మే ఎన్నికలకు ఏడాది ముందు నాటికి అప్పటి తెలుగుదేశం సర్కారు కనీవినీ ఎరగని ప్రజావ్యతిరేకత ఎదుర్కొంది. ఓటర్ల జాబితాలను అనుకూలంగా మార్చుకోవడానికి చేసిన అక్రమాలు వెలుగులోకి రావడం వంటి అనేక అనుకూల పరిణామాలు టీడీపీని చుట్టుముట్టాయి. అన్ని సర్వేలూ పాలకపక్షం ఓడిపోతుందని జోస్యం పలికాయి. అప్పటికి నాలుగేళ్లు కొత్త రాష్ట్రాన్ని పరిపాలించిన టీడీపీ ఎంత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకుందంటే 2019 పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడిగా జాతీయ పక్షం బీజేపీతో ఉన్న స్నేహబంధాన్ని తెంపుకుంది. కేంద్రంలో నాలుగేళ్లుగా సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న పార్టీ ఒక్కసారిగా బీజేపీకి రాజకీయ శత్రువుగా మారింది.





**ఐదేళ్ల క్రితం బెంగళూరు కుమారస్వామి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీడీపీ నేత**

మారిన టీడీపీ రాజకీయ వైఖరికి అనుగుణంగా ఈ పార్టీ నేత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సరిగ్గా ఐదేళ్ల క్రితం 2018 మే 23న కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన జేడీఎస్ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. జేడీఎస నేత హ ఎచ్ డీ కుమార స్వామి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ ఇంకా ఇతర ప్రతిపక్షాలతో కలిసి ఆయన గ్రూపు ఫోటోలో కనిపించారు. ఇలాంటి రాజకీయ జిమిక్కులు ఏవీ కూడా ఏడాది తర్వాత 2019 వేసవిలో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయాన్ని ఆపలేకపోయాయి. నాలుగేళ్ల నాటి ఏపీ పాలకపోం దీనస్థితి, ప్రజలు భరించలేని ఇబ్బందులతో పోలి ్చతే రాష్ట్రంలో ఇప్పటి పాలకపక్షం వైఎస్సార్సీపీ ప్రభుత్వ జనరంజక పాలన నిరాటంకంగా సాగుతోంది. సాధారణంగా తెలుగునాట నాలుగేళ్లకే ఏ పాలకపక్షం పైనైనా ప్రజల్లో వ్యతిరేకత కొట్టోచ్చినట్లు కనిపిస్తుంది అలాంటిది సంక్షోభ సమయాల్లో మామూలు పరిస్థితిల్లో కూడా జన సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు ఆదుకుంటూ వారి ఆశలకు అంచనాలకు అనుగుణంగా వైఎసాసర్సీపీ సర్కార్ నడుస్తూ అత్యధిక ప్రజామోదంతో ముందుకు సాగుతోంది.

ఏడాదిలో 2024లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభ ఎన్నికల్లో మరో చరిత్రాత్మక విజయం నమోదు చేయడానికి వైఎస్సార్ కాంగ్రెస్ ఉత్సాహంతో ఉరకలు పెడుతోంది. నిరంతరం ప్రజా సంక్షేమామే లక్ష్యంగా అన్ని రకాల బడుగు బలమీన వర్గాలకు అనేక నగదు బదిలీ పథకాలతో బాసటగా నిలుస్తూ ఏపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్లలో ఏపీలో వచ్చిన సానుకూల మార్పులు ప్రజలను వైఎస్సార్సీపీని వరుసగా రెండోసారి గెలిపించాలనే దిశగా నడిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో జనంలో ఇంతటి పాలకపో లేదా రాష్ట్ర ప్రభుత్వ అనుకూల మానసిక స్థితి ఉండడం ఇదే మొదటిసారి.

## సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేయాలి

### ప్రజలతో మమేకమవ్వాలని హితబోధ చేసిన వైవి సుబ్బారెడ్డి





**విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త**

విశాఖ నగర వైభవాన్ని మరింత పెంచేలా కృషి చేయాలని విశాఖ మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లుకు వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి దిశానిర్ధేశం చేశారు. జీవీఎంసీ కార్పొరేటర్లుతో పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసి ప్రజలతో మమేకమవ్వాలని హితబోధ చేశారు. అవినీతికి తావివ్వకుండా ప్రజా సేవలో వుండాలని సూచించారు. ఎవరెవరు ఏమి చేస్తున్నారో...ఎవరి వార్డులో ఏమి జరుగుతుంతో తనకు పూర్తి సమాచారం వుందని స్పష్టం చేశారు. కొంతమంది పనితీరుమెరుగుపర్చుకోవాలని సూచించారు మరో తొమ్మిది నెలల్లో సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో అందరూ తప్పకుండా అప్రమత్తంగా వుండాలని చెప్పారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా నాయకుల ప్రజలకు మిగతా 13లో

## మూడు జిల్లాల సర్వసభ్య సమావేశం నిర్వహణ

- ముఖ్యఅతిధులుగా డిప్యూటీ సీఎం, ప్రభుత్వ విప్ కరణం - జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

- జాయింట్ కలెక్టర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు





13లో

## డ్రగ్స్ రవాణా అడ్డుకట్టకు చర్యలు చేపట్టండి

-రోడ్డుప్రమాదాల నియంత్రణపై దృష్టిపెట్టండి

-రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉండాలి - మహిళల కేసుల్లో జాప్యం వహించవద్దు -నెలవారీ నేరసమీక్షా సమావేశంలో సిపి త్రివిక్రమవర్మ



13లో

## పది క్వింటాళ్ల గంజాయి పట్టివేత

-అల్లూరి జిల్లా నుంచి విశాఖ మీదుగా తమిళనాడుకు రవాణా - ఐదుగురు నిందితుల అరెస్టు -చోరీ కేసుల్లో నలుగురు అరెస్టు

- 181 గ్రాముల బంగారం, పావుకేజి వెండి స్వాధీనం





13లో

## గంజాయి మాఫియా గుట్టురట్టు

వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ 633 కేజీల గంజాయి ఐదుగురు అరెస్ట్, మూడు వాహనాలు సీజ్

పరారీలో మరో ఏడుగురు

నిందితుల దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్న

2,55,250 నగదు



13లో



## స్వర్గీయ పి.అప్పలనరసింహంకు ఘన నివాళి



**విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త**

మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ వుడా చైర్మన్ దివంగత నేత స్వర్గీయ పెతకంశెట్టి అప్పల నరసింహాం 16వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. డైమండ్ పార్కు జంక్షన్లో వున్న అప్పల మిగతా 13లో

## హోంగార్డును పరామర్శించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



పాయకరావుపేట, మే 23 ప్రభాతవార్త

గతకొన్నేళ్ళుగా హోంగార్డుగా విదులు నిర్వహిస్తున్న కూతరాజారెడ్డికి ఇటీవల హార్టుకంప్లైంట్ వచ్చింది. రాజారెడ్డి వైద్యపరీక్షలు చేయించుకుని ఇటీవల ఇంటికివచ్చారు. ఇంటికివచ్చిన రాజారెడ్డిని ఎమ్మెల్యేగొల్లబాబూరావు వెళ్ళి పరామర్శించారు. రెడ్డిఆరోగ్యవిషయాలు స్వయంగా అడిగితెలుసుకుని తనసహాయసహకారాలు పూర్తిగా అందిస్తానని హామీఇచ్చి రాజారెడ్డి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైసిపినాయకులు ఇసరపుతాతారావు, జగతాశ్రీను, కేశనకుర్తిసత్తిబాబు తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌చార్జీలు తగ్గించాలంటూ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి ధర్నా

పాయకరావుపేట, మే 23 ప్రభాతవార్త



పెంచిన విద్యుత్‌చార్జీలు తగ్గించాలంటూ డిమాండ్‌చేస్తూ టిడిపి మండలపార్టీ అధ్యక్షులుపెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో టిడిపినాయకులు పాయకరావుపేట పట్టణ విద్యుత్‌సబ్‌స్టేషన్ వద్ద ధర్నానిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత విద్యుత్‌చార్జీలను 7మార్లుపెంచిందని చిట్టిబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారికూడా విద్యుత్‌చార్జీలు పెంచలేదని అన్నారు. దళితులకు 200యూనిట్లు వరకూ ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వారికి కరెంటు ఇవ్వకుండా మోసంచేసే ప్రయత్నం చేసారన్నారు. టిడిపిరాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత ఉద్యమాలు చేసి దళితులకు 200యూనిట్లు ఫ్రీగావచ్చే విధంగా కృషిచేసారన్నారు. రైతులకు న్యాయమైన విద్యుత్‌సరఫరా అందించి రైతుల వ్యవసాయబోర్లకు మీటర్లు బిగించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేసారు. రైతులను నిలువెత్తున మోసం చేస్తున్న వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీప్రభుత్వాన్ని రైతులు గద్దెదించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏడీఇ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందచేసారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కంకిపాటివెంకటేశ్వరరావు, బొందుకాశీవిశ్వనాథం, జూరెడ్డిప్రసాద్, పల్లావిలియంకేరి, చింతకాయలరాంబాబు, రమాకుమారి, వేములపూడిఅప్పారావు, పెదిరెడ్డిపండు, గుల్లానాగరాజు, మండలయూత్‌ప్రెసిడెంటు గిరిధర్, సూర్యభాస్కరచౌదరి, నామవరంగ్రామసర్పంచ్ కురందాసుశివ, చిరుకూరిపేర్రాజు, రావాడగోవిందరెడ్డి, దువ్విశ్రీను, కుప్పిలిసురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీరు తొలగిస్తారా.. మమ్మల్ని తొలగించమంటారా

పాయకరావుపేట, మే 23 ప్రభాతవార్త



పాయకరావుపేట మెయిన్‌రోడ్ విస్తరణలో భాగంగా నిభందనల ప్రకారం రోడ్డుమార్జిన్‌కు అడ్డుగా ఉన్న వాటిని తొలగించే క్రమంలో తహసిల్దార్ జయప్రకాష్ మంగళవారం పర్యవేక్షించారు. ముందుగా రోడ్డుప్రక్రియలో భాగంగా షెడ్‌లు, బడ్డీలు తదితర వాటిని తొలగించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలను తెలియచేసారు. మీరు తక్షణం వాటిని తొలగించుకోవాలని లేకపోతే తొలగించాల్సి వస్తుందని వారికి తెలియచేసారు. ఈసందర్భంగా తహసిల్దార్ జయప్రకాష్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ న్యాయస్థానం తీర్పును గౌరవిస్తామన్నారు. నిభందనలకు విరుద్దంగా ఉన్న వాటిని అధికారుల ఆదేశాలమేరకు తొలగించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది తదితరులు ఉన్నారు.

## శరీర ఆరోగ్యం కోసం యోగాసనాలు

పాయకరావుపేట, మే 23 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో వేసవివిజ్ఞాన శిక్షణాశిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శరీర ఆరోగ్యం పెంపొందించుకునేందుకు యోగాసనాలను స్వయంగా విద్యార్థులచే ఎ.శ్రీనివాసరాజు ఆచరింపచేసారు. సీతారామయ్య విద్యార్థులకు స్పోకెన్‌ఇంగ్లీషుపట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులకు నీతివాఖ్యాలు, పద్యాలను తెలుగు డిక్టేషన్‌కూడా అచ్యుతరావు నేర్పించారు. గ్రంధాలయ ఇంచార్జి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాలలో 30మంది విద్యార్థులు హాజరయ్యారు.

## నాగమల్లిపూవులతో శాంతిలింగానికి ప్రత్యేకపూజలు



పాయకరావుపేటరూరల్, మే 23 ప్రభాతవార్త

పాయకరావుపేట, తుని ప్రాంతప్రజలు అనునిత్యం దర్శించే కట్రోల్ కొండ శివాలయం వద్ద మంగళవారం శివలింగానికి నాగమల్లిపూవులతో ప్రత్యేకపూజలు ఆచరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు అప్పన్న సభ్యులు పర్యవేక్షణలో ఆలయఅర్చకులు వేంకటేశ్వరశర్మ శాస్త్రోక్తకంగా ఆరుద్రనక్షత్రం పురస్కరించుకుని శివకళా ్యణం జరిపారు. అలాగే కమిటీ ఆధ్వర్యంలో నేటిరోజున శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహం వద్ద పండితులు శ్రీవేంకటేశ్వరవర్మ భక్తులచే పూజలను ఆచరింపచేసారు. గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కొడుకులవెంకటేశ్వరశర్మ, గురు ఉటాభవానీ, పలువురు భక్తులు ఉన్నారు.

## లింగాలకాలనీలో కంటి వైద్యశిబిరం

పాయకరావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట లింగాలకోలనీవద్ద మంగళవార ం కంటివైద్యశిభిరం నిర్వహించారు. పట్టణ పిహెచ్‌సి వైద్యాధికారిణి పద్మప్రియ ఆధ్వర్యంలో జరిగిన ఈకంటివైద్యశిబిరంలో అప్తాల్మిక్‌అధికారి మజ్జిగణపతిరావు 55మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. వీరిలో 45మందికి కళ్ళజోళ్ళు అలాగే 8మందికి శస్త్రచికిత్సలు అవసరంగా గుర్తించారు. కంటివెలుగు శిభిరంలో శస్త్రచికిత్సలు అవసరమైన వారిని వచ్చేనెల 13వతేదీన ఆఫరేషన్లుచేసేందుకు విశాఖపట్నం ప్రాంతీయనేత్రవైద్యశాలకు తరలిస్థారని తెలిపారు. ఆరోగ్యవిస్తరణాధికారి గణేశ్వర్‌రావు, హెల్తుసూఫర్‌వైజర్ ఎంనాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పి రమ్య, ఏఎన్‌ఎం విజయకుమారి, ఆశాకార్యకర్తలు తదితరులు వైద్యశిబిరంలో సేవలు అందించినవారిలో ఉన్నారు.

## ఘనంగా 'మళ్ళ' జన్మదిన వేడుకలు



గోపాలపట్నం, మే 23, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, ఎపిఈడబ్ల్యుఐడిసి చైర్మన్ డాక్టర్ మళ్ళ విజయప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిపారు. టిటిడి ఛైర్మెన్, మూడు జిల్లాల వైకాపా ఇంఛార్జి వైవి.సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్, శాసనసభ్యుడు అవంతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే బాలరాజు, నెడ్క్యాప్ ఛైర్మెన్ కెకె.రాజు తదితరులు విజయప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మళ్ళ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను ఎప్పుడు అందుబాటులో వుంటానన్నారు. పెద్ధఎత్తున పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు పూలమాలలుతో ముంచెత్తారు.

## అప్పలనరసింహకు ఘనంగా నివాళులు

గోపాలపట్నం, మే 23, ప్రభాతవార్త



పార్లమెంట్ మాజీ సభ్యులు, వుడా మాజీ ఛైర్మెన్ దివంగత పెతకంశెట్టి అప్పలనరసింహం వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, గళ్ళ చిన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొని తమ అభిమాన నాయకుడికి నివాళులర్పించారు.

## దర్జాగా కాలువ భూమి కబ్జా - బహుళ అంతస్తుల భవనం నిర్మాణం

*నిబంధనలను వక్రమార్గంలోకి నెట్టేసారు... నయానో భయానో టౌన్‌ప్లానింగ్‌ను ప్రసన్నం చేసుకున్నారు... పక్కనే వున్న 26 అడుగుల కాలువ భూమిని కబ్జా చేసేసారు... సుమారు రెండడుగులకు కాలువని కుదించేసారు... బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించేస్తున్నారు... కాలం చెల్లిన ప్లాన్‌తో పనులు కానిచ్చేస్తున్నారు... ఇటు ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్న నిర్మాణదారుల నిర్వాకం వల్ల పరిసర ప్రాంతాలు మురుగు నీట ముంపుకు గురయ్యే దుస్థితికి దారితీస్తున్న వైనమిది...*

**- ముంపు గుప్పిట్లో ఎగువ దిగువ ప్రాంతాలు - అడుగడుగునా నిబంధనల ఉల్లంఘనలు - కిమ్మనని రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ అధికారులు**

గోపాలపట్నం, మే 23, ప్రభాతవార్త



స్థానిక నరసింహ థియేటర్ సమీప ప్రధాన రహదారిని ఆనుకుని బి.ఎ.నంబరు 1086/3650/బి/జెడ్6/జిఒఎన్/2019 తో బహుళ అంతస్తుల భవన నిర్మాణం కొనసాగుతోంది. నిబంధనలను పూర్తిగా విస్మరించిన నిర్మాణదారులు మరో అడుగు ముందుకేసి స్థలానికి ఆనుకుని వున్న కాలువ భూమిని కూడా కబ్జా చేసేసారు. సదరు కబ్జా చేసిన కాలువ భూమిలో కూడా నిర్మాణం చేపడుతుండడం గమనార్హం. దీంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వాడుక, వర్షపు నీటి ప్రవాహానికి అవరోధం ఏర్పడుతోంది.

**26 అడుగుల కాలువను 2 అడుగులకు కుదించేసారు:-**

లక్ష్మీనగర్, ఇందిరానగర్, గణేష్‌నగర్, మేధర వీధి తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాడుక, వర్షపు నీరు ఇదే కాలువ గుండా ప్రవహిస్తుంటుంది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 13/5/6సి2 లో సుమారు 40 లింకులు (26 అడుగులు) వెడల్పుతో వుండాల్సిన కాలువను సుమారుగా రెండు అడుగులకు కుదించేసి భవన నిర్మాణదారులు నిర్మాణం చేపడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు సదరు ఆక్రమిత ప్రాంతం వద్ద కాలువ ఎల్ షేపులో మలుపు తిరుగుతుంది. గోపాలపట్నం ప్రధాన రహదారి అడుగున లక్షల రూపాయలతో



నిర్మించిన వంతెన గుండా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న మురుగు నీటి ప్రవాహానికి ఈ నిర్వాకం వల్ల అంతరాయంవేర్పడుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు సైతం మురుగు నీరు బయటకు ఉప్పొంగి దిగువ ప్రాంతంలోని పిండిమిల్లు, దుకాణాలను ముంచెత్తింది.

**జివిఎంసి నిబంధనలకు తూట్లు**

జివిఎంసి నుంచి ప్లాన్ పొందడంలో కూడా నిర్మాణదారులు నిబంధనలకు తూట్లు పొడిచినట్టు స్పష్టమవుతుంది. వాస్తవానికి ప్రధాన రహదారిని ఆనుకుని స్థలం వుందని చూపించినా వీటి రెండింటికి మధ్య వాణిజ్య సముదాయాలు వుండడం గమనార్హం. మంజూరయిన ప్లాన్‌లో కాలువ నుంచి 8 మీటర్ల సెట్‌బ్యాక్‌లను వదలాల్సి వుండగా దీన్ని కూడా పూర్తిగా విస్మరించేసారు. మొత్తం మీద కాలువ, సెట్‌బ్యాక్‌లు కలుపుకుని సుమారు 50 అడుగుల మేర స్థలం విడిచిపెట్టాల్సి వున్నప్పటికి నిర్మాణదారులు అతిక్రమణకు పాల్పడ్డారని స్థానికులు విమర్శిస్తున్నారు. స్థలం రెండవ వైపు వున్న చిన్న రహదారిని 'డెడ్ ఎండ్ రోడ్డుగా' చిత్రీకరించి రోడ్డు విస్తరణ నిబంధనను తుంగలోకి తొక్కారు. వాస్తవానికి సదరు నిర్మాణ స్థలం తర్వాత కూడా వేరే స్థలాలు వుండడం గమనార్హం.



**కాలం చెల్లిన ప్లాన్‌తో నిర్మాణం**

నిర్మాణదారులు 2019 జనవరిలో ప్లాన్ ఎప్రూవల్ పొందారు. నిబంధనల ప్రకారం మూడేళ్ళు కాలపరిమితి 2023 జనవరితో ముగిసిపోయింది. అయినప్పటికి జివిఎంసికి ఎటువంటి తాజా రుసుములు చెల్లించకుండానే దర్జాగా నిర్మాణాన్ని కొనసాగించేస్తున్నారు. దీంతో జివిఎంసికి లక్షల రూపాయల ఆదాయానికి గండి పడింది. కాలువ స్థలాన్ని ఆక్రమించి ప్రధాన రహదారి గుండా ప్రవేశ మార్గాన్ని ఏర్పాటు చేసుకునేలా పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణంలో అవకతవకలకు పాల్పడడంతో పాటు కాలువను కూడా కుదించేయడంతో తమ నివాసిత ప్రాంతాలు మురుగు ముంపుకు గురయ్యే ప్రమాదముందని వారు వాపోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని, లేకుంటే జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులకు, జివిఎంసి కమీషనరుకు ఫిర్యాదు చేస్తామని చెబుతున్నారు.

**ఎమ్మార్వో వివరణ**

దీనిపై గోపాలపట్నం తహసీల్దార్ జయను వివరణ కోరగా తమ సిబ్బందితో క్షేత్ర స్థాయి పరిశీలన చేయిస్తామన్నారు. భవన నిర్మాణం విషయం తమ పరిధిలోకి రాదని చెబుతూ కాలువ కబ్జాను ఎట్టి పరిస్థితులలో క్షమించబోమని, నిర్ధారణ అయితే తగిన చర్యలు తప్పకుండా చేపడతామన్నారు.

**ప్లానింగ్ సెక్రటరీ వివరణ**

నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘనపై సదరు ప్రాంత 480 నంబరు వార్డు ప్లానింగ్ కార్యదర్శి సుమంత్‌ను వివరణ కోరగా ప్లాన్‌ను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని, వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని చెప్పారు. డిసిపి పద్మజను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె ఫోనుకు కూడా అందుబాటులో లేకపోయారు. ఈ వ్యవహారంలో జివిఎంసి అధికారులు దండిగానే సొమ్ములు దండుకున్నారన్న విమర్శలు వినవస్తున్న నేపధ్యంలో నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించని జివిఎంసి కమీషనర్ ఏ విధంగా చర్యలు చేపడతారోనన్నది వేచి చూడాలి.

## అనకాపల్లిలో ఆక్రమణలను తొలగించండి
### జివిఎంసి కమిషనర్ వర్మ

గోపాలపట్నం, మే 23, ప్రభాతవార్త



అనకాపల్లిలో ప్రధాన రహదారిని ఆనుకుని వున్న ఆక్రమణలను తొలగించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని జివిఎంసి కమీషనం సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశాలు జారీ చేసారు. మంగళవారం అనకాపల్లి జోన్ 81, 82 వార్డులలో పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికారిక బడ్డీలు, తోపుడుబండ్లను తొలగించాలని జోన్‌ల్ కమీషనరు ఎస్.వి.రమణను ఆదేశించారు. ప్రధాన రహదారిపై పారిశుధ్య పనులు కూడా సరిగ్గా చేపట్టడం లేదని, అధికారుల పర్యవేక్షణ కొరవడడం వల్లే కార్మికులు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. ఎన్టీఆర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను స్థానిక వార్డు కార్పొరేటర్ మందపాటి సునీతతో కలిసి పర్యవేక్షించిన ఆయన క్రీడల వివరాలు, క్రీడాకారులకు అందించే అల్పాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే క్యాంప్‌లో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరీక్షించారు. పర్యటనలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## 100శాతం రైతులకు రాయితీపై వేరుశెనగ చిరు సంచులు
### ఏఓ ఉమాప్రసాద్

నక్కపల్లి, మే 23 ప్రభాతవార్త




జాతీయాహారభద్రతాపథకం ద్వారా 100శాతం రైతులకు ఇచ్చిన కదిరిలేపాక్షి వేరుశెనగసంచులను వాళ్ళపొలంలో వేసుకుని వాటియొక్క ఫలితాలను తెలియచెయ్యాలని వ్యవసాయశాఖ ఏఓ ఉమాప్రసాద్ తెలియచేసారు. 50శాతం రాయితీపై పచ్చిరొట్టవిత్తనాలు కావల్సిన రైతులు దగ్గరలో ఉన్న రైతుభరోసాకేంద్రాన్ని సంప్రదించాలన్నారు. పచ్చిరొట్టవల్ల లభించే పోషకాలు జీలుగ ఎకరానికి 6-8టన్నుల ఎరువు తయారవుతుందన్నారు. దీనిద్వారా30కిలోల నత్రజని 8కిలోల భాస్వరం 25కిలోల పొటాషియం లభిస్థాయని చౌడుభూములు బాగుచేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. జనుము ఎకరానికి 4-6టన్నులు ఎరువులు తయారీ అవుతుందని దీనిద్వారా 18కిలోల నత్రజని 2.5కిలోల భాస్వరం 13కిలోల పొటాషియం భూమికి అందిస్థాయన్నారు. అంతేకాకుండా రసాయనిక ఎరువులు ఖర్చుతగ్గడంతోపాటు పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. కిసాన్ ఈకెవైసి రైతులు వెంటనే నమోదుచేయించుకోవాలని తెలియచేసారు. ఈకార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది రుషియా, గాయత్రి, రాజేష్ రైతులు పాల్గొన్నారు.

## పాస్టర్‌కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న డాక్టర్ బంగారయ్య

నక్కపల్లి, మే 23 ప్రభాతవార్త



ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాస్టర్‌కిరణ్ కుటుంభసభ్యుల విషయం తెలుసుకున్న డాక్టర్ బంగారయ్య హుటాహుటిన వెళ్ళి అత్యవసరవిభాగంలో దగ్గరుండి క్యాజువాలిటీ మెడికల్‌ఆఫీసర్‌తో మాట్లాడి తగిన టెస్టులు వెంటనే చేయించారు. అంతా ప్రమాదానికి గురై బాబు మృతిచెందిన విషయంపట్ల డాక్టర్ బంగారయ్య భాదపడ్డారు. ఎప్పటికప్పుడు ఎస్5, ఎస్3 వార్డులలో వైద్యం పొందుతున్న పాస్టర్‌కుటుంభసభ్యుల వైద్యం గురించి ఫోన్‌ద్వారా డ్యూటీలో ఉన్న డాక్టర్లను అడిగి ఆరోగ్యపరిస్థితులను తెలుసుకుని అప్పటికప్పుడు పరామర్శకు వెళ్ళి వారికి ధైర్యం చెప్పి మంచివైద్యం అందేదిశగా చర్యలు తీసుకుంటున్నారు. నేడుమళ్ళీ పరామర్శకు వెళ్ళి సీనియర్ ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ లోకనాద్‌తో మాట్లాడి అత్యవసరంగా ప్లాస్టిక్‌సర్జరీ చెయ్యాలంటే ప్లాస్టిక్‌సర్జరీ హెచ్‌ఒడితో మాట్లాడి త్వరగా సర్జరీపెట్టమని చెప్పారు. అయన వెంట సతీష్, రాజేష్, సునీల్, కృష్ణ మిగతావైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజలపై విద్యుత్ భారం 57వేల కోట్లు
### కోతలు లేని విద్యుత్ ప్రజలకు అందించాలి - మాజీ ఎమ్మెల్యే రాజు

చోడవరం, మే 23, ప్రభాతవార్త



జుప్రజలపై విద్యుత్ భారాన్ని పెంచి నడ్డి విరుస్తున్నారని అలాగే విద్యు్ కోతలతో ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చేతగాని ముఖ్యమంత్రి గద్దె దిగాలని, సైకిల్ రావాలని నినాదాలు చేస్తూ ఏపీ తూర్పుప్రాంత విదు ్యత్ సంస్థ సబ్‌స్టేషన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాన్ని నెత్తిన పెట్టి 57వేల కోట్లు దోచుకున్నారని అలాగే ఇటు ప్రజలకు రైతాంగానికి విద్యుత్ కోతలతో చాలా ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించి కోతల లేని కరెంట్ ఇవ్వాలని మా ప్రధాన డిమాండ్ అని తెలిపారు. ప్రజలు పూర్తిగా విసుకు చెందారని రానున్న రోజుల్లో వైఎస్ఆర్ ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. అనంతరం ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ జెడ్పీటీసీ మచ్చిరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకటప్పారావు, ఎంపీటీసీ రూపాదేవి చిన్న, వార్డు మెంబర్లు టీ.శ్రీనివాస్, పట్నాల సంతోష్, వ్యాచలపు అప్పలనాఉడు, ముడుసు గోవింద, బాలిబోయిన దేవుళ్లు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బొబ్బిలి ప్రసాద్, రెడ్డి శ్రీను, యుగంధర్, జోగా కొలనున్న, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు బొడ్డపాటి లక్ష్మణరావు, మాజీ వైస్ ఎంపీపీ బూతనాద నానికుమార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులకు బోధనోపకరణ సామగ్రి అందజేత

చోడవరం, మే 23, ప్రభాతవార్త



ప్రభుత్వ సదుపాయాలను పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చోడవరం మార్కెట్ యార్డు చైర్మన్ ఏడువాక సత్యారావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల చోడవరంలో జాతీయ మేదో పరవైకల్య సాధికారత సంస్థ సికింద్రాబాద్ మరియు జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష సమన్వయంతో ఏర్పాటు చేసిన మానసిక వికలాంగులకు బోధనోపకరణ సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. వైకల్యానికి ప్రధాన కారణాలు మేనరిక వివాహాలని తక్కువ వయసులో వివాహం చేసుకోవడమేనని వాటిని నివారించించినట్టయితే మెరుగైన సమాజం ఏర్పడుతుందని తెలియజేశారు. ఎంతో విలువైన ఈ బోధనోపకరణాలు వినియోగించుకోవడం వలన బుద్ధిమాంధ్యం పిల్లల్లో ఆత్మస్థైర్యానికి పెంపొందించడానికి కృషి చేయవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు. తల్లే మొదటి గురువు అని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. బోధనోపకరణ సామాగ్రి ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించాలని ఆమె కోరారు. తద్వారా వారిలో మేథాసంపత్తి పెరుగుటకు ఆస్కారం వుందన్నారు. జాతీయ మేదోపర వైకల్య సాధికార సంస్థ సికింద్రాబాద్ ప్రతినిధులు కె.సుజిత్ మాట్లాడుతూ 0-3 సంవత్సరాల గల పిల్లలకు కిట్ నెంబర్‌వన్, నాలుగు నుంచి ఆరు సంవత్సరాల వరకు కిట్ నెంబరు 2, ఏడు నుంచి 11సంవత్సరాల వారికి కిట్ నెంబర్ 3, 12 నుంఇచ 18 సంవత్సరాల గల పిల్లలకు కిట్ నెంబరు 4 అందజేయడం జరుగుతుందన్నారు. మొత్తం అనకాపల్లి జిల్లాకు 309కిట్లు మంజూరయ్యాయని వారందరికి కూడా ఈ నెల 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అందజేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క కిట్ ధర సుమారుగా పది వేలు వుంటుందన్నారు. జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బిశంకుతల మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఇటువంటి శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకొకసారి ఇటువంటి కిట్లు వారికి అందించబడుతుందన్నారు. అంతేగాకుండా సమగ్ర శిక్ష సహిత విద్యా కార్యక్రమం ద్వారా అందజేయపడుతున్న వివిధ రకాల, సదుపాయాల గురించి అలవెన్స్‌ల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం అమ్మాజీ, పాఠశాల కమిటీ చైర్మన్ కుమారి, మండల వైస్ ఎంపీపీ గంగరాజు, కుమార్ ఈశ్వరరావు, సత్యారావు, నాగేశ్వరరావు, నెల్లూరు సీఆర్పీ నుంచి శ్రీకాంత్ ప్రత్యేక ఉపాధ్యాయులు బీఏరాజు, మహాలక్ష్మీనాయుడు, దేముడుబాబు, సహిత విద్యా రీసోర్సు పర్సన్స్ కేజీహెచ్ ఆర్‌బీఎస్‌కేపీ నాయుడు, దివ్యాంగబాలలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వర ఆలయంలో శ్రీ లక్ష్మీగణపతి హోమం

చోడవరం, మే 23, ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో జ్యేష్ట శుద్ధ చవితి మంగళవారం సందర్భంగా ఉదయం 8గంటల నుంచి సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హోమం స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.


## జనన ధృవీకరణపత్రాల జారీలో జాప్యాన్ని సహించం
### కార్యదర్శులు, డిఎలపై కఠినచర్యలు- డిఎల్‌పిఓ పిఎస్‌కుమార్ హెచ్చరిక

కొయ్యూరు, మే 23, ప్రభాతవార్త



జననదవీకరణపత్రాల జారీలో ఉద్దేశ్యపూర్వక జాప్యాన్ని సహించేదిలేదని, సంభంధిత పంచాయితీకార్యదర్శులు, డిజిటల్‌అసిస్టెంట్లపై కఠినచర్యలు తప్పవని, సర్వీసునుండి తొలగించడం జరుగుతుందని డిఎల్‌పిఓ పిఎస్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయితీకార్యదర్శులుతో ప్రత్యేకసమీక్షసమావేశాన్ని నిర్వహించి ఆస్థిపన్నుమదింపు, గ్రామపంచాయితీ అభివృద్ధిప్రణాళికలుతయారీ, పౌరసేవలు, తాగునీటిసరఫరా, ముఖాధారితహాజరు, మాతాశిశుసంరక్షణ, పారిశుధ్యనిర్వహణ, స్పందననిర్వహణ తదితరఅంశాలపై సమీక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-జననదృవీకరణపత్రాల జారీవిషయంలో జిల్లాకలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేసినప్పటికీ కొంతమంది డిజిటల్‌అసిస్టెంటు, పంచాయితీకార్యదర్శులు అఫిడవిట్ల పేరిత జాప్యంచేస్తే సహించేదిలేదన్నారు. జూన్12 పాఠశాలల పునప్రారంభంనాటికి సుమారు పన్నెండువేలమంది పిల్లలకు జననదృవీకరణపత్రాలు జారీచేయాల్సి ఉందన్నారు. ఎంపిడిఓ, ఇఓపిఆర్డీలు తరచూ గ్రామసచివాలయాలను తనిఖీచేసి, సమయపాలన పాటించని, గైర్హాజరు ఉద్యోగులను గుర్తించి, వారి జీతభత్యాలను నిలిపివేయాలని, అటుపై క్రమశిక్షణచర్యలకు సిఫారసుచేయాలని సూచించారు. వ్యాధుల నివారణకై అన్నిపంచాయితీల్లో పారిశుధ్యం పరిరక్షణ అవసరమన్నారు. ఉపాధిపనులను ఎక్కువమందికి కల్పించాలని,సుస్థిరఅభివృద్ధి లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, పలువురు పంచాయితీకార్యదర్శులు పాల్గొన్నారు.

## 108 మంది అర్చకులకు పూజాసామగ్రి పంపిణీ



కొయ్యూరు, మే 23, ప్రభాతవార్త

మంగళవారం మండలంలోని కినపర్తి పంచాయితీ చుట్టుబంద గ్రామంలో 108మంది గిరిజన అర్చకులకు పూజాసామాగ్రి పంపిణీచేసారు. ఆథ్మాతికప్రచారకర్త డివిడిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ చింతపల్లి ఎఎంసిడైరెక్టర్ దుచ్చరిచిట్టిబాబు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో హిందూసాంప్రదాయాలను ప్రచారంచేయడంతోనూ, ఆథ్యాత్మికతను పెంపొందించడంలోనూ అర్చకులు ముఖ్యభూమిక పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రతీగ్రామంలో ఆథ్యాత్మికత పెంపొందించబడటంవలన యాధృచ్ఛికంగానే గ్రామాల్లో ప్రశాంతవాతావరణం చేకూరుతుందని అన్నారు.

# మండుటెండలో సాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

## అల్లూరి, అనకాపల్లి జిల్లాల పోటీలా తలపించిన పాడేరు,తామరం మ్యాచ్



కొయ్యూరు, మే 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి సంధర్భంగా మండలకేంద్రమైన శింగవరంలో సివిఎన్(చిరంజీవి,వేణు, నూకరాజు) ఆధ్వర్యంలో గతకొద్దిరోజులక్రితం ప్రారంభమైన జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంట్ మండుటెండను లెక్కచేయకుండా సాగుతుంది. అల్లూరి వర్ధంతి సంధర్భంగా అనిశెట్టిచిరంజీవి, వేణు, అంబటినూకరాజు సౌజన్యంతో ప్రారంభమైన ఈ టోర్నమెంటులో వివిధ ప్రాంతాలకు చెందిన 35టీంలు ఆడుతున్నాయి. మంగళవారం అల్లూరిజిల్లా పాడేరు, అనకాపల్లిజిల్లా తామరం టీంలమధ్య సాగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠతను రేకెత్తించింది. చివరివరకు ఏ టీం గెలుపొందుతుందో కూడా తెలియని పరిస్థితిఏర్పడి చూపరులను ఆసక్తికి గురిచేసింది. చివరికి తామరంటీం గెలుపొందింది. ప్రతిరోజూ ఎంతోమంది క్రికెట్ అభిమానులు ఈ మ్యాచ్‌లను తిలకిస్తున్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసారు.

# టెన్త్, ఇంటర్ ఉత్తీర్ణతాశాతం ఎందుకు తగ్గినట్టు

## జెడ్పీసమావేశంలో నిలదీసిన జెడ్పీటిసి వారానూకరాజు

కొయ్యూరు, మే 23, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన పదోతరగతి, ఇంటర్‌పరీక్షల ఫళితాల్లో అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఉత్తీర్ణతాశాతం గణనీయంగా తగ్గుముఖంపట్టడంపై జెడ్పీటిసి వారానూకరాజు జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశంలో నిలదీసారు. అసలు ఉత్తీర్ణతశాతం ఎందుకు తగ్గినట్టో ఉన్నతాధికారులు గుర్తించి దిద్దుబాటుచర్యలు చేపట్టాలన్నారు. లేదంటే మరికొంతమంది విద్యార్థుల భవిష్యత్ అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తంచేసారు. హౌసింగుశాఖలో పెండింగ్‌బిల్లులు మంజూరుచేయాలని కోరారు. కొత్తగా నిర్మించనున్న హౌసింగులోని ఇళ్లనిర్మాణాల ఇసుకకు రెవెన్యూశాఖ అధికారులు అనుమతులు మంజూరుచేసినప్పటికి పోలీసుశాఖ అభ్యంతరం వ్యక్తంచేయడం విడ్డూరంగా ఉందంటూ జెడ్పీటిసి నూకరాజు విస్మయం వ్యక్తంచేసారు. అయితే దీనిపై జెడ్పీచైర్మన్ జల్లిపల్లిసుభద్రతోపాటు, ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందిస్తూ తగుచర్యలు చేపడతామని హామీఇచ్చినట్టు జెడ్పీటిసి వారానూకరాజు తెలిపారు.

# విద్యుత్‌చార్జీలను, అప్రకటిత కోతలను తగ్గించాలి

## కాకరపాడు విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట టిడిపిశ్రేణుల ధర్నా



కొయ్యూరు, మే 23, ప్రభాతవార్త

అమాంతంగా పెంచిన విద్యుత్‌ఛార్జీలను, అప్రకటిత విద్యుత్‌కోతలను తగ్గించాలని కోరుతూ పార్టీరాష్ట్రనాయకత్వం ఆదేశాలమేరకు మంగళవారం మండలంలోని కాకరపాడు విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట టిడిపిశ్రేణులు ధర్నా,నిరశనప్రదర్శన కార్యక్రమాలు చేపట్టారు. విద్యుత్‌ఛార్జీలను పెంచి పేదవాడిపై పెనుభారంమోపిన రాష్ట్రప్రభుత్వం వెంటనే ఛార్జీలను తగ్గించాలంటూ, విద్యుత్‌శాఖలో జరిగిన కుంభకోణాలను వెలికితీసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ, అప్రకటిత విద్యుత్‌కోతలను తగ్గించాలంటూ పెద్దఎత్తున నినదించారు. అటుపై తమ డిమాండ్లతో కూడిన మొమోరాండాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షులు గొలిసింగిసత్యనారాయణ, ఎస్టీసెల్‌రాష్ట్రకార్యదర్శి కొర్రురామమూర్తి, టిఎన్ఎస్ఎఫ్ మండలఅధ్యక్షులు వై.వరహాలబాబు, సీనియర్‌నాయకులు లోతావీర్రాజు, సుమర్ల సాంబశివరావు, ఏలూరిరత్నం, దారకొండనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కృషితోనే కేంద్రం బకాయి నిధుల విడుదల

## జగన్ మరోసారి తనమార్క్ చూపించారు-ఎంపిపి బడుగురమేష్

కొయ్యూరు, మే23, ప్రభాతవార్త



రాష్ట్రవిభజన సమయంలో రాష్ట్రానికి రావాల్సిన రూ.10461కోట్ల రెవెన్యూలోటు బకాయినిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకకృషితోనే కేంద్రప్రభుత్వం విడుదలచేసిందని, జగన్ మరోసారి తనసత్తాచాటి, తన మార్క్ చూపించుకున్నారని కొయ్యూరు ఎంపిపి బడుగురమేష్‌బాబు కొనియాడారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ- గతంలో అధికారంలో ఉన్నపటువంటి, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నటువంటి టిడిపిచేయలేని పనిని జగన్ చేసిచూపించారన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టడంలో జగన్ సఫలీకృతులవుతున్నారన్నారు. రాష్ట్రప్రయోజనాలకోసం పలుమార్లు కేంద్రప్రభుత్వపెద్దల వద్దకు సిఎంజగన్ వెళ్లడాన్ని కూడా టిడిపి జీర్ణించుకోలేకపోతోందని, దీనిపై కూడా ప్రజలను తప్పుదోవపట్టించే కుతిలయత్నాలు చేస్తుందన్నారు. ఈ బకాయినిధుల విడుదల టిడిపికి చెంపపెట్టు వంటిదన్నారు.గతంలో బిజెపితో పొత్తుపెట్టుకున్న టిడిపి రాష్ట్రప్రయోజనాలను గాలికొదిలేసిందని అన్నారు.

# సంక్షేమ రథసారథులు గ్రామవాలంటీర్లు

## ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్

గొలుగొండ మే 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అధిస్తున్న ప్రజా సంక్షేమాన్ని ప్రజలుకు చేరవేసే రధసారదులుగా గ్రామవాలంటీర్లు పనిచేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న వాల ంటీర్లుకు వందనం కార్యక్రమం రావణాపల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని సచివాలయం వాల ంటీర్లును సన్మానించి ప్రశ ంసా పత్రాలు మందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అశయాలకు వారదులుగా వాలంటీర్లు నిలిచారని కోనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యమ్రాలను ప్రజలవద్దకు చేర్చి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా అర్హులకే సంక్షేయం చేరేలా వాలంటీర్లు కృషి చేశారన్నారు. ప్రతీ యాబై కుటుంబాల అర్ధికి స్థితిగతులు మెరుగు పడేలా పాటుపడుతున్నారని అన్నారు. ప్రభుత ్వం అధికారంలోకి వచ్చి నాల్గుఏళ్ళలో అదించి ప్రజా సంక్షేమం నేరుగా ప్రజలకే చేరిందని ఇందుకు సారదలు వాలంటర్లు అని చెప్పుకోచ్చారు. సచివాలయ పరిదిలో పనిచేస్తున్న కోమిర,రావణాపల్లి గ్రామా వాలంటీర్లు అందించిన సేవలను వివరించారు. అతక మందు నర్సీపట్నం ఎమ్మెల్యేగా పెట్ల ఉమాశంకరగణేష్ నాల్గు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బ ంగా మండల నాయుకులు మెమెంటో అందజేసి సాలువాలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సిపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,ఎంపిపి గజ్జలపు మణికుమారి,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,వైసిపి ఎస్‌సి విభాగ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత,పిఏసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు,సచివాలయాల కన్వినర్ కోరుప్రోలు ఫణిశాంతారాం,ప్రదాన కార్యదర్సి పత్తి రమణ,ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ,ఎంపిడిఓ ఎస్ దేవిడ్‌రాజు, కార్యదర్సి అప్పారావు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, అల్లు రాజు,కోల్లు అప్పలనాయుడు, ముఖ్యనాయుకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# లింగంపేటలో జనంకోసం జనసేన

గొలుగొండ మే 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తు చేపట్టిన జనంకోసం జనసేన కార్యక్రమం లింగంపేట పంచాయితీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియెజకవర్గ కన్వినర్ రాజాన సూర్యచంద్ర మాట్లాడుతూ గడచిన నాల్గు సంవత్సరాల్లో ఒక్క అభివృద్ధి పనైనా చేపట్టారని ప్రశ్నించారు. గ్రామాలు అధ్యానంగా మారాయని, విధికాల్వలు మురికి కూపాలుగా మారాయని అన్నారు. అరిల్లో రోడ్డు నాల్గు సంవత్సరాలుగా పూర్తి చేస్తామని గాలికబురులు చెబుతూ వస్తున్నారని ఏద్దేవా చేశారు. వారం రోజులు క్రితం అట్టహసంగా సర్వే జరుగుతున్నట్లు అర్భాటం చేసారని పనులు ఏక్కడ ప్రారంభించారో ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్ చూపాలన్నారు. గోప్పలు చేబుతూ అప్పులు చేస్తు బటన్ నోక్కే పనులు అత్ప ఈ ప్రభుత్వం చేసింది లేదన్నారు. గ్రామాల్లోకి రండి ప్రజలు మనసులో మాటలను వినండి అంటూ సూటి ప్రశ్నవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండెం దొరబాబు, సీనియర్ నాయుకులు రేగబల్ల సాంభశివ,అద్దేపల్లి గణేష్,వాసం వెంటేష్, సలాదుల ప్రసాద్, నారాయణరావు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఉద్యోగులు ఆత్మపరిశీలన చేసుకోవాలి

## జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు

గొలుగొండ మే 23, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం అదునికరించి ఉత్తమ విధ్యను అందించేందకు కృషిచేస్తుంటే ఉధ్యోగులు మాత్రం ఇంకా ప్రవేటు పాఠశాలవైపు చూస్తున్నారని జెడ్పిటీసి గిరిబాబు అన్నారు. ఉద్యోగులు అత్మపరిశీలిన చేసుకోని అక్షలు జీతాలు తీసుకోని వృత్తి దర్మంకు అన్యాయం చేయడం తగదని అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలు కార్పొరేట్‌కు ధీటుగా అదునీకరించ బడ్డాయని అన్నారు. అయినప్పటికి విధ్యార్దులను అకర్షించడంతో ఉపాధ్యాయులు విఫలం చెందడం వారి విజ్ఞప్తికే వదిలేద్ధాం అన్నారు. నాడు నేడు పనులకు రెవెన్యూ అటంకాలు ఉన్నప్పటికి వాటిని పూర్తిచేసి పనులు ముందుకు సాగేలా చూడాని కోరారు. చీడిగుమ్మల పిహెచ్‌సికి ఇద్దరు డాక్టర్లును నియమించి 104 అందుబాటులోకి తెచ్చినందకు వైధ్య అరోగ్యశాఖకు ధన్యవాదం తెలిపారు. రాబోవు ఎపడమిక్ సీజన్ నాటికి రోగులకు పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సమావేం అధికారులను కోరారు. ఉపాధి పనులు ద్వారా పంటకాల్వలు పూర్తిచేయాని,రోడ్లుకు ఇరువైపులా మెక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలన్నారు. అరిల్లోవ రోడ్డు పనులు త్వరా ప్రార ంబించాలని,ఎమ్మెల్యే గణేష్ నాల్గు సంవత్సరాలు కృషిచేసి అనుమతుల తీసుకోని వచ్చారని సమావేశం తెలిపారు. పనులు ప్రారంభించి మండల ప్రజల అకాంక్షను నెరవేర్చాలని జెడ్పి సమావేశంలో కోరినట్లు చెప్పారు.

# రెండు మండలాలను కలిపే బిటి రహదారిలో అసంపూర్తిగా...

## (మూడు శాఖల అధికారులు ఈరోడ్డు తమశాఖలకు చెందినది కాదని వెల్లడి)

రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం నుండి అడ్డతీగల మండల డి.భీమవరం వరకూ 15.300 కి.మీ. బి.టి. రహదారిని 2016సం.లో ఉపాధిహామీ పథకంలో రూ.6కోట్లు నిధులుతో ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు పర్యవేక్షణలో టెండరు ద్వారా చేయడం జరిగింది. ఇదే రహదారి మధ్యలో గొబ్బిలమడుగు కొండపై 1100 మీటర్లు రహదారి ఏటవాలుగా ఉండటంతో అసంపూర్తిగా వదిలివేసారు. ఈరహదారి అడ్డతీగల మండలకేంద్రానికి తక్కువ దూరంలో చేరుకోవడానికి ఉపయోగకరమని గిరిజనులు అంటున్నారు. అసంపూర్తిగా వదిలివేసిన రహదారిపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లాకలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారుల వారికి అర్జీలను ఇచ్చినట్లు గడుఓకుర్తి పంచాయతీ సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. ఈరహదారిపై తమశాఖలకు చెందినది కాదని ఆర్‌అండ్‌బి, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్‌శాఖ, పంచాయతీరాజ్ ప్రాజెక్టు విభాగం అధికారులు అంటున్నారని సర్పంచ్ చంద్రుడు వెల్లడించారు. 1,100 మీటర్లు సిసి రోడ్డు, డ్రెయిన్లతో వేయడానికి రూ.1కోటి అంచనా వ్యయంతో ఎస్టిమేట్లను వేసామని ట్రైబుల్ వెల్ఫేర్ ఇఇ డేవిడ్‌రాజు ప్రభాతవార్తకు తెలిపారు. స్పందనలో ఇచ్చిన అర్జీపై మంగళవారం ఆర్‌అండ్‌బి అధికారులు దోనెలపాలెంలో తనను కలిసి రోడ్డును పరిశీలించారని, తమశాఖకు చెందిన రోడ్డు కాదని అన్నట్లు సర్పంచ్ అన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నసంతర్పణ



పాయకరావుపేట, మే 23 ప్రభాతవార్త

శ్రీవీరాంజనేయ రిక్షాపుల్లర్సు యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో పాయకరావుపేట చిత్రమందిర్ దిఏటర్ ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆంజనేయ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అన్నసంతర్ప కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంజూరిసత్యనారాయణ తన భార్య వెంకటలక్ష్మి పరమపదించడంతో ఆమె జ్ఞాపకార్ధంగా ప్రతిఏటా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈఏడాదికూడా ఆంజనేయస్వామి జయంతిని పురస్కరించుకుని శ్రీవీరాంజనేయ రిక్షాపుల్లర్సు యువజనసేవాసంఘం ఆధ్వర్యంలో అంజూరిసత్యనారాయణ తనభార్య వెంకటలక్ష్మి జ్ఞాపకార్ధంగా అన్నసంతర్పణ కార్యక్రమం జరిపారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు తుమ్మలపల్లిలక్ష్మణరావు, సలికేగోవిందరావు, కాపారపుసత్యనారాయణ, ద్రాక్షారపుదేవుడు, ఎంనాగరాజు, తుమ్మలపల్లిసూరిబాబు, ఆరుగులఅప్పారావు, పిల్లికృష్ణ, ఎస్ముత్యాలరావు, తుమ్మలపల్లిశివాజీ తదితరులు ఉన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలకు టీడీపీ నాయకుల నిరసన

గాజువాక, మే23, ప్రభాతవార్త.



మల్కాపురం ఏపీఈపీడీసీఎల్ ప్రాంతీయ సబ్‌స్టేషన్ నందు టీడీపీ జిల్లా నాయకులు పొలిమేర సీతారాం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు కలిసి పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా పెద్ద ఎత్తున విద్యుత చార్జ్ లు తగ్గించాలని ధర్నా చేపట్టి నిరస తెలియజేశారు. ఈ ధర్నాలో సైకో పోవాలి సైకిల్ రావాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో జోజిబాబు, కాకి పోలిరెడ్డి,

# మూడు గుళ్ల అమ్మవార్ల ఆలయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానపత్రిక



గాజువాక, మే23, ప్రభాతవార్త.

శ్రీశ్రీశ్రీ కుంచాలమ్మ, దుర్గాలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల పున: స్థిర ప్రతిష్ఠా మహోత్సవం ఈనెల 31వ తేదీ బుధవారం తుంగ్లాంలో జరగనుంది. ఇందుకు సంభందించిన ఆహ్వానపత్రికను 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి గ్రామ పెద్దలతో మంగళవారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.

# హైస్కూల్‌లో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు

గాజువాక, మే23, ప్రభాతవార్త.



జీవీఎంసీ 67వ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జీవీఎంసీ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. మాక్సింగ్, క్రికెట్, కబడీ వంటి ఆటలను నేర్పించి వారికి కావల్సిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, నాయకులు పల్లా పెంటారావు, ప్రసాదుల శంకర్‌రావు, కోటి, రమణ, ప్రసాదుల అప్పలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ ఉరుకూటి చందు



గాజువాక, మే23, ప్రభాతవార్త.

గాజువాక 70వ వార్డు చట్టివానిపాలెం ప్రభుత్వ పాఠశాల మైదానంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిబిరాన్ని వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు ప్రారంభించారు. దీనిలో భాంగా పిల్లలకు కిక్ బాక్సింగ్, క్రికెట్ మొదలైన క్రీడల్లో శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ ఇస్తూ ప్రతీ రోజు అల్పాహారాన్ని ఇవ్వనున్నామన్నారు. కార్యక్రమంలో ఏస్ఎస్ రామారావు, ఏఈ సౌజన్య, చట్టి అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ వంశీరెడ్డి

గాజువాక, మే23, ప్రభాతవార్త.



జీవీఎంసీ 74వ వార్డు పరిధి మార్వెల్ స్కూల్ ప్రాంగణంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈనెల 22నుండి జూన్ 4వ తేదీ వరుకు జరిగే ఈ సమ్మర్ కార్యంప్‌ను 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని జోన్-6 కమిషనర్ పి.సింహాచలంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్దులు టీవీలు, సెల్‌ఫోన్‌లు, వీడియో గేమ్‌లపై అధికంగా దృష్టిపెట్టడం వల్ల వారికి కంటి సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు తలేత్తడం వంటివి జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్దుల భవిష్యత్తు పై ప్రత్యేక దృష్టి పెట్టి వారి కోసం ఇటువంటి సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఇ ఎస్ వెంకటరావు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, రమేష్‌కుమార్, మధు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి బూడిని కలిసిన లంకవానిపాలెం గ్రామ ప్రజలు

## -పలు సమస్యలను బూడికి తెలియపరచుకున్న గ్రామ ప్రజలు -బూడి హామీతో ఆనందం వ్యక్తం చేసిన ప్రజలు

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త



లంకవానిపాలెం గ్రామ ప్రజలు సర్పంచ్ దొరబాబు సోమవారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి స్వగ్రామమైన తారవ గ్రామలో దొరబాబుతో సహా సుమారు 200 మంది మహిళలు గ్రామ పెద్దలు ప్రజలందరూ కలిసి ఇటీవల కొంతమంది దేవదాయ శాఖ భూములపై చేసిన ఫిర్యాదుల వలన అధికారుల నుంచి వస్తున్న ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పిలుపు మేరకు దేవాదాయ వాఖ అధికారి ఈవో శ్రీనివాసరావు హాజరయ్యారు. అధికారులను వివరాలు అడిగితెలుసుకున్న బూడి ముత్యాలనాయుడు జిల్లా కలె క్టర్‌ను పర్యవేక్షించి గ్రామంలో సమస్యలు లేకుండా చేస్తానని హామీ ఇవ్వడంతో ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర ంగా బూడి ముతా ్యలనాయుడుకు మహిళలు గ్రామపెద్దలు సన్మానం చేశారు. అదేవిధంగా కె కోటపాడు జెడి ్పటీసీ అనురాధను కలిసి సమస్యని చెప్పుకోవడంతో బూడి ముత్యాలనాయుడు హామీ ఇచ్చారంటే సమస్య తీరిపోయినట్టేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ దొరబాబు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సమస్యలు బూడి ముత్యాల నాయుడు వలన తీరాయని గుర్తు చేశారు. అతిపెద్ద సమస్య అయినా మన గ్రామం దేవదాయ శాఖ భూములు, ఇల్లు విషయంలో ఆయన హామీ ఇచ్చారంటే సమస్య తీరిపోయినట్టేనని దొరబాబు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ గెలిచి 4 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో సంబరాలు

## - టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ ఆఫీసులో మంగళవారం జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచి 4 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఘన విజయం సాధించింది ఇదే మాదిరిగా 2024లో కూడ ఇటువంటి ఘన విజయాన్ని వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పౌరుడు కి అందేలా చూడాలని కోరారు. అర్హత వున్న ప్రతీ వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి వైసీపీ కార్యకర్త నాయకులు సైనికునిలా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, సమన్వయకర్త కె కె రాజు, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఫ్లోర్ లీడర బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం

గాజువాక, మే23, ప్రభాతవార్త.



జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పైడిమాంభ అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. వేకువ జాము నుండి అమ్మవారికి అభిషేకాలు, భజన, కోలాటం మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. అమ్మవారిని డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, పల్లా పెంటారావు దంపతులు, 68వ వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన కొణతాల సుధ



గాజువాక, మే23, ప్రభాతవార్త.

జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, పశ్చిమనియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ సూచనల మేరకు 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ జీవీఎంసీ హైస్కూల్ ప్రకాశ్‌నగర్, మల్కాపురం, మరిడిమాంభ కళ్యాణమండపం ప్రాంగణం నందు సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. కిక్ బాక్సింగ్, కరాటే వంటివి శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో దాడి సత్యనారాయణ, సీహెచ్ నూకరాజు, బోన అప్పలరెడ్డి, సోను, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు

గాజువాక, మే23, ప్రభాతవార్త.



జాతీయ రహదారి పాత గాజువాక కూడలి వద్ద గల 400బస్టాప్ పరిసర ప్రాంతంలో ఉన్న ఆటోడ్రైవర్లకు ఆటోస్టాండ్ యూనియన్ నాయకులకు రహదారి భద్రత ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల పై అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా ముఖ్యంగా పాత గాజువాక జంక్షన్ వద్ద ఎదురవుతున్న ట్రాఫిక్ సంభందిత సమస్యల గురించి వారికి తెలపడం జరిగింది. కార్యక్రమంలో గాజువాక ట్రాఫిక్ సీఐ ఆర్.సత్యనారాయణరెడ్డి, గాజువాక క్రైం సీఐ సూర్యనారాయణ, లా అండ్ ఆర్డర్ విభాగం సీఐ ఎల్ భాస్కర్‌రావు పాల్గొన్నారు.

# 2022-23 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ ప్రగతి నివేదిక



విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

2022-2023 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు అథారిటి 73.73 మిలియన్ టన్నుల సరుకు రావాణిచేసి నూతన చరిత్ర సృష్టించింది. తూర్పు తీరంలో రెండోస్థానంలో నిలిచింది. 7 శాతం వృద్ధిని సాధించడంతోపాటు విశాఖపట్నం పోర్టుచరిత్రలో అత్యధిక సరుకు రవాణా రికార్డును నెలకొల్పింది. ఈ ఏడాది సరుకు రవాణాలో స్టీమ్‌కోల్, క్రూడ్ ఆయిల్, కుకింగ్‌కోల్, క్రూడ్‌ఆయిల్, కుకింగ్‌కోల్, ఎరువులు వంటి సరుకు రవాణాలో వృదిధని నమోదు చేసింది.

### -ట్రాఫిక్ విభాగం యొక్క రికార్డు పనితీరు

ఫిబ్రవరి 25, 2022ను ఈస్ట్‌క్యూ 6బెర్త్‌లో ఎంవి దిస్ని కెనౌక నుంచి రికార్డుస్థాయిలో 20050 టన్నుల క్రోమ్‌ఓర్‌ను పోర్టులో దించింది. సెప్టెంబర్ 25,2022న వెస్ట్‌క్యూ1 బెర్త్‌లో ఫెర్రో మాంగనీస్‌స్లాగ్‌ను ఎంవి ఎస్‌జి స్టార్‌నౌక నుంచి పోర్టులోదించారు.సెప్టెంబర్25,2022న వెస్ట్ క్యూ7 బెర్త్ నుంచి హైకార్బన్ ఫెర్రో మాంగనీస్‌ను ఎంవి ఆలమ్‌సయాంగ్‌నౌకలోకి ఎక్కించారు. అక్టోబర్ 17, 20022న వెస్ట్‌క్యూ1 బెర్త్‌లో 29500 టన్నుల ఐరన్ ఓ (పిల్లెట్స్)ను ఎంవి విశ్వతేజ నౌకలోకి ఎక్కించారు.డిసెంబర్ 1,2022న వెస్ట్‌క్యూ 3బెర్త్‌లో 23030టనునల ఫ్లైయాష్‌ను ఎంవి కింగ్‌ఫిషర్ నౌకలోకి ఎక్కించారు. మార్చి10 2023న ఈస్ట్ క్యూ 6బెర్త్ నుంచి 8864 టన్నుల స్టీల్ బ్లూమ్‌సను ఎంవి ఎంఎక్స్ డిక్సియామెన్ నౌకలోకి ఎక్కించారు. ఏప్రిల్ 26,2023 వెస్ట్ క్యూ 2 బెర్త్‌లో 44374 టన్నుల ఐరన్ ఓర్‌ను ఎంవి జలకృతరు నౌకలోకి ఎక్కించారు. ఏప్రిల్ 29,2023 న ఈస్ట్ క్యూ1 బెర్త్‌లో 36,177 టన్నుల పెట్రోలియం కోక్‌ను ఎంవి అన్‌దాంగ్ నౌకనుంచి దించారు. అక్టోబర్ 2 నుంచి 31 అక్టోబర్ 2022 వకుస్వచ్ఛభారత్ 2.0ను విశాఖపట్నం పోర్టులో సమర్థవంతంగా నిర్వహజంచారు. ఇందులోభాగంగా పార్లమెంట్ సభ్యుల సూచనలు,రాష్ట్రప్రభుత్వ, మంత్రిత్వశాఖ అంతర్గత సంప్రదింపులు,పార్లమెంట్ హామీలు, , ప్రజా ఫిర్యాదులు,పని ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పాతరికార్డులను తొలగించడం వంటి పనులను పూర్తిచేసారు. డాక్ ఏరియా, శాలిగ్రామపురం, ఫిషింగ్‌హార్బర్, ఓఆర్ఎస్, రైల్వే అవుట్‌డోర్‌విభాగం, అగ్నిమాపక విభాగం , కార్యనిర్వాహక భవనంలోపల బయట ప్రత్యేకంగా పరిశుభ్రతాకార్యక్రమాలను నిర్వహించారు. ఎంఎం విభాగం, సిఐఎస్ఎఫ్‌లలో పాతఫైల్స్‌ను తొలగించడం స్క్రాప్‌ను తొలగించడంతోపాటు వాటిని డిఎల్బిఇ భవనం నుంచి కార్యనిర్వాహక భవనం , అంబేడ్కర్ భవనాలను మార్చడం జరిగింది.

### 'స్వచ్ఛ సాగర్ సురక్షా సాగర్'

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛ సాగర్ సురక్షా సాగర్‌క్లీన్‌కోస్ట్ సీ కార్యక్రమాన్ని ఆగస్టు 4 నుంచి 17 సెప్టెంబర్ 2022 వరకు పోర్టులో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 73.55 టన్నుల ప్లాస్టిక్ చెత్తను, 159.70 టన్నుల ఇతరచెత్తను తొలగించారు. 250కోట్ల రూపాయలతో డ్రైబల్క్ కార్గో హ్యాండ్లీ చేసే విధంగా వెస్ట్ క్యూ6 బెర్త్ పునర్నిర్మాణం 250కోట్ల రూపాలయతో అన్ని రకాల సరుకు నిర్వహణకు అనుకూలంగా ఈస్ట్‌క్యూ 6 బెర్త్ యా ంత్రీకరణ పనులు, 36కోట్ల రూపాయలతో 20 ఎకరాల్లో ట్రక్ పార్కింగ్ టెర్మినల్ అభివృద్ధి,కాలుష్య నివారణతో పాటు కార్గో సమర్థవంతమైన నిర్వహణకోసం రైల్వే విద్యుద్దీకరణ పనులు, కార్గోను త్వరతితగతిన దింపేందుకు ,సరుకురవాణాను భారీస్థాయిలో నిర్వహించేందుకు వీలుగా ఈక్యూ వెస్ట్ క్యూ బెర్త్‌లలో భారీక్రేన్‌ల నిర్మాణం

### ఘనతలు:

అన్నిరకాల సరుకులను నిర్వహించడంతోపాటు ఏడాదికి 136.39 టను ్నల నిర్వహణ సామర్థ్యం కలిగి ఉండటం, 845 మీటర్లపొడవుతో పాటుతూర్పు తీరంలోనే అత్యంత లోతైన కంటైనర్ టెర్మినల్, వెస్ట్‌క్యూ1లో250.50 మీట్లపొడవు 43 మీట్ల వెడల్పు కలిగిన మొదటి బేబీ కేప్ వెసల్ ఎంవి జిసిఎల్‌సబర్మతి బెర్తింగ్, విశాఖపట్నంను ప్రపంచ పర్యాటక పటంలో నిలిపే క్రూయిజ్ టెర్మినల్ త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం.2500 మంది పర్యాటకులు ఉండే క్రూయిజ్ వెస్‌ను ఈ బెర్త్‌లో ఆపరేట్ చేయవచ్చు.

# రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి జగన్ రెడ్డి విధానాలే కారణం

## టీడీపీ అధికారంలోకి రాగానే విద్యుత్ కోతలు నివారిస్తాం -విద్యుత్ ధరలు తగ్గాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిందే ప్రగడ నాగేశ్వరరావు

యలమంచిలి, మే 23, ప్రభాతవార్త



యలమంచిలి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు పెరిగిన విద్యుత్ కోతలను నివారించాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక విద్యుత్ సబ్టేషన్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ర్యాలీగా నిరసన తెలియజేస్తూ కరెంట్ సబ్ స్టేషన్‌కి చేరుకుని అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూలి రంగనాయకులు, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొలకలూరి విజయబాబు, జిల్లా కార్యదర్శి రాజానసూరి నాగేశ్వరరావు, యలమంచిలి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణ బాబు, యలమంచిలి మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, టిఎన్టిఈసి ప్రధాని కార్యదర్శి పోనమల్ల కొండబాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, దాడిశెట్టి పైడియ్య, కరణం రవి, గుర్రాల రాము, ఐటీడీపి పెయ్యాల రామకృష్ణ, పెద్ద ఎత్తున టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయాలి : ప్రగడ

యలమంచిలి, మే 23, ప్రభాతవార్త



ఈనెల 27 28 తేదీల్లో రాజమండ్రి దగ్గర నిర్వహిస్తున్న మహానాడు ను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పప్పలు చలపతిరావు కోరారు. యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ 27, 28 తేదీల్లో జరిగే మహానాడును విజయవంతం చేయాలని నియోజకవర్గ నుండి 2000 మంది పైగా ఈ కార్యక్రమానికి బయలుదేరుతున్నారని అన్నారు. నియోజవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలపై మహానాడులో చర్చిస్తారని తెలియజేశారు. తద్వారా రానున్న రోజుల్లో జరిగే కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో అందరూ సిద్ధం కావాలని కోరారు. 27న జరిగే మహానాడు మొదటి రోజు ప్రజాప్రతినిధుల సభ నిర్వహిస్తారని ఈ సభకు సుమారు నియోజవర్గం నుండి 70 మంది ప్రజాప్రతినిధులు పాల్గొంటారని 28న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తారని ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొంటారని ఈ కార్యక్రమానికి సుమారు 15 వరకు బస్సులను ఏర్పాటు చేసామని ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఇది ఎన్నికల కాలమని అందరూ సిద్ధంగా ఉండాలని ఉండాలని పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని కార్యకర్తలు నాయకులను కోరారు. మహానాడును పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా వేమాంబిక అమ్మవారి పండుగ మహోత్సవం

యలమంచిలి, మే 23, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో మంగళవారం వేమాంబిక అమ్మవారి పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ మున్సిపల్ చైర్మన్ పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోదుపు గోవింద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా పెద్దపల్లి గ్రామంలో వేమాంబిక అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహి స్తూ ఉంటారు. పెద్ద గోలపాలెం, చిన్న గొల్లలపాలెం మంత్రి పాలెం, చుట్టు పక్క ప్రాంతాల నుండి భారీగా భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పెద్దపల్లి గ్రామంలో అమ్మవారి గుడి వద్ద ప్రత్యేక విద్యుత్తుల అలంకారంతో తీర్చిదిద్దారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి సిఐ గఫూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు గుప్త, పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దొర, పట్టణ ఎస్సై పాపి నాయుడు రూరల్ ఎస్సై సన్నీ బాబు, దాసరి కుమార్ దాసరి గణేష్ రమణ కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, గంధం శివ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**వేమాంబికను దర్శించుకున్న తెదేపా నియోజకవర్గ ఇన్-చార్జ్ ప్రగడ**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో వేమాంబిక అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, ఏ వెంకట్రావు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి సుందర విజయకుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొద్దపు శ్రీను ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన సంబంధించిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

చోడవరం, మే 23, ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం మేడివాడ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని గడపగడపకు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలను అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల కార్యక్రమాలను ప్రజల మండల పరిధిలో పాలు పంచుకుంటున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తికి రానున్న రోజుల్లో అండగా నిలిచి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన అత్యవసర పనులు చేపట్టేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి బూబు కంచిపాటి జగన్నాధరావు పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీగణపతి హోమం

చోడవరం, మే 23, ప్రభాతవార్త



జ్యేష్ట శుద్ధ చవితి సందర్భంగా చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో మంగళవారం నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి హోమం ఘనంగా జరిగింది. ఉదయం 8గం.ల నుంచి సామూహిక శ్రీ లక్ష్మీగణపతి హోమం స్వామి వారికి పంచామృతాభిషేకం వంటి కార్యక్రమాలను ఆలయ ప్రధాన విక్కుడు కొండముది చలపతి ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ హోమాన్ని నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని హోమాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గడప గడపకు సంక్షేమ బావుటా : డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

మాడుగుల, మే 23, ప్రభాతవార్త



జగనన్న పాలనలో గడిచిన నాలుగేళ్ల కాలంలో గడపగడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాడుగుల నియోజక వర్గ పరిధిలో గల చీడికాడ మండలం లోని దిబ్బపాలెం గ్రామంలో జరిగిన గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిబ్బపాలెం గ్రామంలో జగనన్న ఇళ్ల నిర్మాణంలో భాగంగా గ్రామంలో 39 మంది లబ్ధిదారులకు సొంత గృహాలు మంజూరు చేశామని, వీటిలో నిర్మాణం పూర్తయిన 11 ఇళ్లకు ఉచితంగా కరెంట్ మీటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. మనబడి నాడు నేడులో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో రూ.26.30 లక్షలతో చేపట్టిన ఆధునీకరణ పనుల శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అలాగే జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కులాయి ద్వారా త్రాగునీరు అందించేందుకు రూ.96 లక్షలను మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. అద్దె గృహాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన మంత్రి, నూతన అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. అంగవైకల్యం, మానసిక వికలాంగులను అక్కున చేర్చుకుని ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి, విద్యుత్, డ్రైనేజ్, సిసి రోడ్లకు మరమ్మతులకు కావలసిన రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పైడితల్లమ్మ గుడికి రాయిపరెడ్డి విరాళం

మాడుగుల, మే 23, ప్రభాతవార్త



మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి మాడుగుల నియోజక వర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ రూ.5,116 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని మంగళవారం ఆలయ కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో అందజేయగా వారు కృష్ణుని అభినందించారు. వారి కుటుంబానికి శ్రీ పైడితల్లమ్మ అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్లి సురేష్, గ్రామ సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి, మాజీ సర్పంచ్‌లు, కోరుకొండ సూరిప్పారావు, పెంటకోట రాము, పాల సొసైటీ అధ్యక్షుడు మడగల వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షుడు కోరుకొండ రామనాయుడు, కోరుకొండ శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ వేపాడ రాజు, వ్యాపాడ రామారావు, వేపాడ శ్రీను, మెలిపాక పైడిరాజు, పడాల శ్రీనివాసరావు, కవులూరి శివ, బంటు నాగరాజు, మైచర్ల జగన్నాధరావు, బత్తుల అనిల్, యూత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీతయ్యపేటలో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ

చోడవరం, మే 23, ప్రభాతవార్త



బచ్చయ్యపేట మండల సీతయ్య పేట గ్రామంలో మంగళవారం పర్యావరణ, పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. సామాజిక అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లైఫ్ స్టైల్‌లో, విద్యుత్ వినియోగం తగ్గించాలని, నీటి వినియోగం అవసరాలకు మేర చేయాలనీ, ఇంకుడు గుంతలు, వర్షపు నీరు నిల్వ చేసుకొని ఇంకే విధంగా గుంతలు తవ్వు కోవాలని, తడి, పొడి చెత్త వేరుగా నిల్వ చేసుకొవాలని విజ్ఞప్తి చేశారు. తడి చెత్తవలన డెంగ్యూ,మలేరియా, వ్యాప్తి చెందుతాయని, డ్రైనేజీ లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్లాస్టిక్ కవర్లు వాడకం తగించాలని కోరారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతమంటూ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సామాజిక అటవీ శాఖ చోడవరం రేంజ్ అధికారి బి.గౌరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో రావికమతం ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఓఎస్ ఎన్ మూర్తి, చోడవరం సామాజిక అటవీ శాఖ అధికారి జె రమన, తురకల పూడి వానసేవక్ వి.అర్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి బి.గౌరేష్ మాట్లాడుతూ విరివిగా మొక్కలు పెంచాలని తురకలపూడి, రావికమతం, మట్టావాణిపాలెం, దిబ్బడి, ఎల్‌బిపి అగ్రహారం, కొత్తకోట, నర్సరీలలో 2 నుండి 5మొక్కలు ఉచితంగా ఇస్తామని, ఎక్కువ అవసరం అయితే భూమి పాస్ బుక్ తీసికొని రావాలని చెప్పారు.

# విద్యుత్ చార్జీల బాదుడు

## కరెంట్ కోతలు.. జగన్ రెడ్డి దోపిడీ

మాడుగుల, మే 23, ప్రభాతవార్త



జగన్ రెడ్డి లూటి, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్లు విద్యుత్ భారం మోపరని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవి రెడ్డి రామానాయుడు మండిపడ్డారు. మంగళవారం మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల దేవరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద 60 వేలు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కి 1:30 లక్షలకు ఎందుకు కొంటున్నారనీ ప్రశ్నించారు. 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంపుతో వినియోగ దారులపై పడిన భారం 17,093 కోట్ల భారాన్ని సామాన్య ప్రజలపై మోపడం సరికాదన్నారు. ఈ జగన్ రెడ్డి పాలనలో ప్రతీ ఒక్క చార్జీలు పెరిగిపోయాయి. రేపు రాబోయే రోజుల్లో ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం పోతుంది. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి పేద ప్రజల కష్టాలు తిరుతాయన్నారు. మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు చీటిమిరెడ్డి సూర్యనారాయణ కార్యదర్శి శరకనా సూర్యనారాయణ చీడికాడ మండల అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, దేవరాపల్లి మహేశ్వరానాయుడు, సర్పంచ్లు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డు మెంబెర్స్, యువ నాయకులు, కార్యకర్తలు, 27గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మోదమ్మకు సారె సమర్పణ

మాడుగుల, మే 23, ప్రభాతవార్త



మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వలె ఈ యాడాది కూడా శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి సారే సమర్పించడం జరిగింది. గ్రామంలో గల వాసవి వనితలందరూ వివిధ రకాల పిండివంటలు పళ్ళు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. తొలిత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ఈ పిండివంటలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం పట్టు వద్దకు చేరుకొని ఈ సారే అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పల అప్పలరాజు, సభ్యులు బిహెచ్ పైడినాయుడు, శ్రీనివాసరావు,కే నానాజీ, వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులు పాలకుర్తి సర్వారావు, పుట్ట మాధవి, ఇరు క్లబ్బుల ప్రతినిధులు పీగిరి, పి బలరాం, ఏ భాస్కర్, పీ పద్మ, ఈ స్వాతి,జై సాయి, పి నానాజీ, ఎస్ నారాయణరావు, జై శ్రీనివాసు, పార్వతీశం, పుట్టా మోహన్రావు, దంగేటి వాసు, పి నారాయణమూర్తి, త్రినాధ సతీష్, పి క్రాంతి, ఎస్ రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 24న పెద్దిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మే 23, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు 24న మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న కారణంగా విద్యుత్ సరఫరా ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1వరకు పెద్దిపాలెం, పొడుగుపాలెం, చందక, గొట్టిపల్లి, జి.కుసులువాడ, ఏ.గొల్లాలపాలెం, జగన్నథపురం, వెంకటాపురం, బీ.పీ.కల్లలు, పల్లిపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆనందపురం ఏపీఈపీడీసీఎల్ ఏఈఈ ఎ.సురేష్ కుమార్ తెలిపారు.

# సైకో జగన్ పోవాలి... చంద్రబాబు రావాలి

పీఎం పాలెం, మే 23, ప్రభాతవార్త



23న టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భీమిలి టీడీపీ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు నాయకత్వంలో వారి ఆధ్వర్యంలో మధురవాడ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎదురుగా 5,6,7వ వార్డ్స్ టీడీపీ నాయకులు అందరూ సంయుక్తంగా కరెంట్ రేట్లు తగ్గించాలని, 57 కోట్ల అవినీతి బట్టబయలు చేయాలని, కరెంట్ కోతలు ఎత్తివేయాలని, కరెంట్ కష్టాలకు కారణమైన సైకో జగన్ పోవాలని, పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు రావాలని, సైకో పోవాలని సైకిల్ రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బీసీ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆనందబాబు గొల్లంగి, విశాఖ పార్లమెంట్ యూత్ ఉపాధ్యక్షులు గరే గురునాథ్, నియోజక మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, విశాఖ జిల్లా కార్యదర్శి నాగోతి సూర్య ప్రకాష్, 7వ వార్డ్ కార్యదర్శి కానూరి అచ్చుతరావు, బూత్ ఇన్‌చార్జి పిల్లా రాము, పాతిన పొట్టి అప్పారావు, 6వ వార్డ్ మహిళ అధ్యక్షురాలు పెంటకోట బబ్బేలు, 7వ వార్డ్ మహిళ అధ్యక్షురాలు లోడగల భవాని, సుంకర రాజు, జెపి రాజు, ఆర్.సురేష్, గుడేల భాస్కర్, ఎం.కుమార్, పిల్లా రాకేష్, పిల్లాశ్రీనులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులారా! ప్రశ్నించేవారిపై దాడులు, హత్యా రాజకీయాలు మానుకోండి

వి.ఆర్.పురం, మే 23, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులారా! ప్రశ్నించే వారిపై దాడులు, హత్యా రాజకీయాలు మానుకోండని, జెడ్పీటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి హెచ్చరించారు. మంగళవారం టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు అధ్యక్షతన టిడిపి మండల కమిటి అత్యవసర సమావేశం జరిగింది. రంపచోడవరం టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్‌పై హత్యాయత్నాన్ని టిడిపి నాయ కులు తీవ్రంగా ఖండించారు. కారం సురేష్‌పై జరిగిన హత్యాయత్నం వైసీపీ పార్టీ వారి పిరికిపంద చర్య అన్నారు. ఏజెన్సీలో హత్యారాజకీయలు, స్మగ్లింగ్, మనుషులను చంపి డోర్ డెలివరీ చేయటం వైసిపి నాయకులకు వెన్నెతో పెట్టిన విద్యన్నారు. అధికారం శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని విర్ర వీగితే, భవిషత్‌లో దానికి మూల్యం చెల్లించకతప్పదన్నారు. వైసిపి పార్టీ నాయకులకు రాజకీయ చైతన్యం ఉంటే ప్రజల కోసం, ప్రజల సమస్యల కోసం పనిచేసి, అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రజలు వైసిపి అరాచకాలను గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని రంగారెడ్డి అన్నారు. టిడిపి శ్రేణులు వైసిపి అరాచకాలను ఎండగడుతూ ప్రజా క్షేత్రంలో ప్రజల తరుపున పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు, ఉపాధ్యక్షుడు ముత్యాల రాంబాబు, మాజీ జెడ్పీటిసి ముత్యాల రామా రావు, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, ట్రెజరర్ పెందుర్తి సుదర్శన్ రావు, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, ఆర్గనైజేషన్ కార్యదర్శి బురక సారయ్య, రేవు సింహాచలం, ముత్యాల శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, అధ్యాపకుల కొరత వలే ఉత్తీర్ణత శాతం తగ్గింది : ఎంపిపి లక్ష్మి

వి.ఆర్.పురం, మే 23, ప్రభాతవార్త



మండల పరిదిలోని ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల్లో, ఉపాధ్యాయ, అధ్యాపకుల కొరత వల్లే ఇటీవల వెలువడిన పరీక్షల ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిందని ఎంపిపి కారం లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఎంపిపి లక్ష్మి విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. గత విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ప్రభుత్వ విద్యాలయాలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలో సరిపడా విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు లేరని, ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, తాము ఎంత ఆందోళన చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ప్రభుత్వ నిర్లక్షమే విద్యార్థులకు శాపమైందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కెజిబివి, ప్రభుత్వ కళాశాలల్లో వేసవి సెలవలు ముగిసి, పాఠశాలలు పున: ప్రారంభం నాటికల్లా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు పూనెం ప్రదీప్ కుమార్, వెట్టి లక్ష్మి, పూనెం సరోజిని, కారం బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమట్టపల్లి నుండి నర్సింగపేట రోడ్డు నిర్మాణపనులు చేపట్టాలి

## సిపిఎం జిల్లా నాయకులు సత్యనారాయణ

వి.ఆర్.పురం, మే 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామం నుండి చింతూరు మండలం నర్సింగపేట వరకు మూడేళ్ళ క్రితం ఆర్భాటంగా స్థానిక ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా, శంకుస్థాపన చేసి, వదిలేసిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పున:ప్రారంభించాలని సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు అధ్యక్షతన జరిగిన ముఖ్య నేతల సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. సంబంధిత రహదారి పనులు చేపట్టిన గుత్తేదారు, ఉన్న రోడ్డును తవ్వి వదిలేయటంతో, ఆ మార్గంలోని అనేక గ్రామాల గిరిజనులు అత్యవసర వేళల్లో ఎటు వెళ్ళాలన్న వాహనాలు తిరిగే మార్గంలేక నానా అవస్తలు పడుతున్నారని సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు.

**తునికాకు కార్మికులకు పేమెంట్లను చెల్లించాలి......**

మండు వేసవిలో ప్రాణాలను లెక్కచేయకుండా 20 రోజుల పాటు తునికి ఆకు సేకరించిన కార్మికులకు ఇప్పటికీ పేమెంట్లు చెల్లించలేదని, తక్షణమే తునికాకు కార్మికుల పేమెంట్లను చెల్లించాలని, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డి, నాయకులు పంకు సత్తిబాబు, గుండెపుడి లక్ష్మణరావు, వడ్లాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ పెతకంశెట్టి నరసింహం వర్ధంతి వేడుకలు

## నివాళులర్పిస్తున్న మళ్ల సురేంద్ర, దొడ్డి శ్రీనివాసరావు

మునగపాక, మే 23, ప్రభాతవార్త



మండలంలో నాగులాపల్లి గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పెతకం శెట్టి అప్పలనరసిం హం వర్ధంతి ఘనంగా నిర్వహించారు. నాగులాపల్లి పంచాయితీ కార్యాలయం వద్ద పెతకంశెట్టి అప్పల నరసింహ విగ్రహానికి బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర ఇన్‌చార్జ్ మళ్ళ సురేంద్ర స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి అనకాపల్లి విశాఖ ఉమ్మడి జిల్లాలో నడిచిన వ్యక్తి అప్పల నరసింహం అని, సమితి అధ్యక్షులుగా, వుడా చైర్మన్‌గా, పార్లమెంట్ సభ్యులుగా, ప్రజలకు ఎన్నో సేవలందించారని, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిఅని, నేటికీ కూడా అప్పల నరసింహం జయంతి, వర్ధంతి, కార్యక్రమాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి కుమారుడు పెతకంశెట్టి గణబాబు విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకొని అప్పల నరసింహం పేరుకీ ఖ్యాతి తీసుకొస్తున్నారని నేటి తరం రాజకీయ నాయకులు అప్పల నరసింహం ఆదర్శంగా తీసుకోవాలని మళ్ళ సురేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, పెతకం శెట్టి రాజు నాయుడు, పొలమరశెట్టి నాగు, మళ్ళ ధన, పొలమరశెట్టి నూకాలయ్య, మళ్ళ తేజ, గుల్లేపల్లి సత్తిబాబు, మళ్ళ అప్పలనాయుడు, భీమిశెట్టి వెంకట సత్యనారాయణ, శరగడం సత్యనారాయణ, రాపేటి శ్రీను, భీమర శెట్టి భాస్కరరావు, పెంటకోట శివ, బాల, కాండ్రేగుల నూక అప్పారావు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో గంజాయి ముఠా

చింతపల్లి, మే 23, ప్రభాతవార్త



అల్లూరి సీతా రామరాజు జిల్లా మన్యం నుంచి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముఠాను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని స్థానిక ఏఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో విలేఖరుల ముందు గంజాయి ముఠాను హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న సీలేరు పోలీసులకు అందిన సమాచారం మేరకు దారకొండ గ్రామం, మాయాబజార్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిం చారన్నారు. ఒడిస్సాలోని చిత్రకొండ నుంచి ఎపి 31 ఇఎ 4919 నెం.గల బొలోరో వ్యాన్, ఎపి 03 టిఇ 0246 నెం.ఎస్ఎంఎల్ మినీ వ్యాన్, ఎపి 31 బిహెచ్ 8118 నెం.వేగనార్ కారు వచ్చాయన్నారు. పోలీసులను చూసి వాహనాలలో వారు పారిపోవడానికి ప్రయత్నించగా వారిని తమ సిబ్బంది పట్టుకు న్నారన్నారు. వాహనాలను తనిఖీ చేయగా వాటిలో సుమారు 633 కిలోల గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి రూ.2.55 లక్షల నగదు, వాహనాలను, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు12 మంది ముఠాగా ఏర్పడ్డారన్నారు. వీరిలో 5 గురు మాత్రమే దొరికారన్నారు. దొరికిన గంజాయి ని ఒడిస్సా ప్రాంతాల నుంచి ఒక వ్యక్తి ద్వారా కొన్నారన్నారు. ఇతర రాష్ట్రాలకు గంజాయిని సరఫరా చేసే వ్యక్తి దగ్గర ముందుగా వీరు2 కొంత నగదు తీసుకున్నారన్నారు. గంజాయికుని నర్సీపట్నం మీదుగా తుని దగ్గర అప్పగించే ప్రయత్నంలో వారి ప్రయత్నం విఫలమైందన్నారు. వీరు తీసుకున్న నగదులో కొంత ఖర్చుపెట్టారన్నారు. పట్టుబడిన వారిలో జికె వీధి మండలం పంచాయితీలోని మాలిగూడ గ్రామా నికి చెందిన డ్రైవర్ కొర్ర లైకోన్(30) ఇతను ప్రభుత్వ వసతి గృహాలకు కూరగాయలు సరఫరా చేస్తాడన్నారు. కూరగాయల ముసుగులో వేరే వ్యక్తులకు గంజాయి తరలిస్తున్నాడన్నారు. దుప్పులవాడ పంచాయితీ, కోరాపల్లి గ్రామానికి చెందిన గంపరాయి నారాయణ(33) ఇతను గంజాయి రైతు దగ్గర నుంచి కొనుగోలు చేసి, వాహనాలలో తరలిస్తాడన్నారు. ఈ ఇద్దరూ కలిసి గంజాయి వ్యాపారం చేస్తున్నారన్నారు. వీరికి సహకారంగా రింతాడ పంచాయితీ, ముల్లమెట్ట గ్రామానికి చెందిన డ్రైవర్ సాగిన గోపాలకృష్ణ(28) దామనాపల్లి పంచాయితీ, దొడ్డికొండ గ్రామానికి చెందిన డ్రైవర్ కొర్ర మోహన రావు(29) ఈ నలుగురు జికె వీధి మండలానికి చెందినవారన్నాన్నారు. జి.మాడుగుల మండలం, కూడా పల్లి పంచాయితీ, గన్నేరు పుట్టు గ్రామానికి చెందిన కిలో మధు(25) అక్రమంగా తరలిస్తున్న గంజాయి ని స్వాధీనం చేసుకునేది ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తని, అతడిని త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి,జికె వీధి సిఐలు రమేష్, అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్స్ సోనియా, శ్వామ్, కానిస్టేబుల్స్ శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

## వైద్య శిబిరం ప్రారంభించిన పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

చింతపల్లి, మే 23,ప్రభాతవార్త



ప్రత్యేక అవసరాల గల వారికి (దివ్యాంగులకు)సేవ చేయడం అనేది అదృష్టంగా భావించాలని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళ వారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో ప్రత్యేక అవసరాలు గల వారికి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగవంతుడు కొందరికి మాత్రమే సేవ చేసే భాగ్యాన్ని కల్పిస్తారన్నారు. అందులో ది పీపుల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కూడా ఉన్నారని ఆమె తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ సంస్థకు భగవంతుడు అందించాడన్నారు. ఎవరికి ఏ అవసరం ఉంటుందో ఆ అవసరాలకు తగ్గట్టుగా ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సేవా సంస్థ సమకూరుస్తుందన్నారు. జీవితంలో ధైర్యంగా ఉండాలని ప్రత్యేక అవసరాలు గల వారే ఈ సమాజానికి ఆదర్శం అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఎంపిపి అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య,ఎంపిడిఓ లాలం సీతయ్య, పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ కే.తిరుపతి, ఎంపిటిసిలు భాగ్యలక్ష్మి, పద్మ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ప్రజాగ్రహం తప్పదు

– టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు విమర్శ
– నెల్లిమర్ల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన



**నెల్లిమర్ల, మే 23 ప్రభాతవార్త :** విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే వైసిపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం తప్పదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు హెచ్చరించారు. పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో నెల్లిమర్లలోని సబ్ స్టేషన్ ఎదుట మంగళవారం నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇ కె.ఆనంద్‌కుమార్‌కు బంగార్రాజు, రవిశేఖర్ తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా బంగార్రాజు మాట్లాడుతూ విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. తక్షణమే విద్యుత్ కోతలను నిలిపివేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని అన్నారు. ప్రభుత్వ పాలనా తీరు మారకపోతే ప్రజలు ఓటుతో బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన విమర్శించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కానరాలేదని అన్నారు. పోయిన చోట విద్యుత్ స్థంభాలు గాని, వీధి లైట్లు గాని మార్పు చేయడం కూడా ఈ ప్రభుత్వం విఫలమయిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ , జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ నాయకులు గురాన అసిరినాయుడు, వానపల్లి వీంభద్రరావు, కాళ్ల రాజశేఖర్, కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిశిఖర గిరిజన జీవితాల్ని నాశనం చెయ్యద్దు




**సాలూరు, మే 23 ప్రభాతవార్త :** గిరిజన సమస్యలపై జూన్ 16,17 తేదీల్లో జరిగే గిరిజన సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండని గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు గెమ్మిలి. తిరుపతి పిలుపునిచ్చారు. మంగళ వారం ఉదయం ఆయన మాట్లాడుతు గిరిజనుల సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న గిరిజన సంఘం జిల్లా మహాసభలు కురుపాంలో వచ్చేనెల జరు గుతాయని తెలిపారు. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్స రాలు అవుతున్న గిరిజన ప్రాంతంలో అభివృద్ధి మాత్రం ముందుకు పోవడం లేదు రోడ్లు మంచినీటి సౌకర్యం మౌ లిక సౌకర్యాలు అందడం లేదు వైద్యం కోసం నిరంతరం పదులు కిలోమీటర్లు డోలీలు కట్టి తీసుకురావాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. అన్ని గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలని, గిరిజన ప్రాంతంలో విద్య సక్రమంగా అందుకు పశువులు కాపరులుగా మారిపోతున్న పరిస్థితి ఉందని ఈ పరిస్థితిని మార్చాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం నాయకులు సూకూరు గంగయ్య చింత జోగయ్య, మురళి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వైసీపీ నాయకులు




**లక్కవరపుకోట, మే 23 ప్రభాతవార్త :** ఇటీవల ఎస్.కోటలో జరిగిన రోడ్ షోలో టీడీపీ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాటిని పొందే ప్రజలను ఉద్దేశించి చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా మంగళవారం వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అద్వర్యంలో ఎల్ కోట ఎంపీడీఓ కార్యాలయం నుంచి హాస్టల్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి టీడీపీ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఎల్.కోట హాస్టల్ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి చంద్రబాబు దిష్టిబొమ్మను తగుల బెట్టారు. ఈ సందర్బంగా ఎంపీపీ, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఇళ్ల పట్టాల పంపినీ జగన్నన్న ఇళ్ల నిర్మాణాలను హేళన చేస్తూ జగనన్న ఇళ్లను సమాధులతో పోల్చడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని దేశం లోనే సీనియర్ నేతను అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు పేదలను వారు ప్రభుత్వ సహాయంతో నిర్మిస్తున్న ఇళ్లను సమాదులతో పోల్చడం సిగ్గు చేటు అని అన్నారు పేదలను గౌరవించలేని గర్విష్టి చంద్రబాబు కు ప్రజలే బుద్ధి చెబుతారని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి వర్వలేక చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని ప్రజలు అంతా గమనిస్తున్నా రన్నారు. ఈ నిరసనలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ ఎంపీటీసీ లు యడ్ల కిశోర్, బి.గణపతి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీరు సమస్య పరిష్కరించండి



**పార్వతీపురం, మే 23 ప్రభాతవార్త :** పట్టణంలో త్రాగునీరు సమస్య పరిష్కారం చేయాలని మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజలు కాలీబిందెలతో నిరశన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ గ్రేడ్ వన్ అయినప్పటికీ, జిల్లా కేంద్రంగా అవతరించి సుమారు సంవత్సర అయినప్పటికీ పట్టణంలో కుళాయిల ద్వారా రోజు మంచినీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని, ఐదురోజులకు, వారానికి ఒకసారి మాత్రమే మంచినీళ్లు ఇస్తున్నారని, పట్టణంలో ఉన్న మున్సిపల్ బోర్లన్నీ రిపేర్ లో ఉన్నవని అన్నారు. పట్టణంలో 60 శాతం మంది ప్రజలు మున్సిపల్ తాగునీరుపై ఆదారపడి నివసిస్తున్నారని ఈ తరుణంలో మంచినీళ్లు సమస్య పట్టి పీడిస్తుందన్నారు. పట్టణంలో ఇప్పలపోలమ్మ, ఎర్రకంచెమ్మ, బంగారమ్మతల్లి పండగలు ఈనెల 28 29 30 తేదీలలో జరుగునని ప్రతి ఇంటికి బంధువులు, స్నేహితులు వచ్చే అవకాశం ఉందని, ప్రజానీకం మంచినీళ్ళకోసం ఆత్రుతతో ఎదురుచూస్తున్నారన్నారు. అనంతరం కమిషనర్ డి.ఈ నర్సింగరావుగారికి, ఏ.ఈ ఆనందకుమార్ తో సమస్యపై చర్చించి మున్సిపల్ కమీషనరు వివరన ఇస్తూ మంచినీళ్ళ సమస్య పరిష్కరిస్తామని, పండగ సందర్భముగా కుళాయిల ద్వార తాగునీరు ఇబ్బంది లేకుండా సప్లైఉంటుందని, అదనంగా వాటర్ టాంకర్లతో నీళ్ళు పంపిణీ చేస్తామని, జనరేటర్స్ కూడా ఉపయోగిస్తామని, హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్సి రెడ్డి వేణు, జిల్లా కమిటి సభ్యులు వి.ఇందిరా, గొర్లె వెంకటరమణ, పట్టణ కమిటి సభ్యులు పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, సంచాన ఉమా, పట్టణ నాయకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# పిట్టాడ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**మెంటాడ, మే 23 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పేదల ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఇప్పటివరకు ఎవరికైనా ప్రభుత్వం అమలు పరచిన సంక్షేమ పథకాలు అందకపోతే అలాంటివారు వారి సమస్యలను మాకు తెలియపరిస్తే పరిష్కార చర్యలు చేపడతామని డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మంగళవారం పిట్టాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందిన విధానం చేకూర్చిన లబ్ధి వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్ లెట్లను పంపిణీ చేశారు. కుల మతాలకు అతీతంగా వివిధ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని అందుచేతనే గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రతి లబ్ధిదారుని అలాగే పథకాలు అందని వారిని కలిసి సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టడానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. మండుట ఎండలో కూడా కార్యకర్తలు నాయకులు ప్రజలు అభిమానులు ఎంతో ఉత్సాహంగా డిప్యూటీ సీఎం రాజన్న దొరకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, పిట్టాడ గ్రామ సర్పంచ్ కాపారపు నాయుడు వైసిపి సీనియర్ నాయకులు, రెడ్డి రాజ అప్పలనాయుడు, సచివాలయం కన్వీనర్.కె తిరునాద్ కలిసేటి సూర్యనారాయణ..ఎంపీడీవో త్రివిక్రమరావు, హౌసింగ్ ఏఈ డేవిడ్ రాజ్ , ఏపీఎం జి దేవుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మరియు వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయండి

విశాఖ టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్



**శృంగవరపు కోట, మే 23 ప్రభాతవార్త :** ఈనెల 27 28వ తేదీల్లో రాజ మండ్రిలో జరిగే మహానాడు వేడుకలను ప్రతి టిడిపి కార్యకర్త నాయకులు అభిమా నులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్ కోరారు. మంగళ వారం కొత్తూరులో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ తమ నాయకుడు గొప్ప కృష్ణ ఆధ్వర్యంలో ప్రతి మండలం నుంచి ఐదు బస్సులను, అందుబాటులో కార్లలో మహానాడుకు ఏర్పాటు చేశామని దీని ద్వారా కార్యకర్తలను అక్కడకు తీసుకెళ్లడంతో పాటు వారికి అక్కడ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు శృంగవరపుకోట నియోజకవర్గముకు టికెట్ ఎవరికి కేటాయించిన తాము చిత్తశుద్ధితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని అందరితో కలిసి పని చేసేందుకు సిద్ధమని ప్రకటించారు పార్టీలో గ్రూపులు లేవని కొంతమంది లేనిపోని ప్రచారాలను చేయడం సరికాదన్నారు. తమకు తెలుగుదేశం ముఖ్యమని పార్టీ అభ్యర్థి ఎవరైనా సరే తమకు ఒకటేనని చంద్రబాబు నాయుడు ఎవరుకు టికెట్ కేటాయిస్తే వారికే పని చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా మండల పార్టీ ఉపాధ్యక్షుడు జుత్తాడ రామసత్యం మాట్లాడుతూ కార్పొరేషన్ల పేరుతో ఈ ప్రభుత్వం ఎవరికి ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు తమ పార్టీ కార్యకర్తలకు తప్పించి కులానికి ఏం ప్రయోజనం చేకూర్చారో చెప్పే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్పొరేషన్ నిధులు విధులపై ఎక్కడ బహిరంగ చర్చకు రమ్మన్న తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదిబోయిన మంగరాజు, వెంకట రమణపేట దండుపాటి ఎర్నాయుడు, ఐటిడిపి ప్రతినిధి కిలపర్తి హరి, గోపాలపల్లి సర్పంచ్ మహేశ్వరరావు, వినాయక పల్లి సర్పంచ్ గనివాడ సన్యాసినాయుడు, సత్యనారాయణ, కండిపల్లి శ్రీను, గోగాడ వెంకట్రావు, మామిడపల్లి త్రినాథ్, కొత్తూరు శివ తదితరులు ఉన్నారు.

బాక్సింగ్ విజేత చంద్రశేఖర్(చంటి)ను

# అభినందించిన అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్, మే 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ 6ఇన్త్ యూత్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించిన బుగత చంద్రశేఖర్(చంటి)ని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరిసీతారామ రాజు జిల్లాల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్చార్జ్ అవనాపు విక్రమ్ మంగళవారం సత్కరించి, అభినందించారు. ఇటీవల విశాఖ రైల్వేస్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి యూత్ బాక్సింగ్ చాంఫియన్ షిప్ పోటీల్లో చంద్రశేఖర్ హెవీ వెయిట్ (8692)లో పోటీపడ్డారు. రెండు బౌట్స్‌లో విజయం సాధించాడు. ఒక బౌట్‌లో ప్రత్యర్థిని నాకౌట్ చేయడం ద్వారా బంగారు పతకాన్ని స్వంతం చేసుకున్నాడు. జిల్లా కీర్తిని రాష్ట్ర వ్యాప్తంగా చాటి చెప్పిన చంద్రశేఖర్‌ని అభినందిన అవనాపు విక్రమ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రాణించిన చంద్రశేఖర్(చంటి) జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. చంటికి ఉత్తమ శిక్షణను అందించిన బాక్సింగ్ కోచ్ ఈశ్వర్, బాక్సింగ్ అసోషియోషన్ రాష్ట్ర ప్రతినిధి డొల మన్మదకుమార్లను అవనాపు విక్రమ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బుగత జయరామ్, బాక్సింగ్ అసోషియోషన్ ప్రతినిధి సంపత్ రాజు, ముని లక్ష్మణరావు, అవనాపు శ్రీనివాసరావు, మద్దిల అప్పలనాయుడు, కనకల రమేష్, అప్పరుబోతు రాంబాబు, కాళ్ల సుధాకర్, మనోజ్ రెడ్డి, ఈజాజ్, ప్రశాంత్, ఖాధర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వేపమాను గూడలో దారుణ హత్య

– సొంత అన్ననే కత్తితో పొడిచి చంపిన తమ్ముడు



**కురుపాం, మే 23 ప్రభాతవార్త :** మండలంలో జి.శివడ పంచాయతీ వేపమానుగూడ గ్రామంలో దారుణ హత్య చోటుచేసుకుంది. మంగళవారం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 20 న తమ్ముడు పాలక మిన్నరావు వివాహం జరిగింది. ఆ పెళ్లి ఖర్చుల నిమిత్తం తమ్ముడ మిన్నరావు, అన్నయ్య పాలక ఇండియాల మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది. దీనితో సొంత అన్న పాలక ఇండియా ను (30) తమ్ముడైన పాలక మీన్నారావు (28) గొంతుపై కత్తితో పొడిచి దారుణ హత్య చేశాడు. సంఘటన జరిగినట్లు తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు, పోలీస్ సిబ్బంది సంఘట స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీ అవటంతో నిందితుడు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# విద్యుత్ బాదుడుపై దేశం నేతల నిరసన



**గరివిడి, మే 23 ప్రభాతవార్త :** విద్యుత్ ఛార్జీలు పెంపుదలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున నేతృత్వంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. పరిపాలన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆందోళనకారులు దుయ్యబట్టారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచాల్సిన ప్రభుత్వం ప్రజల బతుకులు చిన్నాభిన్నం చేస్తుందని జిల్లా దేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు హయాంలో మిగులు వద్యుత్ ఉంటే జగన్ ప్రభుత్వం 57వేల కోట్ల ప్రజలపై భారం మోపి, విద్యుత్ కొరత సృష్టించిందన్నారు. విద్య, వైద్యం, విద్యుత్ రంగాల్లో ప్రజలకు విశేషమైన సేవలందించాల్సి ఉండగా అందకు విరుద్దంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నాలుగేళ్ళ జగన్‌పాలనలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచడం దారుణమని నాగార్జున ధ్వజమెత్తారు. మాజీ ఎంపిపి పైల బలరాం, నియోజకవర్గ మండల స్తాయి నాయకులు రౌతుకామునాయుడు, దన్నాన శ్రీరాములు, ఆరతిసాహు, శనపతి సన్యాసి, నాగరాజు, సారేపాక సురేష్, తూటశ్రీను, టి.నరసింగ రావు, యజ్జిపురపు సత్యం, పాండ్రంకి కామేశ్వరరావు, పిన్నింటి తదితరులు పాల్గొన్నారు.

# వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శం

– ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు



**దత్తిరాజేరు, మే 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ దేశానికి ఆదర్శం అని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. వాలంటరీకీ వందన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం కె.క్రిష్ణాపురం. కె.కొత్తవలస పాచల వలస గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు. సన్మానాలు చేసి అభినందనలు తెలియజేశారు. సేవా మిత్ర అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేవిధంగా కృషి చేస్తూ ఇంటి ముందుకే సేవలు అందిస్తున్న వాలంటీర్లకు వందన అభినందనలు తెలిపారు. గాంధీజీ కలల గన్న గ్రామ స్వరాజ్యాన్ని తలపించేలా. గ్రామ సచివాలయ వ్యవస్థతోపాటు వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలన ప్రజలు ముంగిటకు తీసుకువచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే. దక్కిందని ఆయన ఆశయాలును నెరవేర్చి గొప్ప సైనికులుగా వాలంటరీ వారి సేవలు అందించాలని కొనియాడారు. ప్రభుత్వ ఆశయాలను ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు చేర్చి ఈ ప్రభుత్వాన్ని విజయ పదములో నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్ నాయుడు. జేసిఎస్ కన్వీనర్ మాహాదేవ్ ఫణేంద్ర, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు కొత్తల తౌడు, సుమల గోవిందు, పాలూరి అప్పారావు, రెడ్డి సింహాచలం, పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్లు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

# వార్త

25 Glorious years

బుధవారం, 24 మే 2023

పండుగలో విషాదం

# విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి



**గంట్యాడ, మే 23 ప్రభాతవార్త :** మండలంలోని లక్కిడాం గ్రామానికి చెందిన కిలపర్తి రామకృష్ణ (33) విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గంట్యాడ ఎస్‌ఐ కిరణ్‌కుమార్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం మృతుడు తన ఇంట్లో మోటారు మరమ్మ తుకు గురికావడంతో బాగు చేస్తానని వెళ్ళి మోటారును పట్టుకోవడంతో విద్యుత్‌షాక్ తగిలి ఆపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబీకులు 108 వాహనంలో విజయనగరం తిరుమల ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా చికిత్స పొందుతూ కొద్దిసేపటికి మృతి చెందాడు. మృతుడు విశాఖపట్నం ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ తన స్వగ్రామంలో జరుగుతున్న పండుగకు వచ్చి ఇలా మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లల ఉన్నారు. మృతుడి తండ్రి నారం నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంట్యాడ పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలపై గుర్లలో నిరసన



**గుర్ల, మే 23 ప్రభాతవార్త :** పెంచిన విద్యుత్‌చార్జీలపై టిడిపి పార్టీ అధ్వర్యంలోనిరసన కార్యక్రమం గుర్ల కేంద్రంలో మంగళవారం జరిగింది. చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కిమిడి నాగార్జున ఆదేశాను సారం గుర్ల మండల టీడీపీ అధ్యక్షులు చనమల్ల మహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలు పెంచుకుంటూ పోతుందని అలాగే విద్యుత్ కోతలు అడ్డూ అదుపు లేకుండా ఉన్నాయని అన్నారు. పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని విద్యుత్ కోతలు లేకుండా చెయ్యాలని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో ఎటువంటి విద్యుత్ కోతలు లేవని , చార్జీలు పై ఎటువంటి సుంకం విదించ లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్ల అప్పలనాయుడు, నియోజక వర్గ ఐటీడీపి అధ్యక్షులు నాగులపల్లి నారాయణరావు, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మండల అప్పలనాయుడు, జిల్లా టీడీపీ నాయి బ్రాహ్మణ కమిటీ కార్యదర్శి బెల్లాన సత్యనారాయణ, జిల్లా తెలుగురైతు కార్యదర్శి కనిమెరక కృష్ణ, మండల యువత అధ్యక్షులు కె.పైడినాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ సభ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సారా బట్టీలపై పోలీసులు దాడి



**పాచిపెంట, మే 23 ప్రభాతవార్త :** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన దిగువగొట్టూరు సమీపంలో నాటు సారా తయారు చేస్తుండగా పాచిపెంట పోలీసులు మంగళవారం అకస్మాత్తుగా నాటు సారా తయారు చేస్తున్న స్థావరాలపై దాడులు చేశారు. ఎస్సై మామిడి వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులతో దాడి చేశారు. నాటు సారా తయారు చేస్తున్న నిర్వాహకులైన సేబి వెంకటరావు, సన్నాఫ్ గాసయ్య వంటసారా కాస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించామని తెలిపారు. ఈ దాడుల్లో 20 లీటర్ల నాటుసారాని సీజ్ చేయడంతో పాటుగా 200 లీటర్ల వూటని ద్వంసం చేసినట్లు తెలిపారు. అందిన సమాచారం మేరకు గ్రామాలను సందర్శించి నాటు సారాల సాఫరాలపై దాడి చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలైన గుట్కా, ఖైనీ, గంజాయి, నాటు సారా రవాణా అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా పైడితల్లి చల్లదన మహోత్సవం



**విజయనగరం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త :** విజయనగరం పరిధిలోని ధర్మపురిలో వేంచేసి ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి వార్షిక చల్లదన మహోత్సవ కార్యక్రమాలు మంగళ వారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ధర్మపురి, కొత్తధర్మపురి, చింతలవలస తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సతీమణి మజ్జి పుష్పాంజలి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసారు.

శారదా మెటల్స్ అల్లోష్ కంపెనీ సౌజన్యంతో

# గురుదేవా చారిటబుల్ ట్రస్టుకు అంబులెన్స్ వితరణ



**కొత్తవలస, మే 23 ప్రభాతవార్త :** మండలంలో శారద మెటల్స్ వారి సౌజన్యంతో మంగళపాలెంలో గల గురుదేవా చారిటబుల్ ఆసుపత్రి అంబు లెన్స్ వితరణ చేశారని ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు తెలిపారు. శారద కంపెనీ వారు తమ ట్రస్ట్ గత ఇరవయ్యేళ్లుగా ,వికలాంగులకు సేవలు అందించే విశయంలోగాని, ఐదు సంవత్సరాలుగా గురుదేవా హాస్పిటల్ చేస్తున్న ఉచిత వైద్య సేవలను గుర్తించి, శారద మెటల్స్ వారు అంబులెన్స్ అందజేయడం జరిగిందనీ తెలిపారు, ఈ కార్యక్రమంలో (డిజిఎం, హాచ్‌ఆర్) హెచ్.సన్యాసిరావు, (అసిస్టెంట్ మేనేజర్ హెచ్‌ఆర్) జి.శంకరరావు (అఫిష్ హెచ్‌ఆర్) సంతోష్ కుమార్, డా.ఫనీంద్ర పాల్గొన్నారు.

# తక్షణమే విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి



**బలిజిపేట, మే 23, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులపై మోపిన భారాన్ని తక్షణమే తగ్గించాలని మండల తెలుగుదేశం పార్టీ మంగళవారం డిమాండ్ చేసింది. మండలంలోని చిలకలపల్లి గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంకి వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, సమయపాలన లేని విద్యుత్ కోతలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటిమాటికి విద్యుత్ చార్జీలు పెంచడం వలన వినియోగదారుడు పెను భారాన్ని మోయాల్సి వస్తుందని దీనికి తోడు మండు వేసవిలో విద్యుత్ కోతల వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాడాడ రాము, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి

**జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**గుర్ల, మే 23 ప్రభాతవార్త:**
స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పేర్కొన్నారు. మంగళవారం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మండలకేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మహిళ స్వయం సహాయక సంఘ సభ్యులు ఇళ్లకు వెళ్లి వారు బ్యాంక్ ఖాతాలో ఆసరా నిధులు జమ అయినట్లు స్వయంగా నిర్ధారించుకొని సంఘ సభ్యులతో సెల్ఫీ దిగారు. గత రెండు విడుదలగా ఆర్థిక సహాయం పొందిన మహిళ ఆ నిధులతో ఎటువంటి కార్యక్రమం చేపట్టారని అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని కొనియాడారు. మీ చల్లని దీవెనలు ఎప్పుడు ముఖ్యమంత్రికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైయస్సార్ క్రాంతి పథకం పిడి కళ్యాణచక్రవర్తి, ఏరియా కోఆర్డినేటర్ సీతారామయ్య, ఏపీఎం నారాయణరావు, గ్రామ వైసిపి నాయకులు ప్రసాద్, సీతారాం, రమేష్ పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల స్థలాల్ని స్మశానంతో పోల్చడం హాస్యాస్పదం

**– రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాష్‌రావు**



**సాలూరు, మే 23 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో పేదల ఇళ్ల స్థలాలను స్మశానంతో పోల్చడం సరికాదని అక్కడ ఒక సెంటు ధర కనీసం 10 లక్షల పైగా ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాష్‌రావు హితవు పలికారు. మంగళవారం ఉదయం ఆయన పట్టణ మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలందరినీ వివిధ పథకాల రూపంలో లక్షాధికారులను చేశారని, ఇండ్లు లేని పేదలకు సుమారు 36 లక్షలపైన గృహ యజమానులుగా మార్చిన ఘనత జగన్ దేనని స్పష్టం చేశారు. టిడ్కో గృహాల ద్వారా సుమారు 2 లక్షల 60 వేల మంది లబ్ధి పొంది సొంతింటి కల నెరవేర్చుకున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కానుక ద్వారా కార్పొరేట్ స్కూల్ కంటే మెరుగ్గా మెరుగ్గా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న గడపగడపకు ప్రోగ్రాం నియోజకవర్గం డిప్యూటీ సీఎం రాజన్నదొర తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా తిరుగుతూ నెంబర్ వన్ స్థానం సాధించారని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నరని తెలియజేశారు.

# కరెంటు ఛార్జీలు బాదుడే.. బాదుడు



**దత్తిరాజేరు, మే 23 ప్రభాతవార్త :**
తాడేపల్లి ముడుపుల కోసమే. విద్యుత్ ఛార్జీలు బాదుడే బాదుడు కరెంటు కోతలు పోవాలంటే సిఎం జగన్మోహన్‌రెడ్డి దిగిపోవాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి ఈశ్వరరావు టిడిపి నాయకులు కోమటిపల్లి కరెంట్ ఆఫీస్ వద్ద మంగళవారం నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచుకుంటూ పోతున్నారని సామాన్య మానవులు కరెంట్ బిల్లులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని దీంతో పాటు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోయి. ముఖ్యంగా వంటగ్యాస్ డీజిల్ పెట్రోల్ వంటివి ధరలు పెంచి ప్రజలును ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి ఇతర రాష్ట్ర సిఎం గాని రిజర్వ్ బ్యాంకుల గాని ఎవరు డబ్బులు అప్పులు ఇవ్వడం లేదని,మన రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దేశంలో అత్యధిక అప్పులు ఉన్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ మొదట స్థానానికి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చారు. అన్నారు. మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పి వైన్ షాపులు విపరీతంగా పెరిగి అధిక ధరలకు విక్రయించి ప్రజలను మందుబాబులుగా తయారు చేసిన ఘనత సీఎం కే దక్కిందిన్నారు. యువతక ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు సంక్షేమని చెప్పి ప్రజలను దోచుకుంటున్నారని సీఎం జగన్ అవినీతిని,అరాచక రౌడీ రాజ్యం పరిపాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**– ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు**



**నెల్లిమర్ల, మే 23 ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు పి.రామచంద్రరావు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు పి.వీరన్న దొర ఆధ్వర్యంలో నెల్లిమర్ల మండల పరిషత్ క్యాంపస్‌లో మంగళవారం రిలే నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటయింది. ఈ శిబిరాన్ని జిల్లా అధ్యక్షుడు రామ చంద్ర రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి రామచంద్ర రావు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లింపు జరిగేలా చట్టం చేయాలని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలన్నారు. పిఆర్‌సి ఎరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, ఈ ఏడాది జూలై ఒకటో తేదీ నుంచి పిఆర్‌సి అమలుచేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, పింఛను దారులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవ్,టిఎ బిల్లుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా రాష్ట్రంలో తక్షణమే ఉద్యోగ నియామకాలుచేపట్టి యువతకు న్యాయం చేయాలని అన్నారు. ఈ శిబిరాన్ని ఎంపిడీఓ జి.గిరిబాల, సంఘం జిల్లా కోశాధికారి వై.శంకరరావు తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ శిబిరంలో నెల్లిమర్ల తాలూకా శాఖ అధ్యక్షుడు పి.వీరన్నదొరతో పాటు ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఓపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్, ఎస్‌టిఓ ఆదినారాయణ, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే!



**పార్వతీపురం, మే 23, ప్రభాతవార్త :**
కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అన్న దానికి నిదర్శనం ఈ అన్నదమ్ములని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. మండలం, వెంకంపేట గ్రామానికి చెందిన జాగాన నాగేంద్రరావు, భవాని దంపతుల కుమారులు ప్రేమచంద్, జయంత్ ఇద్దరు అన్నదమ్ములు ఇటీవల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్‌లో సర్కారు కొలువులు సాధించి కన్న తల్లి దండ్రులకు, గ్రామానికి పేరు తీసుకువచ్చిన శుభ సందర్భంగా స్థానిక నాయకులు పిఎసిఎస్ చైర్మన్ తీళ్ల సివ్వన్నాయుడు ద్వారా విశయం తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం నాడు స్వయానా వారి ఇంటికి వెళ్ళి ఇద్దరు అన్నదమ్ములను ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అన్న దానికి వీరి విజయమే ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. ఏక కాలంలో అతి చిన్న వయసులోనే ఉద్యోగాలు సంపాదించి కన్న తల్లీ దండ్రులు పడిన కష్టానికి ప్రతిఫలం అందించారన్నారు. వారు మరింత అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటూ కుటుంబం మొత్తానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, పిఎసిఎస్ చైర్మన్ తీళ్ల సివ్వన్నాయుడు, మాజీ సర్పంచ్ సుభద్రమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేతు విశ్వనాథ రెడ్డి మృతి తెలుగు సాహితీరంగానికి లోటు



**విజయనగరం టౌన్, మే 23 ప్రభాతవార్త :**
ఆచార్య కేతువిశ్వనాథ రెడ్డి మృతి తెలుగు సాహితీ రంగానికి తీరని లోటు అని ప్రముఖ రచయిత, తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. అక్షర సంపన్నుడు, నిరాడంబరుడైన కేతు విశ్వనాథ రెడ్డి తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత అని, అభ్యుదయ రచనలకు చిరునామాగా నిలిచిన మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. 2012 జూలై 1వ తేదీన విజయనగరం ఉపాధ్యాయ భవనంలో హైదరాబాద్‌కు చెందిన కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ప్రధాన కార్యదర్శి మద్దాళి రఘురామ్ ఆధ్వర్యంలో కొవ్వలి లక్ష్మీనరసింహారావు శతజయంతి ఉత్సవాలలో విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారని, ఈ నేపథ్యంలో 'వెయ్యినవలల కొవ్వలి' అనే పేరుతో తాను రాసిన పుస్తకాన్ని కేతు విశ్వనాథరెడ్డి ఆవిష్కరించారని, అది ఒక మధురమైన జ్ఞాపకమని గురుప్రసాద్ పేర్కొన్నారు. ఆ నాటి కార్యక్రమంలో మధురవచస్వి మానాప్రగడ శేషసాయి, ద్వానా శాస్త్రి, కొవ్వలి లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారని తెలిపారు.

# పదికేజీల గంజాయి పట్టివేత



**శృంగవరపుకోట, మే 23 ప్రభాతవార్త :**
ఎస్.కోట రైల్వేస్టేషన్ జంక్షన్ సమీ పంలో ఒకవ్యక్తి వద్ద అక్రమంగా తరలి స్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నా మని ఎస్‌ఐ తారకేశ్వరరావు తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా దుంబ్రిగుడ మండలానికి చెందిన వంతల ఆనందరావు అనేవ్యక్తి వద్ద పదికేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తారకేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపతహశీల్దార్ హరి,రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పశువైద్యాధికారి అనారోగ్యంతో మృతి



**మక్కువ, మే 23 (ప్రభాతవార్త):**
శంబర పశు వైద్యశాలలో పనిచేస్తున్న పశు వైద్య అధికారి జి రత్నకిషోర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతునికి ఇటీవల వివాహం కూడా జరిగింది. పశువైద్యాధికారి మృతి చెందడంతో భార్య తల్లిదండ్రులు తీవ్ర రోదనకు గురి అయ్యారు.

# ఎం.కె.ఆర్.పురంలో నాడు-నేడు పనులు పరిశీలన



**వేపాడ, మే 23 ప్రభాతవార్త :**
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన నాడు-నేడు పనులను, నాణ్యతా ప్రమాణాలను పాటించి వీలైనంత త్వరలో పూర్తి చేయాలని ఎంపిడిఒ బి.ఎస్.కె.ఎస్.పట్నాయక్ కోరారు. వేపాడ మండలం నీలకంఠరాజపురం హైస్కూల్‌లో జరుగుతున్న రెండో విడత నాడు-నేడు పనులను ఎంపిడిఒతో పాటు, ఎంఇఒ జి.శ్రీదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ వి.దేవి పరిశీలించారు.

# విద్యార్థినులకు నృత్య పోటీలు నిర్వహణ




**రామభద్రపురం, మే 23 ప్రభాతవార్త :**
రామభద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరం మంగళవారం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులచే ముందుగా స్వాతంత్ర్య సమరయోధుల పుస్తకాలను చదివించడం జరిగింది. అనంతరం విద్యార్థినులకు నృత్య పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాన్ని విద్యార్థులం దరూ వినియోగించు కోవాలని లైబ్రేరియన్ తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండచాకరాపల్లిలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం



**వంగర, మే 23 ప్రభాతవార్త :**
కొండచాకరాపల్లి గ్రామంలో వాలంటీర్లను ఎంపిపి సురేష్ ముఖర్జీ సన్మానించారు.గ్రామాల్లో పలు సేవలందించిన గ్రామ వాలంటీర్లను మంగళవారం నాడు అయన సత్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు, వారి ఇళ్ల వద్దనే అందించేందుకు గ్రామ వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎలాంటి వివక్షలు లేకుండా, అవినీతికి అవకాశం లేకుండా, నేరుగా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు చేరువ చేస్తున్న గ్రామ వాలంటీర్ల సేవలు వెలకట్టలేనిన్నారు. వాలంటీర్లను సన్మానించి,పురస్క పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన వాలంటీర్ వ్యవస్థతోనే పేదలకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఎంపీపి సురేష్ ముఖర్జీ అన్నారు.అనంతరంఆ గ్రామ సచివాలయం పరిధిలో నున్నటువంటి 14 మంది వాలంటీర్లను సన్మానించి,పురస్కారాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో వి. శ్రీనివాసరావు, పంచాయతీ ఆఫీసర్‌త్రినాధరావు, కొప్పర ఎంపీటీసి తాతబాబు,మాజీ సర్పంచ్ ప్రతినిధి రామకృష్ణ, చిట్టిబాబు, వాలంటీర్లు, గ్రామస్థులు హాజరయ్యారు.

# రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**గజపతినగరం, మే 23 ప్రభాతవార్త :**
మండలంలోని గంగచోళ్ళపెంట గ్రామంలో రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యసాయాధికారి సిహెచ్. ధనలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్లను సాగు చేయడం వల్ల నేల సారవంత అవుతుందన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట సాగు చేసి నేలలో కలియదున్నడం వలన సూక్ష్మ జీవులు పెరిగి జీవ రసాయనిక చర్యలు జరిగి సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందన్నారు తద్వారా నేలలో చాలా రకాల పోషకాలు అందుబాటులోనికి వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోని సంఘమయ్య టెక్నికల్ ఏవో లోకేష్, విఏఏ కరిష్మా రైతులు పాల్గొన్నారు.


## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
### అసెట్ రికవరీ బ్రాంచి

डोर నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### స్థిర / చరాస్థుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) / 6(2) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి/ చరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్థులు **ఋణగ్రహీత : మెసర్స్ శ్రీ అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్**, ప్రొప్రయిటర్ శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి, కుకేవేర్ మానుఫ్యాక్చరింగ్, ఎస్ నెం. 90/1, 93/1, రాంపురం, పెందుర్తి, విశాఖపట్నం. (2) **శ్రీమతి లక్ష్మి భాయి ద్వారంపూడి**, భర్త లేటు సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి అపార్ట్‌మెంట్, వాయుపుత్ర లేఅవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు **తేది.31-03-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,51,82,755.49/-(అక్షరములా ఒక కోటి యాభై ఒక్క లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల యాభై ఐదు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.14.06.2023** న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

**ఐటమ్ నెం. 1**

| స్థిరాస్థి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| **ప్లాట్ నెం.1 : (ఎ)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 533 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ప్లాట్ నెం.534, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 542. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.2 : (బి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 534 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 533, పడమర : ప్లాట్ నెం.535, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 541. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.3 : (సి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 535 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 534, పడమర : ప్లాట్ నెం.536, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 540. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.4 : (డి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 536 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 535, పడమర : ప్లాట్ నెం.537, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 539. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.5 : (ఇ)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 538 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 539, పడమర : లే అవుట్ రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 537, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.6 : (ఎఫ్)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 539 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 540, పడమర : ప్లాట్ నెం. 538, ఉత్తరం : ప్లాట్ నెం. 536, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.7 : (జి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 540 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 541, పడమర : ప్లాట్ నెం. 539, ఉత్తరం : ప్లాట్ నెం. 535, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.8 : (హెచ్)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 541 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 542, పడమర : ప్లాట్ నెం. 540, ఉత్తరం : ప్లాట్ నెం. 534, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.9 : (ఐ)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 546 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 545, పడమర : ప్లాట్ నెం. 547, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 553 | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.10 : (జె)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 547 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 546, పడమర : ప్లాట్ నెం. 548, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 552. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.11 : (కె)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 548 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 547, పడమర : ప్లాట్ నెం. 549, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 551. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |

**ఐటమ్ నెం. 2**

| స్థిరాస్థి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| **ప్లాట్ నెం.1 : (ఎ)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 543 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ప్లాట్ నెం. 544, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 556. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.2 : (బి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 544 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 543 పడమర : ప్లాట్ నెం. 545, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 555. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.3 : (సి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 545 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 544, పడమర : ప్లాట్ నెం. 546, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 554. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.4 : (డి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 553 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 554, పడమర : ప్లాట్ నెం. 552, ఉత్తరం : ప్లాట్ నెం. 546, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.5 : (ఇ)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 554 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 555, పడమర : ప్లాట్ నెం. 553, ఉత్తరం : ప్లాట్ నెం. 545, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.6 : (ఎఫ్)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 555 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 556, పడమర : ప్లాట్ నెం. 554, ఉత్తరం : ప్లాట్ నెం. 544, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.7 : (జి)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 559 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 558, పడమర : ప్లాట్ నెం. 560, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 570. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.8 : (హెచ్)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 560 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 559, పడమర : ప్లాట్ నెం. 561, ఉత్తరం : లే అవుట్‌రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 569. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.9 : (ఐ)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 571 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 572, పడమర : ప్లాట్ నెం. 570, ఉత్తరం : ప్లాట్ నెం. 558, దక్షిణం : లేఅవుట్‌రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |
| **ప్లాట్ నెం.10 : (జె)** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 572 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ప్లాట్ నెం. 571, ఉత్తరం : ప్లాట్ నెం. 557, దక్షిణం : లే అవుట్‌రోడ్డు. | **రిజర్వుధర** : రూ॥ 3,31,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు** : రూ॥ 33,100/- (అక్షరములా ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల** : 3,000/- (అక్షరములా మూడు వేలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : **www.mstcecommerce.com**
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in** లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 18-05-2023
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి (దుర్గ) పండుగ మహోత్సవంలో మేయర్ దంపతులు



విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

నగర ప్రజలను చల్లగా కాపాడే తల్లి శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారిని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు దర్శించుకున్నారు. మంగళవారం మేయర్ దంపతులు బురుజుపేటలో కొలువై ఉన్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌తో కలిసి అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి పూజ అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించగా ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకున్న ఆలయ అధికారులకు, నూతన కమిటీ చైర్మన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో విచ్చేసిన వలువురు భక్తులకు ఏర్పాటు చేసిన మజ్జిగ పులిహోర, తేనీటి పానీయాలను కాసేపు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ వార్డు అధ్యక్షులు మధు రవికుమార్, వైసీపీ శ్రేణులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం మేయర్ దంపతులు ఎంవీపీ కాలనీలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా కార్పొరేటర్ నెక్కల లక్ష్మీసురేష్ మువ్వల మంగ తేజతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎల్వీ ప్రసాద్‌లో విటథాన్ రన్ టీ-షర్ట్ ఆవిష్కరణ



ఆరిలోవ, మే 23, ప్రభాతవార్త

హనుమంతవాక ప్రాంతంలో ఉన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో మంగళవారం విటథాన్ రన్ రెండవ ఎడిషన్ కు సంబంధించిన టీ-షర్ట్ మరియు పతకాను జాతీయ రోలర్ హాకీ చాంపియన్స్ గాదిరాజుశ్రీధర్, గాదిరాజు అజయ్‌కుమార్ వర్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ పిల్లలలో సంభవించే రెటినో బ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కలిగించుటకు మరియు పిల్లలకు ఉచితంగా చికిత్స అందించుటకు నిధుల సేకరణకు ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వారు ప్రతి సంవత్సరం విటథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విటథాన్ రన్‌ను ఈ నెల 28వ తేదిన ఆర్‌కె బీచ్ రోడ్డు కాళీ మాత టెంపుల్ నుండి 10 కి.మీ, 5 కి.మీ విటథాన్ రన్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రన్‌కు వైజాగ్ రన్నర్స్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు తమ వంతు మద్దతు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా॥ ఫణింద్ర, సెక్రెటరీ డా॥ బాపిరాజు, సాగర్ దుర్గా హాస్పిటల్స్ బాలకృష్ణరాజు, ప్రెసిడెంట్ వైజాగ్ రన్నర్స్ సొసైటీ మరియు ఎల్వీప్రసాద్ ఆసుపత్రి సభ్యులు, క్యాంపస్ హెడ్ డా॥ భవిక్ ఉత్తమ్ పండాల్, డా॥ నేహాఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ బాల్ ప్లేయర్స్‌కు కిట్లు అందజేసిన కంచర్ల

ఆరిలోవ, మే 23, ప్రభాతవార్త



ఉత్తర ప్రదేశ్‌లో ఈనెల 26 నుంచి 30 వరకు జరగనున్న టార్గెట్ బాల్ ప్లేయర్స్ ఉపకార్ ట్రస్ట్ అధినేత మరియు ఏపీ టార్గెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు చేతుల మీదుగా కావాల్సిన కిట్లను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన కిట్లు అందజేశామని, అలాగే ఎటువంటి అవసరాలు వచ్చిన మా ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టార్గెట్ బాల్ హెడ్ కోచ్ సురేష్‌కుమార్, ఏపీ నేషనల్ క్రీడాకారులతో పాటు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగరాజు, భాస్కర్, నాని, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిఎస్‌ను సకాలంలో ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి

## -టిడిఎస్ చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు

## -టిడిఎస్ రేంజ్ జాయింట్‌కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ శంకర్‌పాండే



జగదాంబ, మే 23, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఆదాయపు పన్ను శాఖ టిడిఎస్ విభాగం విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మీటింగ్ హాల్లో మంగళవారం పన్ను మినహాయింపుపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. విశాఖపట్నం స్టీవ్‌డోర్స్ అసోసియేషన్, విశాఖపట్నం స్టీమ్‌షిప్ ఏజెంట్స్ అసోసియేషన్, విశాఖపట్నం కస్టమ్స్ బ్రోకర్స్ హౌస్, కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌కు చెందిన షిప్పింగ్ అండ్ లాజిస్టిక్ అసోసియేషన్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం టిడిఎస్ రేంజ్ జాయింట్‌కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌టాక్స్ పి.శంకర్‌పాండే, ఆదాయపు పన్ను డిప్యూటీ కమిషనర్ పి.విష్ణువర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో టిడిఎస్ ప్రాముఖ్యతను వివరించారు. ఆదాయపు పన్ను అధికారి ఎన్ రేఖాదేవి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం టిడిఎస్ మినహాయింపును యొక్క ఆవశ్యకతను వివరించారు. టిడిఎస్ సెక్షన్లు 194బి, 194ఆర్, 194హెచ్, 194క్యూ తదితర వాటిలోనూ వివిధ నిబంధనలను వివరించారు. టిడిఎస్‌ను సకాలంలో ప్రభుత్వ ఖాతాకు జమచేయాలని తెలియచేసారు. త్రైమాసిక టిడిఎస్ స్టేట్‌మెంట్‌లను సకాలంలో దాఖలుచేయాలని పేర్కొన్నారు. టిడిఎస్ చెల్లించనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం టిడిఎస్ పరిధిలోని ఇన్‌కమ్‌టాక్స్ ఇన్స్పెక్టర్లు పి.ఎస్‌.ఎస్‌.కుమార్, పివి.రమేష్, పి.ఉమామహేశ్వరరావు, డిస్టీవ్‌డోర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవి కృష్ణకుమార్, కార్యదర్శి ఎవి సుబ్బారావు, స్టీమ్‌షిప్ ఏజెంట్స్ అసోసియేషన్‌కార్యదర్శి పి.వాసుదేవరావు, కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రశాంతిరాజ్, ఈ సంఘాలకు చెందిన దాదాపు వందమంది సభ్యులు, ఇతర సిబ్బంది, సిహెచ్ శివనారాయణ, జి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రీలాంచ్ అవుతున్న కోల్గేట్ స్ట్రాంగ్ టీత్ టూత్‌పేస్ట్

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

భారతదేశంలోని ఓరల్‌కేర్ బ్రాండ్ కోల్గేట్ రిఫ్రెష్ చేసిన ఫార్ములాతో తన ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తి కోల్గేట్ స్ట్రాంగ్ టీత్ టూత్‌పేస్ట్‌ను తిరిగి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కాల్షియం బూస్ట్‌ను కలిగి ఉంది. ఈ టూత్‌పేస్ట్ దంతాలకు పోషణను అందిస్తూ వాటిని రెండు రెట్లు దృఢంగా చేస్తుంది. చక్కెర ఉన్న ప్రాసెస్‌చేసిన ఆహారాన్ని తరచుగా తీసుకోవడంతో ఎనామిల్ బలహీనపడి దంతాలు నుంచి కాల్షియం కోల్పోతుంది. ఈప్రక్రియను డీమినరలైజేషన్ అంటారు. టీత్ టూత్‌పేస్ట్‌లో అర్గినైన్ అని పిలవబడే ఒక ప్రత్యేకమైన సహజంగా లభించే అమైనో ఆమ్లం ఉంది. మున్నెడూ లేనంత మెరుగైన ఫలితాలను అందిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోల్గేట్ పామోలివ్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ గుంజిత్ జైన్ మాట్లాడుతూ భారతదేశంలో సరైన నోటి సంరక్షణ అలవాట్లను పెంపొందించడంపై దృష్టి సారించడం మా బాధ్యత విశ్వసిస్తున్నాము.

# ప్రముఖ తబలా వాయిద్యకారుడు సాంబశివ ఇకలేరు

## కన్నీళ్ళతో నివాళులర్పించిన కళాకారులు

జగదాంబ, మే 23, ప్రభాతవార్త



ప్రముఖ తబలా వాయిద్యకారుడు సాంబశివ (55) హైబీపి కారణంగా మంగళవారంసాయంత్రం 6 గంటలప్రాంతంలో కన్నుమూశారు. తబలా కళాకారుడిగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పేరు పొందిన అనేక ఆర్కెస్ట్రాలకు తబలా వాద్యకారుడిగా సేవలందించారు. ఎస్పీబాలు, పి.సుశీల,జానకీ, జి.ఆనంద్, వాణిజయరామ్, వి.రామకృష్ణవంటి సినీ అగ్రగాయకుల స్టేజి ప్రోగ్రామ్స్‌లో శివలెక్క వాద్యంతో మెప్పించారు. విశాఖలో తరచు జరుగుతున్న సినీసంగీ వివాహవేడుకలకు తన వాయిద్య నైపుణ్యంతో ఆకట్టుకునేవారు. మంగళవారం ఉదయం హైబీపిరావడంతో స్వల్ప కోల్పోయారు. వెంటనే గురి ఐన కుటుంబసభ్యులు కెజిహెచ్‌కు చేర్పించగా చికిత్స పొందుతూ సాయంత్రం తుది శ్వాస విడిచారు. శివకు భార్య, ఇద్దరు కుమారులు,కుమార్తె ఉన్నారు. స్వస్థలం విజయనగరంకు పార్థివ దేహాన్ని తరలించారు. బుధవారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయి.

గొప్ప వాయిద్యకారుడిని కోల్పోయామని కళాకారులు, కళాసంస్థల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేసారు. శివ మరణవార్త తెలిసి కెజిహెచ్‌కు చేరుకున్న విశాఖ సంగీతకళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు కొంతాలరాజు,అధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, ప్రధానకార్యదర్శి చెన్నాతిరుమలరావు, ఆల్వాల్కటేశ్వర ఎంవి.రాజశేఖర్,మేలోడి సత్యనారాయణ, జెఎంఆర్ నెహ్రూ,ఎం.ప్రభాకర్,ఎన్‌వితల్ నాగేశ్వరరావు, ,కందర్పరాణి, జాన్సన్ తదితరులు నివాళులర్పించారు.

# మనసున్న మారాజు ఆపద్బాంధవుడు బూడి

## -అతితక్కువ కాలంలోనే ఎమ్మెల్యే, రాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఎదిగిన బూడి

## -వార్డు మెంబర్ స్థాయి నుంచి రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి

## -లంకవానిపాలెం, మాడుగుల ప్రజల అభినందనలు

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త



మన గ్రామం ప్రజలు అందరం కలిసి మన గ్రామ దేవస్థానం భూములు, ఇండ్లుపైన జరుగుతున్న కొంతమంది స్వార్ధపరులు వల్ల లంకవానిపాలెం మాడుగుల ప్రజలు నష్టపోయే పరిస్థితి వచ్చింది.. ఈ విషయం గుర్తించి గ్రామస్థులందరూ కలిసి మంచి మనసున్న మారాజు మన మినిస్టర్ బూడి ముత్యాలనాయుడుకి మన గ్రామ సమస్యను చెప్పగానే సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేస్తారు. ఏ సమస్య వచ్చినా ఎప్పుడు ముందు ఉంటాను చెప్పడంతో పాటు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి దేవస్థానం సమస్యలు గురించి తగు న్యాయం చేస్తాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ ఈర్ల అనురాధ పాల్గొనడం జరిగింది. వారు కూడా గ్రామ ప్రజలు అందరితో ఆప్యాయంగా మాట్లాడి గ్రామ ప్రజలు అందిరితో మమేకమైన విధానం చూసి గ్రామ ప్రజలు అద్దరు ఆనందం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో సదానంద విజయకేశవ్ దేవస్థానం ఈఓ కూడా పాల్గొనడం జరిగింది. మినిస్టర్ ఆదేశాలకు అనుగుణంగ్గఆ నడుచుకోంటాము అని చెప్పడం జరిగింది. హంగు హార్బటాలాలకు దూరంగా ఉండే నాయకులు బూడి ముత్యాలనాయుడుకి మన లంకవానిపాలెం గ్రామ ప్రజలు అందరూ ఎంతో రుణపడి ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెచలపు దొరబాబుతో పాటు వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు, శ్రీరామయాత సభ్యులు, భారీ సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద రుణ మేళాను ప్రారంభించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు



విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

ప్రముఖ బ్యాంకులలో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏపీలో ఏలూరు లో రుణ మేళాను నిర్వహించింది. దాదాపు 3,500 మంది వినియోగదారులు ఏలూరులో నిర్వహించిన రుణమేళాకు హాజరయ్యారు. ఇందులో చిన్న, సన్నకార రైతులు ఎఫ్‌పీఓలు, ఆగ్రి స్టార్టప్‌లు, చిన్న అగ్రి వ్యవస్థాపకులు, ట్రాన్స్‌పోర్టర్లు, దుకాణాదారులు ప్రతినిధులు వున్నారు. వ్యక్తుల జీవితాలలో మార్పులను అందించే దిశలో వేల మంది వినియోగదారుల కుటుంబాలు రుణ మంజూరు లేఖలను బ్యాంకు అందించింది. బ్యాంక్ సిఆర్‌డి గ్రూప్ హెడ్ రాహుల్ శ్యామ్ శుక్లా పాల్గొని మాట్లాడుతూ కృష్ణా గోదావరి ప్రాంత ఆర్థిక వృద్ధికి సహకరించేందుకు మేము కట్టుబడి ఉన్నాము అని అన్నారు. ఈ మేళా బ్యాంకింగ్ ను అవసరమైన వారికి చేరవేసేందుకు మరియు గ్రామీణ శ్రేయస్సుకే దోహదపడే దిశగా ఒక అడుగు ముందుకు వేస్తోంది. బ్యాంక్ 688 జిల్లాల్లోని ఎస్ఎంఈలకు రుణాలను అందిస్తూ దాదాపు 2లక్షల గ్రామాలకు ఆగ్రి ఫైనాన్స అందించేరేదుకు శ్రమిస్తోంది.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం వాడ నర్సాపురం సచివాలయం వాడ నర్సాపురం గ్రామంలో శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమలో గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న పరిపాలనలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైన పథకాలు అందలేదా అని ప్రజలను అడిగి తెలుసుకుని అర్హులైన వారికి తక్షణమే ఆ పథకాలు అందే విథంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వా అధికారులను సచివాలయం సిబ్బందినీ ఆదేశించారు.



ఈకార్యక్రమం అనంతరం సచివాలయం సిబ్బందికి వాలంటీర్లుకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కోనుగోలు చేసిన వాటర్ ఫ్రూఫ్ బాగ్స్ నున యువ నాయకులు తేజ చేతుల మీదుగా వాలంటీర్లకు చిరుకానుకగా అందజేశారు. గోవిందపాలెం గ్రామంలో పట్నాల పావని అనే మహిళ భర్త మతిస్థిమితంలేక ఇద్దరూ చిన్న పిల్లలతో కుటుంబ పోషణకు ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నా సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే పావని పదివేల రూపాయలు అందజేశారు. నర్సాపరం గ్రామంలో కశింకోట కొండమ్మ ప్రమాదవశాత్తు రెండు కాళ్ళు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా సంగతి తెలుసుకున్న యువ నాయకులు తేజ ఆర్థిక సాయం చేయడమైంది.వాడ నార్సాపురం గ్రామంలో పెర్ల రత్నం అనే వృద్ధ మహిళకు ఎవరు లేన ఒంటరిగా జీవిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నానని ఎమ్మెల్యే తో తన బాధలు విన్న తేజ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం ఎలమంచిలి రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో వేగవంతంగా దర్యాప్తులను చేపట్టండి

## జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ



అనకాపల్లి ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకెవి మురళీకృష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి,దరా ్యప్తులోఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారాసమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లక్ష ఉండడానికి గల కారనాలను సంబంధిత అధికారులను అడిగి తెల్సుకుని, త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేయడానికి పలు సూచనాలు చేసారు. ఫోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగారశిక్ష,రూ5వేలు జరిమానా ,భాదిత బాలకకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించమని ఆదేశించిన కోర్టు ఈ విషయమై జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలబాలికలపై జరిగే అఘాయిత్యాలపై శ్రద్దతీసుకుని ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి ఈ కేసులో 12 రోజులలో దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో అభియోగపత్రాన్ని సమర్పించి, ఒక సంవత్సరం లోపు నిందితునికి కఠిన శిక్ష పడేవిధంగా తగుచర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ కేసులో త్వరితగతిన దరా ్యప్తు పూర్తిచేసిన అనకాపల్లి దిశా డిఎస్పీ మళ్ళ మహేశ్వరరావు,అతని బృందానికి, కె.కృష్ణ,ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ వారికి పోక్సోకోర్టులో వాదనలు వినిపించినందుకు అభినందించి ప్రశంసాపత్రాలు అందచేసారు. కోర్టువారి తీర్పు ఇటువంటి హేయమైన నేరాలకు పాల్పడేవారికి పెద్ద గుణపాఠంగా నిలుస్తుందన్నారు. భాధిత బాలిక తల్లి మాట్లాడుతూ మేము కూలిపనులు చేసుకుని బ్రతికేవాళ్ళమునిన్నకోర్టువారు వెల్లడించినతీరుప వినగానే మాకు న్యాయం జరిగింది. పోలీసులు ,కోర్టువారు మాకున్యాయం జరిగేటట్టు సహకరించారు. ఇలాంటినేరాలకుపాల్పడే వారికి ఈ శిక్ష గుణపాఠం కావాలని,ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ధైర్యంగాముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.ఏప్రిల్ 2023నెలకు గాను పోక్సో,హత్యకేసుల దర్యాప్తులోప్రతిభ కనబరిచిన సిబ్బందికి, రోడ్డుప్రమాదాల నివారణకు గంజాయి,నాటుసారా, అక్రమ మద్యం తదిత ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు అధికంగా నమోదుచేయడంలో కృషిచేసిన అధికారులకు, సిబ్బంది 20 మందికి ప్రశంసాపత్రాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, నర్సీపట్నం సబ్‌డివిజన్ ఇన్‌చార్జి అదనపు ఎస్పీ కె.ప్రవీణ్‌కుఆర్, అనకాపల్లి సబ్‌డివిజన్ డిఎస్పీ వి.సుబ్బరాజు, అనకాపల్లి దిశా డిఎస్పీ మళ్ళ మహేశ్వరరావు, పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీ కె.వి.సత్యనారాయణ, ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్పీ పి.శ్రీనివాసారావు, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్షణమూర్తి, అప్పలనాయుడు, సతీష్, వెంకారవు,ఎస్సైలు భీమరాజు, రఘువర్మ,జిల్లా సిఐలు,ఎస్సైల సమావేశంలో పాల్గొన్నారు.

# విశ్వనేత ప్రధాని మోడీ 9 సంవత్సరాల పాలన

## -ప్రపంచ పర్యావరణ మాసోత్సవం పురస్కరించుకుని కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమ మిషన్ లైఫ్ ఆరోగ్య సంరక్షణ




జగదాంబ, మే 23, ప్రభాతవార్త

నెహ్రూ యువకేంద్ర.శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి ,ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట సహకారంతో 29వవార్డు బుద్దవరపు గార్డెనన్‌సలో నిర్వహించిన స్వచ్ఛభారత్‌కార్యమంలో పాల్గొన్న రాజీవ్‌గాంధీ మానవసేవ జాతీయ అవార్డుగ్రహీత రూపాకుల రవికుమార్ ముందుగా పూడుకుపోయి దుర్గంధభరితమైన మురుగుకాలనీలో పేరుకుపోయినచెత్త, మురుగును శుభ్రం చూపసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్చ్ఛభారత్‌కార్యక్రమాన్ని గాంధీజయంతి సందర్భంగా అక్టోబర 2, 2014న గాంధీజికలలకన్నా పరిశుభ్రత ఆరోగ్య భారతావనే లక్ష్యంగా ప్రధాని ప్రారంభించారు.స్వచ్ఛభారత్‌వలన వీధులు,ఇల్ళుపరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి. సీజనల్‌వా ్యధులైన విష జ్వరాలు ,డయేరియా, దగ్గు, జలుబు, ష్వన్‌ఫ్లూ, డెంగ్యూ విజృంభించి వీటివల్ల అనారోగ్యంకలిగి వయోభేదం లేకుండా అందరూ రోగాలబారినపడతారన్నారు. ఆరోగ్యభారత్‌కోసమే ప్రారంభించిన పథకమే స్వచ్ఛభారత్ ప్రధానమంత్రి సైతం ఈ కార ్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రంచేసి, ఆరోగ్యభారత్‌నిర్మాణానికి పునాది వేశారు. జిల్లా యంత్రాంగం, అధికారులు స్పందించి ప్రతి వీధిలోని మురుగుకాలువలనుశుభ్రపరిచే ప్రక్రియను తక్షణమే చేపట్టాలనిఅన్నారు.అధికారుల దృష్టిలో విశాఖ శుభ్రత అంటేఒక్క బీచ్‌రోడ్డు..? అనుబంధ రోడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచాలి.స్వచ్ఛందసంస్థలను, కాలేజీ విద్యార్థులను భాగస్వాములుగాచేరా ్చలి.స్వచ్ఛభారత్ఆపరంభసమయంలో 4041పైగా పట్టణాలలో అమలుచేసారు.కేటాయించిన మొత్తం ఖర్చు 62009 కోట్ల రూపాయలు, దీనిలో 14,623 కోట్లుకేంద్ర ప్రభుత్వం వాటా పోగా మిగిలినది పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ భరిస్తుంది. విశాఖలో అనేకమురికి వాడలున్నాయి. స్వచ్ఛభారత్,పరిశుభ్రతపై అధికారులు మురికివాడలలో తచుగా అవగాహనకార్యక్రమాలు చేపట్టాలి. ప్రధాని మెడా మహాత్ముని ఆశయసాధనలో భాగముగా స్వచ్ఛభారత్‌నుప్రేరణగా తీసుకుని పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర , యువసమన్వయఅధికారి మహేశ్వరరావు, ఎ.రామప్రసాద్, డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి, గేదలశ్రీహరి, కొండమ్మ, బంగారమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో

## -సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు



విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

విజయవాడ తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని మంగళవారం కలిసి తమ కుమార్డు అనిల్‌కుమార్ వివాహా ఆహ్వాన పత్రికను ఇచ్చి తమ కుమారుని వివాహానికి వచ్చి ఆశీర్వదించాలని కోరిన వికెపిసిపిఐఆర్ యుడిఎ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు, ఈకార్యక్రమంలో సబ్బవరం వైస్-ఎంపీపీ చొక్కాకుల గోవింద, పెళ్లి కుమారుడు చొక్కాకుల అనిల్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికపై జరిగిన అత్యాచారంపై వెలువడిన తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఈర్ల అనురాధ



విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాకు చెందిన బాలికపై జరిగిన అత్యాచారపై వెలువడిన తీర్పుపై విశాఖ జిల్లా సంక్షేమ శాఖ స్టాండింగ్‌కమిటీ అధ్యక్షురాలు ఈర్ల అనురాధ హర్షం వ్యక్తం చేశారు. ఆడపిల్లలపై పైశాచికంగా వ్యవహరించే మృగాలకు న్యాయం స్థానం సరైన తీర్పునిచ్చిందని ఆమె అన్నారు. విశాఖపట్నం ఎంవిపిలోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గోపికృష్ణకు పడ్డ శిక్ష జిల్లాలోని మృగాలకు కనువిప్పని ఆమె తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మనిషి మానవత విలువలు కలిగి వుండాలని ఇంకోకరి పట్ల పాశవికంగా ప్రవర్తిస్తే న్యాయ స్థానాలు తగిన బుద్ధి చెబుతాయని ఆమె అన్నారు.

# డా.కర్రి రామారావుకు అంతర్జాతీయ సైన్స్ జర్నల్ చీఫ్ ఎడిటర్‌గా నియామకం

విశాఖపట్నం, మే 23 ప్రభాతవార్త



డాక్టర వివిఎస కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగములో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉన్న డాక టర్ కర్రి రామారావు కు అంతర్జాతీయంగా అరుదైన గౌరవం దక్కింది. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ జువాలజీ స్టడీస్‌కు చీఫ్ ఎడిటర్‌గా సైన్స్ పత్రిక జర్నల్ సంస్థవారు నియమించారు. రామారావు అనేక అంతర్జాతీయ ప్రచురణలు, పుస్తక రచనలు సైన్స్ పత్రికలకు సంపాదకుడు పర్యవేక్షకుడిగా ఉన్నారు. ఉన్నత విద్యలో జువాలజీ విభాగం నుంచి రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డుతో పాటు అనేక అవార్డులుతోపాటు అనేక అవార్డులు అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఐ విజయబాబు హర్షం వ్యక్తం చేస్తూ ఇటువంటి అరుదైన అధ్యాపకుడు కళాశాలలో పనిచేయడం కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయ, స్టాఫ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా.సిహెచ విష్ణుమూర్తి, డాక్టర్ సుధీర్, డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డా.రాజశేఖర్, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# అపోలోలో అరుదైన శస్త్ర చికిత్స

ఆరిలోవ, మే 23, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలోగల అపోలో ఆసుపత్రిలో కార్డియాలజీ బృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే మురళీనగర్‌కు చెందిన 80ఏళ్ల వృద్ధుడు ఏడాది నుండి ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉందని అపోలో హాస్పటల్స్ వైద్యులను సంప్రదించారు. క్షయతో మరింత తిమ్మిరి లక్షణాలను కలిగి ఉండడంతో అతని జీవన నాణ్యతను తగ్గించడానికి కారణమైంది. రోగికి వివిధ పరీక్షలు నిర్వహించగా గ్రేడియంట్‌తో క్షీణించిన తీవ్రమైన బృహద్ధమని సంబంధ స్టెనోసిస్‌తో కూడిన బృహద్ధమని వాల్వ్‌తో కూడిన వాల్యులర్ హార్ట్ డిసీస్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ రోగికి వయస్సుతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు దృష్టిలో ఉంచుకొని శస్త్రచికిత్స చేయడానికి వీలులేదని నిర్ధారించి ఆ రోగికి సిటీ స్కాన్ చేయగా తావా చికిత్స అనుకూలంగా పరిగణించబడింది. దీంతో గజ్జ ప్రాంతం ద్వారా సబ్కుటానియస్‌గా ట్రాన్స్ బృహద్ధమని వాల్యులర్ రీప్లేస్‌మెంట్ సర్జరీని నిర్వహించారు. ఒక పెద్ద ట్రాన్స్ కాథెటర్ షీత్ కుడి గజ్జ ద్వారా ఉంచబడింది, బృహద్ధమని కవాటం ద్వారా ఒక కృత్రిమ కణజాల వాల్వ్ అమిర్చారు. ప్రక్రియ తర్వాత సగటు ప్రవణత దాదాపు సున్నా, యాక్సెస్ సైట్ ప్రోగ్లైడ్‌లను ఉపయెగించి మూసివేశారు. రోగికి ఎటువంటి అనారోగ్య లక్షణాలు లేని కారణంగా మూడోవ రోజునే ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సర్జరీని నిర్వహించిన అపోలో కార్డియాలజీ టీమ్ డా॥ డి.కె. బారువా, డా॥ ఎన్.కె. పాణిగ్రాహి, డా॥ శశాంక్, డా॥ చక్రధర్ పెడాడ, డా॥ రవికాంత్‌లు ఈ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.


ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయము ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ విశాఖపట్నం

టెండరు నోటీస్ నిట్ : నెం. 01, 02.&03/2023-24
తేది. 20.05.2023

విశాఖపట్నం జిల్లా ఆనందపురం, రెవిడి, ఆర్.తాళ్లవలస గ్రామాల్లో గల హెల్త్ సెంటర్ భవనంపై అంతస్తు నిర్మించుట కొరకు ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలవడం అయినది వివరములు కొరకు ఫోన్ నెం. 8142644595, 9000506707

సం. కార్యనిర్వాహక ఇంజనీరు



इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్

మాధవధార బ్రాంచ్
హెచ్‌ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత: మెస్సర్స్ మేడాన్ష్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ చేకూరి నిర్మల్ కుమార్, డి.నెం.1-405, పెద్దిపాలెం గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530045. ప్రొప్రయిటర్ : శ్రీ చేకూరి నిర్మల్ కుమార్, తండ్రి : చేకూరి కృష్ణమూర్తి, ఎల్ఐజి-ఎ/5, సాగర్ నగర్, గీతం ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం (రూరల్), ఆంధ్రప్రదేశ్ - 530045. హామీదారు : శ్రీ చేకూరి గోపికృష్ణ, తండ్రి : చేకూరి కృష్ణమూర్తి, ఎల్ఐజి-ఎ/5, సాగర్ నగర్, గీతం ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం (రూరల్), ఆంధ్రప్రదేశ్ - 530045.

డియర్ సర్ / మేడమ్

విషయం : ఋణగ్రహీత: మెస్సర్స్ మేడాన్ష్ ఎంటర్‌ప్రైజెస్, ఒసిసి ఖాతా నెం. 6680514393 మరియు IND GECLS ఖాతా నెం. 7178973294, ఇండియన్ బ్యాంక్, మాధవధార బ్రాంచ్ , విశాఖపట్నం - గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లలో) | తేది:31-03-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | OCC | 6680514393 | 18,00,000/- | రూ.16,83,409/- |
| 2 | IND GECLS | 7178973294 | 5,40,000/- | రూ. 5,41,850/- |

మీరు చెల్లించవలసిన బకాయి తేది:31-03-2023 నాటికి OCC నకు రూ.16,83,409/- (అక్షరాల పదహారు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు IND GECLS నకు రూ.5,41,850/- (అక్షరాల ఐదు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే), మొత్తం : రూ.22,25,259/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై తేది:01-04-2023 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:13-04-2023 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:31-03-2023 నాటికి OCC నకు రూ.16,83,409/- (అక్షరాల పదహారు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు IND GECLS నకు రూ.5,41,850/- (అక్షరాల ఐదు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే), మొత్తం : రూ.22,25,259/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినసూ తేది.19.04.2023న మాకు తిరిగి వచ్చినది. తేది:01.04.2023 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది:31-03-2023 నాటికి OCC నకు రూ.16,83,409/- (అక్షరాల పదహారు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు IND GECLS నకు రూ.5,41,850/- (అక్షరాల ఐదు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే), మొత్తం : రూ.22,25,259/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

విశాఖపట్నం జిల్లా, మధురవాడ ఎస్ఆర్ఓ, జివిఎమ్‌సి పరిధిలో, సాగర్ నగర్, ఎండాడ గ్రామం, సర్వే నెం.136/పిలోని 68.89 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల 620 చ॥అ॥ల విస్తీర్ణంతో రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎమ్ఐజి-ఎ-84తో గల నివాస ఫ్లాట్ ఆస్తి. ఆస్తి హద్దులు: తూర్పు: కామన్ ఓపెన్/రోడ్డు, పడమర : కామన్ మెట్లు/ఎమ్ఐజి-ఎ-81, ఉత్తరం : కామన్ ఓపెన్, దక్షిణం : రోడ్డు.

హైపోథికేషన్ ఆస్తులు : విశాఖపట్నం - 531163, ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామం, డి.నెం.1-40 వద్ద నిల్వ ఉన్న స్టాక్ (అపోలో టైర్స్, ఆయిల్స్, డిస్టిల్ వాటర్, బ్యాటరీస్, స్పేర్స్, యాక్ససరీస్ మొ॥) యొక్క హైపోథికేషన్.

తేది : 23-05-2023
ప్రదేశం : మాధవధార

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## లంబసింగి జంక్షన్ వద్ద వాహనాల తనీఖీలు



చింతపల్లి, మే 23, ప్రభాతవార్త

మండలంలోని లంబసింగి జంక్షన్ వద్ద ఎఎస్పి ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలు మేరకు సిఐ రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకట రమణ వాహనాలు తనీఖీలు చేపట్టారు. గత కొన్ని రోజులు నుండి ఒరిస్సా నుండి గంజాయి మైదానం ప్రాంతానికి తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, డాగ్ స్కాడ్‌తో ముమ్మరంగా వాహనాలు తనీఖీలు చేపట్టారు.

## గన్నెల పంచాయితీలో ఆంత్రాక్స్ వ్యాధి నిరోధక టీకాలు

### ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు : డాక్టర్ గణేశ్వరరావు

అరకులోయ, మే 23, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని గన్నెల పంచాయితీ పరిధిలో ఆంత్రాక్స్ వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు అరకులోయ ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.సాగిరి గణేశ్వరరావు తెలిపారు. మంగళవారం విలేకరులు ఆయన మాట్లాడుతూ గన్నెల పంచాయితీ పరిధిలోని తడక, పొలంగూడ, కందులగుడ్డి, కాగువలస, పెదవలస, తోటవలస గ్రామాలలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేసి, 640 పశువులు, 820 మేకలు, గొర్రెలకు ఆంథ్రాక్స్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో పశువుల నుంచి రక్తనమూనాలను అరకులోయ పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సిబ్బంది సేకరించడమైనదని చెప్పారు. తడక గ్రామంలో గన్నెల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డా.సుసాన్, డా.కమలతో కలిసి ప్రజలకు ఆంథ్రాక్స్ వ్యాధి పట్ల అప్రమత్తత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించి, పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలియజేశారు. అదేవిధంగా ఆంథ్రాక్స్ వ్యాధి ప్రబలకుండా, ప్రతి గ్రామంలో సచివాలయం పశుసంవర్థక సహాయకులద్వారా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల పశువైద్యాధికారి డా.శీనయ్య, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి జె.సాంబశివరావు, జూనియర్ వెటర్నరీ అధికారులు అనురాధ, సుధవాని, సిబ్బంది, అనంతగిరి, దుంబ్రిగుడ, అరకులోయ సచివాలయ పశుసంవర్థక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సాంస్కృతిక సంబరాలు విజయవంతం చేయండి

అరకులోయ, మే 23, ప్రభాతవార్త



అరకలోయలో జూన్ 6, 7, 8 తేదీల్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఆదివాసి గిరిజన సంస్కృతిక సంబరాలను విజయవంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, గిరిజన, వివిధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళ వారం గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలు నిర్వహణ సందర్భంగా స్థానిక గిరిజన ఉద్యోగుల సంఘం భవనంలో గిరిజన సంస్కృతిక సంబరాల నిర్వహణ సన్నాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, గిరిజన ప్రజాసంఘాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కళలు భావ్య ప్రపంచానికి తీసుకుని వచ్చి వాటిని కాపాడవలసిన బాధ్యత ఆవశ్యకత ప్రతి ఒకరిలో ఉందని సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ పెరుగుతున్న నేటి తరుణంలో గిరిజన సంస్కృతి, సంప్రదా యాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతుందని, వీటిని వారసత్వంగా భావితరాల వారికి అందించవలసిన ఆవశ్యకత ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఆదివాసి సంస్కృతిక సంబరాలు ఆట, పాట, మాట అనే కార్యక్రమం ద్వారా సంబరాలు నిర్వహించి అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని సంప్రదాయాలు, ఆచార్య, వ్యవహారాలను భావ్య ప్రపంచానికి తెలియజేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. నేటి సమాజంలో గిరిజన సంస్కృతి పరిరక్షణ, సంప్రదాయాల రక్షణ కరువైందని అలాగే గిరిజన హక్కులు కూడా తుంగలో తొక్క వేయబడుతుందని వారన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కాపాడు కుంటేనే భవిష్యత్తులో గిరిజనుల మనుగడ ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే గిరిజన ప్రాంతంలో విష సంస్కృతి వెంటాడుతుందన్నారు. ఇటువంటి తరుణంలో గిరిజన సంస్కృతిని, కళా రూపాలను భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు ఆర్థికంగా సహకారం అందించి వాటి నిర్వహణకు తమవంతు సహాయ సహకారాలు, సలహా, సూచనలు అందించి విజయవంతం చేయాలని వారు కోరారు. గతంలో గిరిజన ప్రాంతంలో ప్రతి పంటకు ఒక్కొక్క సంబరాలు నిర్వహించేవారు అని ఇప్పుడు అవి కనుమరుగయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యుపిఎఫ్ యూరాష్ట్ర కార్యదర్శి విమహేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘునాథ్, జిల్లా గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు, నాయకులు నారాయణ రావు, బొంజు బాబు, మానవ హక్కుల నేర నిరోధిక సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మ, ఉద్యోగుల సంఘం నాయకులు నందో, అంబేడ్కర్ సేవ సంఘం నాయకులు లైకోన్, గోవర్ధన్, కిల్లో గూడ హెచ్ఎం వి.త్రినాథరావు, కొర్రార్ర ఏలియా, ఎరుకుల మాస్టారు, బొంజు నాయుడు, ఆదివాసి పరిరక్షణ సమితి నాయకుడు చట్టు మోహన్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్, మండల అధ్యక్షులు బుజ్జిబాబు, రామారావు, అప్పన్న, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జోషి, దండకారణ్య విమోచన సమితి నాయకులు కే.ప్రసన్న, వర్తకసంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు, మాజీ ఎంపిటిసి దురియస్ సాయిబాబా, గిరిజన విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షులు పోతురాజు, సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలు కరెంటు కోతలపై టిడిపి నిరసన

ఆనందపురం, మే 23, ప్రభాతవార్త


తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఆనందపురం సబ్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొద్ధపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్నారు. ప్రజలపై మోయలేని విద్యుత్ చార్జీలు, సమయపాలన లేని విద్యుత్ కోతలు విధిస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యుత్ సమస్యలపై ఎలక్ట్రికల్ ఏఈ సురేష్‌కు ప్రతిపత్రం అందజేశారు. టిడిపి నాయకులు మీసాల సత్యనారాయణ వానపల్లి ముత్యాలరావు, సురాల సత్య వరప్రసాదరావు, బంటుబిల్లి అప్పలస్వామి పడాల అప్పలనాయుడు, దుక్క రమణ ఎర్ర బంగారు నాయుడు, దొంతల కనకరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గంభీరం పంచాయితీలలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ఏఈకి వినతి...**

గంభీరం పంచాయితీలో బోయపాలెం బీసీ కాలనీ తదితర చోట్లలో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్ వానపల్లి ముత్యాలరావు ఏయి సురేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కారానికి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ మేరకు ఏ ఈ స్పందిస్తూ పది రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


## రైతులకు రైతు రుణాలు పంపిణీ

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త



మండలంలో గొడిచెర్ల పిఎసిఎస్ పరిధిలో ఉన్న అర్హత కలిగిన రైతులకు సోమవారం రైతు వారి రుణాలను పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు బొల్లల అప్పలకొండ ఆధ్వర్యంలో కార్యదర్శి కురందాసు సూర్యనారాయణ, మేనేజర్‌లతో పాటు మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీల చేతుల మీదుగా రైతు చందిన శ్రీనులకు అందజేశారు.

## టిడిపి ఆందోళన.....విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి...



నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త

పెరుగుతున్న విద్యుత్ చార్జీలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరుకి ఎండగడుతూ టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్మాక సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదేశాల మేరకు సభ్యురాలు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చినప్పటి నుంచి ఎడాపెడా పేద ప్రజలను ఇబ్బందులు గురిచేస్తూ విద్యుత్ చార్జీలు పెంచుతూ వస్తుందని ఇది దారుణం అని మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, మండలంలోని గుడిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి మెరక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సక్రమంగా జరగట్లేదని అన్నారు. ఈ సమస్యలపై ఏఈ కృష్ణకు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జిల్లా, మండల, పార్టీ నాయకులు కురం దాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, గోసల చిన్న, తాతారావు, నానేపల్లి రాఘవులు, వైబోయిన రమణ, కొప్పిశెట్టి బుజ్జి, అయినంపూడి అప్పలరాజులతోపాటు పలువురు చేతుల మీదుగా వినతిపత్రం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పల్లా రాంబాబు, కొప్పిశెట్టి జగదీష్, కుంచే మధు, పిక్కి కోదండ రావు, పల్ల నాగరాజు, పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, రాము, సన్యాసిరావు, తోలేటి శీను, వాసు పిక్కి గంగరాజు, అల్లు చంటి, ప్రగడ వీర్రాజు, సూర్య గణేష్, జి.సత్తిబాబు, జి.సింహాద్రి, ఆకేటి సత్యనారాయణ, మేగడ సత్యనారాయణ మూర్తి, కె.వి సత్యనారాయణ, కొప్పిశెట్టి వీరబాబు, శివరాజు బీసీ సంఘం నాయకుడు కోసూరు శ్రీను తదితరులు ఉన్నారు.

## దేవాలయాల భూముల కౌలుకు వేలంపాట

ఎస్.రాయవరం, మే 23, ప్రభాతవార్త





మండలంలోని కొరుప్రోలు గ్రామదేవత నూకాలమ్మతల్లి అమ్మవారు, సీతారామస్వామి ఆలయాలకు చెందిన పల్లం, మెట్టు భూముల కౌలుకు వేలంపాట నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం కొరుప్రోలు వచ్చిన వారు రెండు ఆలయాల ట్రస్టీలకు ఈ మేరకు వేలం నిర్వహణ పత్రాలను అందించారు. నూకాలమ్మతల్లి ఆలయంనకు చెందిన సర్వే నెంబరు 177లో 12.22 ఎకరాలు,101/4లో 4.86 సెంట్లు, 598లో 4.74 సెంట్లు మెరక భూములకు, సీతారామ స్వామి ఆలయానికి చెందిన సర్వే నెంబరు 304/2లో 2.14 సెంట్లుపల్లం భూమి, 39/4లో 1.27 సెంట్లులోని మెరక భూములకు 26 వతేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు నూకాలమ్మతల్లి ఆలయం ఆవరణలోను, మధ్యాహ్నం 2.30గంటలకు సీతారామస్వామి ఆలయం వద్ద వేలంపాట నిర్వహిస్తామన్నారు. వేలంపాటలో పాల్గొనే పాటదారులు ఒక్కొక్క సర్వే నెంబరు 5000 ధరావత్తు చెల్లించాల్సి వుంటుందని తెలిపారు. దేవస్థానంనకు బకాయిలు, ఇతర లావాదేవీలు ఉన్నవారు అనర్హులన్నారు. పాటలో పాల్గొనే వారు లక్ష రూపాయలు సాల్వెన్సీ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ కార్డు నకలు కాపీ సమర్పించాలన్నారు. పాట పాడుకున్న పాటదారుడు ఒక సంవత్సరం శిస్తు ముందుగ ఆయా దేవస్థానాలకు చెల్లించడంతో పాటు మూడు ఖాళీ చెక్కులను దేవాదాయశాఖకు ఇవ్వాలని సూచించారు. సదరు భూములకు సంబంధించి హెచ్చుతగ్గులున్నా వాటిపై ఎటువంటి తగాదాలు లేకుండా పాటదారుడు ఆమోదించాలని తెలిపారు. ఏదేని సమాచారం కొరకు 9110357800ను సంప్రదించాలని సూచించారు.

## పాముకాటుకు గురై వ్యవసాయ కూలీ మృతి

ఎస్.రాయవరం, మే 23, ప్రభాతవార్త



పాముకాటుకు గురై వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన మండలంలోని గెడ్డపాలెం గ్రామంలో జరిగింది. మంగళవారం ఉదయం స్థానిక పోలీసులకు మృతుడు భార్య పినపాత్రుని మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గెడ్డపాలెం గ్రామానికి చెందిన పినపాత్రుని బాబ్జీ ఈ నెల ఐదవ తేదీన కూలిపనికి వెళ్ళి, తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో గుర్తు తెలియని పాముకాటుకు గురయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటికి వచ్చి తనకు విషయం తెలుపగా తన కుటుంబ సభ్యులతో కలసి నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం తుని, అక్కడి నుండి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ నేటి ఉదయం ఎనిమిది గంటల సమయంలో మరణించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. యస్ రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం



ఎస్.రాయవరం, మే 23, ప్రభాతవార్త

ఇసుక అక్రమరవాణాదారులపై ఉక్కుపాదం మోపుతామని మండల తహశీల్దారు శ్యామ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం దార్లపూడి వరహా నది నుండి ఇసుక తరలిస్తున్న తొమ్మిది ఇసుక బళ్ళను, ధర్మవరం వద్ద ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న బళ్ళు, ట్రాక్టర్లను స్థానిక పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.

## ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వ అండ....

### దానికి నిదర్శనమే ఈ వాలంటీర్ వ్యవస్థ.... వాలంటీర్లు ఘనసత్కారం .....







నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటాదని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. గ్రామ స్థాయిలో వార్డుల వారిగా ప్రభుత్వ పథకాలను సక్రమంగా పేదలకు అందే విధంగా ఎల్లవేళల కృషి చేస్తున్న వాలంటీర్లను సేవా మిత్ర ద్వారా గుర్తించి ఘనంగా సత్కరించారు. మండలంలోని వేంపాడులో మంగళవారం జరిగిన వాలంటీర్లు సత్కార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఆశ, కోరిక ఈ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రశాంతంగా ఉండాలనేది ఆర్థికంగా బలపడాలనే ఏకైక లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని అన్నారు. ఆశయంతో ఏర్పాటుచేసిన వాలంటీర్ వ్యవస్థ అర్హులైన పేదలకు సకాలంలో సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడుతున్నారని, వారి సేవలకు వెలకట్టలేమని అన్నారు. రామన్న కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడం కారణం ఖాయమని, పాయకరావుపేట నియోజకవర్గంలో తన ఎమ్మెల్యేగా అవకాశం వస్తే పూర్తిస్థాయిలో రూపురేఖలే మారుతాయి అని, అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పేదలకు సేవ చేయడమే ధ్యేయంతో పనిచేస్తున్నారన్నారు. ఎండిఓ దెందుకూరి సీతారామ రాజు అధ్యక్షతన జరిగిన ఈ వాలంటీర్లు సత్కార కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్, ఆర్థిక విభాగపు రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావులతోపాటు మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు ఐనంపూడి మనిరాజులు కలిసి మాట్లాడారు. వేంపాడు సొసైటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ముందుకు నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం వాలంటీర్లను సర్టిఫికెట్లు ఇచ్చి దుస్సాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు పార్టీ కార్యకర్తలు వాలంటీర్లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు నక్కపల్లి, వేంపాడు సొసైటీ అధ్యక్షులు సొరకాసుల గోవిందు, యలమంచిలి తాతబాబు లతోపాటు సర్పంచులు, అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు), ఏడిద నూకరత్నం, కిల్లాడ కృష్ణ, గోసల అప్పల నరస, కే.సురేష్ వర్మ, సిహెచ్ చంద్రరావు, శెట్టి రాజేష్, రెడ్డి వరహాలు, అయినంపూడి సురేష్ వర్మలతోపాటు సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి, తంగేళ్ల కృష్ణ, కురుందాసు నానాజీ, వెదుళ్ళ వరలక్ష్మి, వెంకటరమణ, పాపారావు, అల్లు రమణ, ముల్లి శ్రీను, పాము నగేష్, ఏడిద సూర్యనారాయణ, గొర్ల బాబురావు, గోసల రమణ పేరూరు బాబ్జి లతోపాటు పలువురు నాయకులు కార్యదర్శులు నర్సింగరావు, మజ్జి శ్రీనులు ఉన్నారు.


## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం




### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, మే 23, ప్రభాతవార్త

నాతవరం మండలంలో ఏ.శరభవరం గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. గ్రామంలో మహిళలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షాలకు ఇళ్లల్లోకి నీరు వస్తుందని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అలాగే పారిశుద్ధ్య సమస్యను కూడా పరిష్కరిం చాలని కోరారు. ఎంపీపీ స్కూల్కి వెళ్లే రహదారి సిమెంట్ రోడ్డుగా మార్చాలని యువకులు కోరారు. స్థానిక ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరగా ఎమ్మెల్యే త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం నాగ గోపి మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు ఎం.బి.పట్నం సర్పంచ్ కాళ్ళ ఝాన్సీ, ఎంపీటీసీ పల్లి సత్యవతి, మండల నాయకులు శెట్టి నూకరాజు, గొర్ల వరహాలబాబు, లగుడు నాగేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు బండారు నాయుడు, సచివాలయ కన్వీనర్ అడిగర్ల నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ కర్రి వెంకటరమణ, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.





**మండలంలోని వేంపాడులో జరిగిన వార్డు వాలంటీర్ల సత్కార కార్యక్రమంలో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న శాసనసభ్యులు గొల్లబాబూరావు, పట్టణ మున్సిపల్ అడ్మినిస్టేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు ఉన్న దృశ్యం.. మాజీ డిసిఎంఎస్, ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పేర్రాజు (బాబు), సురేష్ రాజు, ఏడిద నూకరత్నం (సర్పంచ్), సూరకాసుల గోవిందులు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## నర్సీపట్నం శారద నగర్ 22 వార్డులో కల్వర్టు పనులు ప్రారంభం

### హర్షం వ్యక్తం చేసిన వార్డ్ కౌన్సిలర్ దివ్య

నర్సీపట్నం, మే23, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 22వ వార్డు శారద నగర్ మొదటి లైన్లో ప్రజలకు ఇబ్బంది. కలిగిస్తున్న కల్వర్టుకు మంగళవారం మోక్షం కలిగింది. వార్డు కౌన్సిలర్ పెదిరెడ్ల దివ్య శ్రద్ధ తీసుకొని కలవర్టు సమస్యను పలు సందర్భాల్లో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత నిర్మాణంగా అధికారులు నిర్మాణాలు చేపట్టారు. సమస్య పరిష్కారం కావడంతో ఆ ప్రాంతంలో ప్రతిరోజు రాకపోకలు నిర్వహించే ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## రవాణాశాఖలో అన్ని సేవలు ఆన్‌లైనులోనే

### మరో రెండు నెలల్లో డ్రైవింగ్ టెస్, ఫిట్నెస్ టెస్ట్మ కూడా

మాధవధార, మే 23, ప్రభాతవార్త

రవాణా శాఖలో అన్ని సేవలు ఆన్‌లైనులో పారదర్శకంగా నిర్వహించబడుచున్నందున ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. మరో రెండు నెలల్లో గంభీరంలోని డ్రైవింగ్ ట్రాక్‌లో ఆటోమేషన్ పనులు, పిట్నెస్ కేంద్రం పనులు ఆటోమేషన్ పనులు కూడా పూర్తయితే అన్ని సేవలు ఆన్ లైన్ ద్వారా పారదర్శకంగానిర్వహించడం జరుగుతుందని ఇన్‌స్పెక్షన్, సెర్టఫికేషన్ కేంద్రంను 16.5 కోట్ల నిధులతో రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్మించడం పూర్తయితే 12 రకాల పరీక్షల ద్వారా పూర్తిగా యంత్రాల ద్వారానే పరీక్షలను నిర్వహించి వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికేట్ జారీ చేయడం జరుగుతుందని ఒక వేళా ఏదైనా పరీక్షలో సంబంధిత వాహనం ఫెయిల్ అయినచో, సంబంధిత మరమ్మత్తులు చేయించి మరల ఫిట్నెస్ పరీక్షకు హాజరుకావలసి ఉంటుందని రాష్ట్రంలో ఇదే మొట్ట మొదటి ఆటోమేటెడ్ ఫిట్నెస్ టెస్టింగ్ కేంద్రం అని అలానే ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లో డ్రైవింగ్ పరీక్షకు హాజరైన వ్యక్తికి అనేక కెమేరాలు, సెన్సార్ల ద్వారా పరీక్ష నిర్వహించి మోటారు వాహన తనిఖీ అధికార్ల ప్రమేయం లేకుండానే కంప్యూటర్ సిస్టం ద్వారా పరీక్ష ఫలితం నిర్ణయించడం జరుగుతుందని దీని వలన డ్రైవింగ్ టెస్ట్ పూర్తి పారదర్శకంగా ఏ విధమైన మానవ సంబంధం లేకుండా జరుపబడుతుందని రవాణా శాఖలో ఆన్‌లైన్ సేవలను హెచ్‌టిటిపిఎస్//ఏపిఆర్‌టిఎసిటిజెన్.ఈప్రగతి. ఓఆర్జీ/ ద్వారా వాహనదారులు ఆన్ లైనులోనే దరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లించడం ద్వారా పూర్తిగా పారదర్శకంగా సేవలను పొందవచ్చునని అంతేకాకుండా ఈ సేవలను రవాణా శాఖ కార్యాలయాలకు రాకుండానే దగ్గరలో ఉన్న సి.ఎస్.సి (కామన్ సర్వీసు సెంటర్) ద్వారా కూడా పొందవచ్చును. ఈ సేవలలో ఎటువంటి. ఇబ్బంది. ఎదురైనా ఆర్.టి.ఓ కార్యాలయంలో. సంప్రదించాలని ఉపరవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.

## వీసంను సత్కరించిన వేంపాడు వైకాపా నాయకులు

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త



పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ అభివృద్ధి విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్‌గా నియమించిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణను మండలంలోని వేంపాడు వైకాపా కార్యకర్తలు, నాయకులు ఘనంగా సత్కరించారు. మంగళవారం మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు ఆధ్వర్యంలో జరిగిన వాలంటీర్ల సత్కార కార్యక్రమానంతరం ఎమ్మెల్యే గొల్ల బాబూరావుచే వైకాపా నాయకులు (సొసైటీ పరిధిలో) అయినంపూడి పేర్రాజు (బాబు) కె.సురేష్ వర్మ, పాము నాగేష్, మొల్లి శ్రీను, తంగెళ్ల కృష్ణ, తోట సత్తిబాబు పేరూరి బాబ్జీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, సూర్యనారాయణ, చంద్రరావు, తూము అప్పారావులు వీసంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పిఎసిఎస్ అధ్యక్షులు సూరకాసుల గోవిందు, యలమంచిలి తాతబాబు, గోసల అప్పలనర్స, పొడగట్ల పాపారావు, రెడ్డి వరహాలు, వెదుళ్ల వెంకట రమణ, కిల్లాడ కృష్ణ, అల్లు రమణ, కురందాసు నానాజీ, వెలుల్లి శ్రీనులు, శీరం నర్సింహమూర్తి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం విద్యపై చేస్తున్న కేంద్రీకృత పెత్తందారి విధానాలు విడనాడాలి



మాధవధార, మే 23, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాల స్థితిగతులు సిలబస్ హేతుబద్ధీకరణ అనే అంశంపై ఉత్తరాంధ్ర జిల్లాల విద్యా సదస్సు అఖిలభారత విద్యా హక్కుల విద్యా హక్కు సంస్థ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో సమావేశం జరిగింది. సమావేశ అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు ఏ.సదాశివరావు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా రమేష్ పట్నాయక్, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్ పాల్గొన్నారు. సభాధ్యక్షులు సదాశివ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అధీనంలో ఉండే విద్యను కేంద్ర ప్రభుత్వం తన పెత్తందారీతనంతో అజమాయిషి చేసే విధంగా ప్రస్తుతం ఉన్న సిలబస్‌ను ఆర్ఎస్ఎస్ భావజాలానికి అనుకూలంగా మార్పు చేస్తూ అధికార దాహంతో వ్యవహరిస్తుందని, కాబట్టి విద్యను రాష్ట్ర జాబితాలో చేర్చి ప్రజా అవసరాల, ప్రజల అనుకూల విద్యా విధానాన్ని రూపొందించి ప్రజల అవసరాలను తీర్చే విధంగా రూపొందించాలి అని డిమాండ్ చేశారు. కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్ ప్రసంగిస్తూ విద్యను కాషాయీకరణ చేసి మనువాద సిద్ధాంతాలను దేశ ప్రజలపై వృద్ధి ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ప్రజలకు బాల్యం నుండి ఎక్కించి దేశ లౌకికవాద, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తద్వారా 2025వ సంవత్సరం నాటికి మనువాది సిద్ధాంతాలను పాఠ్యాంశాలుగా చేర్చి ప్రజలను ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసే ప్రక్రియను ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందని, ఈ విపత్కర పరిస్థితి నుండి చైతన్యవంతమైన ఉపాధ్యాయులు ఎదుర్కొని ప్రజలను రక్షించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులు రమేష్, పట్నాయక్ ప్రసంగిస్తూ బిజెపి ఫాసిస్టు పాలకులు 80 శాతం ప్రజలు వ్యతిరేకిస్తున్న మనో సిద్ధాంతాన్ని ప్రజల్లో సిలబస్ ద్వారా ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తున్నారని అదేవిధంగా సిలబస్ నుండి జీవ పరిణామ సిద్ధాంతం లాంటి సిలబస్‌లను తొలగించి తమకు అనుకూలమైన చారిత్రక ఆధారాలు లేని ఊహాజనితమైన పాఠ్యాంశాలను సుప్పించడం ద్వారా భావి భారత పౌరులను నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారని వీటిని తప్పనిసరిగా ఎదుర్కోవాలని కోరారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విశాఖ జిల్లా గౌరవాధ్యక్షులు ఏఎస్ నాయుడు డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మధు, ఏపీటీఎఫ్ జిల్లా బాధ్యులు ధనుంజయ రావు, వీరభద్రరావు సాయికుమార్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం

మాధవధార, మే 23, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం 50వ వార్డు మాధవధారలో గల కనకదుర్గ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు బిజెపి పార్టీలో చేరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పార్టీ కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ కాశీ విశ్వనాథరాజు, ఎం.సురేష్ బాబు ప్రభాస్ యోజన రాష్ట్ర నాయకులు కేవీ రమణ, మాధవధార బిజెపి మండల అధ్యక్షులు సనపల రామకృష్ణ, 50వ వార్డ్ బిజెపి అధ్యక్షులు కే వెంకట్రావు, బిజెపి 51వ వార్డు అధ్యక్షురాలు తమ్మినేని పద్మజ, తమ్మినేని లోహిత రావు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



**మర్రిపాలెం రైల్వే ఇనిస్టిట్యూట్, మర్రిపాలెం లే అవుట్, వార్డు 53లో స్పెషల్ ఆఫీసర్‌తో పాటు వార్డు కార్పొరేటర్, బర్కెట్ అలీ, అడ్మిన్ వెల్ఫేర్, మహిళా, కిక్ బాక్సింగ్, కరాటే కోచ్‌లో వేసవి శిబిరానికి హాజరయ్యారు. (మాధవధార, ప్రభాతవార్త)**



**మండలంలోని వేంపాడులో జరిగిన వార్డు వాలంటీర్ల సత్కార కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ను సేవ మిత్ర ఇచ్చి సత్కరిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు, వీసం రామకృష్ణ, అయినంపూడి మనరాజు, సొసైటీ అధ్యక్షులు భర్త సూరకాసులు గోవిందులు ఉన్న దృశ్యం... (నక్కపల్లి ప్రభాతవార్త)**

# మూడు జిల్లాల సర్వసభ్య సమావేశం నిర్వహణ

**- ముఖ్యఅతిధులుగా డిప్యూటీ సీఎం, ప్రభుత్వ విప్ కరణం**

**- జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర - జాయింట్ కలెక్టర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు**

విశాఖపట్నం మే 23, ప్రభాతవార్త

జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగిన అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల జిల్లా ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ హాలు నుందు నిర్వహించారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులతో పాటు మూడు జిల్లాల కలెక్టర్లు పాల్గొనకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఇలా అయితే భవిష్యత్తులో జడ్పి సమావేశాలు నిర్వహించడం సమయం వృధా అని మండిపడ్డారు. నాడు-నేడు పనులతో స్కూల్స్ బాగా అభివృద్ధి చేస్తున్నారని బోధన విధానంలో మార్పు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలోకి విద్యార్థులు చేరేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జెడ్పీటీసీ నూకరాజు మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో టెన్త్ పరీక్షల్లో పూర్తిగా వెనకబడడానికి కారణాలపై అధికారులతో విచారణ జరిపించాలన్నారు. లక్షలు జీతాలు తీసుకున్న ఉపాధ్యాయులు అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారో తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి వైద్యానికి వచ్చే వారికి కేజీహెచ్ లోని ఎస్టీ సెల్‌లో ఉండే అధికారులు సక్రమంగా వచ్చే వారికి కేజీహెచ్‌లోని ఎస్టీ సెల్‌లో ఉండే అధికారులు సక్రమంగా త్వరితగతిన స్పందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విద్య, వైద్యం, హౌసింగ్, పంచాయితీరాజ్ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, వ్యవసాయం, ఈపీడీసీఎల్, ఐసిడిఎస్ తదితర శాఖల సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో విశాఖ, అనకాపల్లి జాయింట్ కలెక్టర్లు,ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాని,ఉమ్మడి జిల్లా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్ సీఈవో శ్రీరామ్మూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేయాలి

**5వ పేజీ తరువాయి**

చేరువ కావాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా అందరికీ అవకాశం రాదని మంచిగా ఉంటేనే బట్టకాల్చి మీద వేసే రోజులివని చెప్పారు.ప్రజలతో మమేకమై మేయర్ కార్పొరేటర్లు, నిత్యం వార్డులో పర్యటించాలని ఆదేశించారు. విశాఖ నగరానికి అనేక అనుకూలతలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన అనేకమంది ఉన్నారని గొప్పనగరంగా మార్చే బాధ్యత కార్పొరేటర్లు మీద ఉందని తెలిపారు. కాబోయే రాజధాని నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఎమె ్మల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త విఎంఆర్డిఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, అక్కరమాని వెంకటరావు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పది క్వింటాళ్ల గంజాయి పట్టివేత



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

గంజాయి రవాణాను ఎంత కట్టడి చేద్దామన్నా ఏదో ఒక మార్గంలో చేరాల్సిన చోటుకి చేరుతూనే ఉంటాయి. విశాఖ నగరం మీదుగా ఇతర రాష్ట్రాలకు గంజాయి రవాణా అవుతున్న నేపథ్యంలో విశాఖ పోలీసులు ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈమేరకు ఒడిశా, అల్లూరి జిల్లా బోర్డర్ నుంచి గంజాయిని దిగుమతి చేసుకుని విశాఖ మీదుగా తమిళనాడు రవాణా చేస్తున్న ఓ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వీటికి సంబంధించిన వివరాలు మంగళవారం సిటీ పోలీస్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పోలీస్‌కమిషనర్ డాక్టర్ పిఎం.త్రివిక్రమవర్మ వెల్లడించారు.



ఒడిశా, అల్లూరి జిల్లా ప్రాంతంలో భారీ ఎతున గంజాయి కొనుగోలుచేసి చింతపల్లి నుండి వ్యాన్‌లో విశాఖ మీదుగా రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వేసారు. ఆనందపురం వేములవలస ఫ్లైఓవర్ బ్రిడ్జి, వైజంక్షన్ వద్ద మంగళవారం ఉదయం కాపుకాసి అటుగా వస్తున్న వాహనాలను తనిఖీ చేసారు. ఈ మేరకు ఓ వ్యాన్‌లో నలభై కేజీల చొప్పున 25 బ్యాగుల్లో పది క్వింటాళ్ళ గంజాయిని తరలిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. దీంతో గంజాయి కలిగిన వ్యానను స్వాధీనం చేసుకుని నిందితులను రోలుగుంట మండలం అనకాపల్లికి చెందిన చెల్లూరి మోహనకృష్ణ అలియాస్ సూర్యానారాయణ, అలియాస్ సూర్యబాబు (28), చింతపల్లికి చెందిన అనపర్తి ప్రసాద్(34), పల్లెల లోరాజు (40), వంతల రాజుబాబు (31),వంతల సూరిబాబు (27)లను అదుపులోనికి తీసుకున్నారు. వారి నుండి వెయ్యి కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంజాయిని తమిళనాడు ప్రాంతానికి తరలిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

**చోరీ కేసులో నిందితులు అరెస్టు**

అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి ప్రవేశించి చోరీలకు పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఎన్ఏడి జంక్షన్, వానవే ప్యారడైజ్ అపార్ట్‌మెంట్‌లో డాక్టర్ బిఎస్ సాహిత్య కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఈనెల 6న అందరూ నిద్రిస్తున్న సమయంలో తెల్లవారు జామున దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు.దీంతో బాధితుడు పోలీసులను ఫిర్యాదుచేశారు. రంగంలోకి దిగిన పోలీసులు సిసి ఫుటేజీలు,వాహన నెంబర్ల ఆధారంగా చోరీకి పాల్పడిన శివాజీ పాలెం ప్రాంతానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగ షీలా అనీల్‌కుమార్‌ను అదుపులోనికి తీసుకున్నారు. అతని నుండి 180 గ్రాముల బంగారంతోపాటు పావుకేజీ వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం ప్రధాన నిందితుడు అనీల్‌కుమార్‌కు సహకరించిన శ్రీకాకుళం చెందిన తట్టా లక్ష్మణరావు అలియాస్ లక్ష్మణ్ (49), శివాజీ పాలెంకు చెందిన శీలా రమణి (50), గురుపావు గురుమూర్తి (39)లను అరెస్టు చేసారు. కేసును ఛేదించిన క్రైమ్ నార్త్ సబ్‌డివిజన్ సిఐ దుర్గాప్రసాద్ బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మతోపాటు డిసిపి-1 విద్యాసాగరనాయుడు, క్రైమ్ డిసిపి నాగన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రవాణా అడ్డుకట్టకు చర్యలు చేపట్టండి

**-రోడ్డుప్రమాదాల నియంత్రణపై దృష్టిపెట్టండి -రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉండాలి**

**-మహిళల కేసుల్లో జాప్యం వహించవద్దు -నెలవారీ నేరసమీక్ష సమావేశంలో సిపి త్రివిక్రమవర్మ**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

గంజాయి ఇతర డ్రగ్స్ రవాణాను పూర్తిగా నియంత్రించేందుకు తగు చర్యలు చేపట్టాలని విశాఖనగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతపై దృష్టిసారించాలని, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టేలా, ట్రాఫిక్‌రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌పరిధిలో యాక్టివ్‌గా ఉన్న రౌడీషీటర్ల వివరాలు, వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరాతీసారు. ముఖ్యంగా మహిళా సంబంధిత కేసుల్లోజాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో వారితోవ్యవహరించాలన్నారు. నైట్‌బీట్,పెట్రోలింగ్ చేసే అధికారులు సిబ్బంది ఎటువంటి స్పీడ్ డ్రైవింగ్ లేకుండా విధులు నిర్వహించాలన్నారు. ఫోక్సో కేసులపై ఆరాతీశారు. క్రైమ్‌రేట్ తగ్గుముఖం పట్టేలా రాత్రిపూట నిఘా మరింత పటిష్టపరచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ సిస్టమ్‌ను పూర్తిగా శాంతిభద్రతలు, క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తే నిందితులను మరింత వేగంగా గుర్తించవచ్చునన్నారు. ఎస్ఈబి బృందాలుగా ఏర్పడి విద్యాసంస్థల వద్ద నిఘా ఉంచాలని, ప్రముఖ ప్రాంతాలలో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కలి ్పంచాలన్నారు. బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌వంటి కార్యక్రమాలు నగరంలో ఎక్కడా జరగకుండా నిరోధించాలన్నారు. లోక్‌అదాలత్‌లో గతంలోవంటే మరిన్ని కేసులు ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, కారణాలు తెల్సుకున్నారు. వాటిని తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.

## స్వర్గీయ పి.అప్పలనరసింహంకు ఘన నివాళి

**5వ పేజీ తరువాయి**

నరసింహం విగ్రహానికి విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పివిజిఆర్ నాయుడు (గణబాబు) హాజరై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుని ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఐదుగు బలమైన వర్గాలకు ఎంతో మేలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నేటితరం నడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్,టీడీపీ నాయకులు శరగడం రాజశేఖర్, బొమ్మిడి రమణ, గల్లా చిన్న, పెంటకోట అజయ్, నక్కా లక్ష్మణరావు, దొప్ప సన్యాసిరావు, నారిపల్లి సత్యారావు, డి శ్రీను, పాలిమేర సీతారామ్ మాలిజాలు, పీలా పీలతిలక్ పాలమర్శెట్టి కిరణ్ పిళ్ల నూకరాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం -వినోదం

**చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిబిరం -వివిధ రకాల ఆటపాటలపై శిక్షణ -హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు**

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త



వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయాల వైపు పరుగులు పెడుతున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని ఈనెల 8 నుండి జూన్ 11 వరకు విద్యార్థులు విజ్ఞాన ప్రత్యేక వేసవి శిబిరానికి శ్రీకారం చుట్టింది. చిన్నారులకు విజ్ఞాన వినోదం పంచడానికి గ్రంథాలయాలు వేదికలయ్యాయి. వేసవి సెలవులంటే పిల్లలకు సందడే సందడి. ఎండ వానల్లో తిరుగుతూ, ఆటపాటలతో సందడి చేస్తూ ఊర్లకు వెళుతూ ఎంతో సంతోషంగానూ ఆనందంగా గడుపుతుంటారు. అయితే గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరంలో విజ్ఞానం వినోదం అందిస్తుండడంతో చిన్నారులు ఆకర్షితులయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాలు మేరకు చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విద్యార్థులు విజ్ఞాన వేసవి శిబిరం కార్యక్రమానికి విశేష స్పందన కనబడుతుంది. ఈ శిబిరంలో చిన్నారులకు కథలు చెప్పడం స్పోకెన్ ఇంగ్లీషు పద్యపఠనం పేపరు క్రాఫ్ట్ చిత్రలేఖనం పెయింటింగ్ చదరంగంపై శిక్షణ రిసోర్స్ పర్సన్‌ల ఆధ్వర్యంలో ఇస్తున్నారు. నక్కపల్లి హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఈ వేసవి శిబిరానికి సంబంధించి పలు సూచనలను ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు. రోజుకొక అంశంపై చిన్నారులకు తర్ఫీదు నిస్తున్నారు. ఆటపాటలతో పాటు చదువును నేర్పిస్తున్నారు. నీతికథలు చెప్పడంతో పాటు వివిధ అంశాలను నేర్పుతూ వారిలో ఉత్సాహాన్ని నింపుతున్నారు.

**అందుబాటులో పుస్తకాలు.........**

విద్యార్థులు కోసం సుమారుగా 800 పుస్తకాలను అందుబాటులో ఉంచారు. నీతికథలు, దేశనాయకుల జీవిత చరిత్రలు తెలుగు పద్యాలు సాహిత్తం స్పోకెన్ ఇంగ్లీషు జనరల్ నాలెడ్జ్ బొమ్మలు పుస్తకాలు చిట్టి కథలు వంటి పుస్తకాలు అందుబాటులో ఉంచారు. వారానికి రెండు సార్లు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు చిన్నారులకు అర్ధమయ్యే రీతిలో పద్యపఠనం పుస్తక సమీక్షలు కథలు చదివించడం వంటివి చేపడుతున్నారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా నేర్చుకుంటున్నారు. విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తున్నారు.

**మా పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంది**



గ్రంథాలయంలో వేసవి శిబిరానికి మా పిల్లలను ప్రతీరోజూ క్రమం తప్పకుండా పంపిస్తున్నాము. ఇక్కడ ప్రతీరోజూ నీడపట్టున ఉండి విజ్ఞానంతో పాటు వినోదదాయకమైన ఎన్నో అంశాలను నేర్పిస్తున్నారు. అందుబాటులో బాటులో ఉండడంవలన రోజూ అనేక పుస్తకాలు చదువుతున్నారు. ప్రతీరోజూ గ్రంథాలయానికి వెళ్ళడంవలన మా పిల్లలులో చురుకుదనం వచ్చింది.

**-మీసాల లక్ష్మీ, హైస్కూలు విద్యాకమిటీ మెంబరు, చినదొడ్డిగల్లు**

**చాలా నేర్చుకున్నాను**



వేసవి శిబిరంలో చాలా నేర్చుకున్నాను. చెస్, క్యారమ్స్ ఆడడం వచ్చింది. కథలను చెప్పడం, పద్యాలను నేర్చుకోవడం, స్పోకెన్ ఇంగ్లీషు చిత్రలేఖనం పేపరుక్రాఫ్ట్ మొదలైనవి నేర్చుకున్నాను. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరం వలననే ఇవన్నీ నేర్చుకున్నాం. చాలా ఆనందంగా ఉంది. పాఠశాలలు తెరిచాక మా ఉపాధ్యాయులకు మేము నేర్చుకున్న అంశాలను చెబుతాను.

**కట్టా హేమ, ఏడవతరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చినదొడ్డిగల్లు**

**వేసవి శిరం విద్యార్థులకు వరం**



వేసవి శిబిరం విద్యార్థులకు వరం. జిల్లా గ్రంథాలయ సంస్థ వేసవి శిబిరం పేరుతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం గా ఉంది. చిన్నారుల నుండి విశేష స్పందన కనబడుతుంది. 35 రోజులపాటు రోజుకొక అంశంపై శిక్షణ నిచ్చి వారిలో నిగూఢంగా ఉన్న సృజనాత్మక జ్ఞానాన్ని వెలికితీయడానికి ఇది దోహదపడుతుంది. విద్యార్థులు ఆసక్తి మేరకు పద్యపఠనం, పుస్తక సమీక్షలు, తదితర అంశాలపై శిక్షణను ఇస్తున్నాను. చినదొడ్డిగల్లు గ్రామం లో ఈ వేసవి శిబిరం కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి జనార్ధన్‌కు అభినందనలు.

**ఎన్.వి.ఎస్.ఆచార్యులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నక్కపల్లి**

**అందుబాటులో 800 పుస్తకాలు**



వేసవి శిబిరంలో భాగంగా 800 పుస్తకాలను అందుబాటులో ఉంచాము. జగనన్న ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమానికి ప్రాధాన్యత నిస్తున్న దృష్ట్యా ఆంగ్ల మాధ్యమం పుస్తకాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి రిసో ర్స్ పర్సన్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ నందిస్తున్నాము. ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. జూన్ 11 వేసవి శిబిరం ముగింపు రోజున విజేతలను బహుమతులను ప్రశంసా పత్రాలను అంద జేస్తాము. ప్రతీరోజు చిన్నారులకు బిస్కెట్లు త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నాము. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఎప్పటికప్పుడు సూచనలను అందిస్తున్నారు. వారందరికీ ధన్యవాదాలు.

**-జనార్ధన్ గ్రంథాలయాధికారి, శాఖాగ్రంథాలయం, చినదొడ్డిగల్లు**

## గంజాయి మాఫియా గుట్టురట్టు

గూడెంకొత్తవీధి, మే 22, ప్రభాతవార్త

మండలంలో దారకొండ సమీపంలో మాయాబజార్ సమీపంలో భారీ ఎత్తున గంజాయి పట్టుబడింది. వివరాల్లోకి వెళితే సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు ముందుగా అందిన సమాచారంతో మాయా బజారు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేపడుతుండగా ఒరిస్సా ప్రాంతమైన చిత్రకొండ గ్రామం వైపు నుండి ఏపీ 31 ఇఏ 4919 అనే రిజిస్ట్రేషన్ నెంబర్ గల బొలెరో వాహనం, ఏపీ 03 టిఇ 0246 మినీ వ్యాన్, ఏపీ 31 బిహెచ్ 8118 వ్యాగన్‌ఆర్ కారు వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులను గమనించి వాహనాలు మళ్లించి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి పట్టుకొని వాహనాలు తనిఖీ చేయగా అందులో 317 (రెండు కేజీల చొప్పున) పేకట్లలో 633 కేజీల ఎండు గంజాయి 2,55, 250 నగదు, 5 చరవాణిలను స్వాధీనం చేసుకొని గూడెంకొత్తవీధి మండలం మాలిగూడ గ్రామానికి చెందిన కొర్ర లక్ష్మణ్(30) దుప్పులవాడ పంచాయితీ కోరపల్లి గ్రామానికి చెందిన గంపరాయి నారాయణ(33) ముళ్ళుమెట్ట గ్రామానికి చెందిన సాగిన గోపాలకృష్ణ(28) దామనాపల్లి గ్రామానికి చెందిన కొర్ర మోహన్ రావు (29) జి.మాడుగుల మండలం కే.కోడపల్లి గన్నేరుపుట్టు గ్రామానికి చెందిన కిల్లో మధు(25)లకు పట్టుకొని విచారణ చేపట్టగా మాలిగూడ గ్రామానికి చెందిన లక్ష్మణ్ గంజాయి కొనుగోలుకై కోరపల్లి గ్రామానికి చెందిన నారాయణకు సంప్రదించగా, కొంతమంది వ్యక్తుల సహాయంతో ఒడిశా ప్రాంతంలో కొనుగోలు చేసి నర్సీపట్నం మీదుగా మైదాన ప్రాంతాలకు ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రయత్నంలో పట్టుబడ్డారని మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు నిందితులను అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ నేతృత్వంలో కోర్టుకు హాజరు పరుస్తామని సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకొనుటకు ప్రతిభ కనబరిచిన జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ శ్యామ్, సోనియా, కానిస్టేబుల్స్ దుర్గ ప్రసాద్, శ్రీనులను అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు.

## పద్మనాభంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపుపై మహా ధర్నా

పద్మనాభం, మే 23, ప్రభాతవార్త




విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపుపై మహా ధర్నాను నిర్వహించడం జరిగింది ముందుగా పద్మనాభం జంక్షన్ నుండి భారీ ర్యాలీగా కార్యకర్తలు హోరెత్తిన నినాదాలతో సబ్ స్టేషన్ వద్దకు చేరుకుంటా జరిగినది అక్కడ కరెంటు కోతలు పోవాలంటే జగన్మోహన్ రెడ్డి దిగిపోవాలని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాల లో 57,000 కోట్ల అదనపు విద్యుత్ ఛార్జీలను ప్రజల నెత్తిపై రుద్దుట జరిగిందని అదేవిధంగా రైతులకు స్మార్ట్ మీటర్ల పేరుట ఉరితాడు బిగిస్తున్నారని అప్రగటిత కోతలతో ప్రజల విలవిలాడుతున్నారని మహాధర్నాలో తెలిపారు భారీగా కార్యకర్తల రావడంతో సబ్ స్టేషన్ వద్ద వకింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి సామాన్య ప్రజల నేతిపై వేసిన సర్చార్జీలు పేరుట పెను భారాన్ని తగ్గించి న్యాయం చేయాలని కోరారు. పద్మనాభం మాజీ ఎంపీపీ కే లీలావతి మాజీ జడ్పిటిసి కేదాము కృష్ణాపురం ఎంపీటీసీ కే లక్ష్మీ నాయుడు మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు మాజీ సర్పంచ్ పాండ్రంగి అప్పలనాయుడు మాజీ సర్పంచ్ ఆర్ సన్యాసిరావు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కే సుమంత్ నాయుడు పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



**ఆంధ్రా యూనివర్సిటీ సంస్కృత విభాగంలో పరిశోధన చేసిన పంచాంగం రవి తేజకి డాక్టరేట్ లభించింది. ఆచార్య కే.ఏడు కొండలు పర్యవేక్షణలో సప్త ద్వీపా వసుంధర మహాపురాణాని అనుస్రుత్య ఏకం అధ్యయనం అనే అంశంపై విజయవంతంగా పరిశోధన చేసినందుకుగాను ఈ డాక్టరేట్ లభించింది. ఏయూ వీసి ఆచార్య పి.జి.వి.డి. ప్రసాద్ తన ఛాంబర్‌లో పంచాంగం రవి తేజకు పిహెచ్.డి ప్రొసీడింగ్స్ అందించి అభినందించారు. ఇతర ఆచార్యులు పరిశోధన విద్యార్థులు రవితేజను అభినందించారు. (మాధవధార, ప్రభాతవార్త)**

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

పాడేరు, మే 22, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బం దీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులకు అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాడేరు డివిజన్ పరిధిలో 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30గంటల నుండి 5.30గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమై పోలీస్ భద్రత, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యం, బల్లలు ఏర్పాటు చేయాలని సూచించారు. మెరుగైన పారిశుధ్యపు పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రథమ సంవత్సరం 3177, ద్వితీయ సంవత్సరం 2187 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు.

**13 పరీక్షా కేంద్రాలు...**

కొయ్యూరు మండలంలో ఎపిటిడబ్ల్యూరీఆర్ జూనియర్ కళాశాల (బాలురు), అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, అరకువ్యాలీ ఎపిటిడబ్ల్యూరీఆర్ జూనియర్ కళాశాల (బాలురు) అరకువ్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముంచంగి పుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెదబయలు ఎపిటిడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల (ఎస్టీ బాలురు), హకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాడేరు ఎపిటిడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల (బాలికలు), జి.మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల, అప్పర్ సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, జి.కె.వీధి ఎపిటిడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల (ఎస్టీ బాలికలు) కళాశాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సమావేశంలో డి.ఐ.ఇ.ఓ, ఎన్.బెన్న స్వామి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పి.వి.ఎన్. మూర్తి, బి.ఆర్.వేద వ్యాస్, జిల్లా పంచాయితీ అధికారి టి.కొండల రావు, పోస్టల్ సూపరింటెండెంట్ మురళి, ట్రాన్స్‌కో ఎడి ఇ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యం : అవంతి

భీమునిపట్నం, మే 24, ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి నాలుగో వార్డ్‌లో బోర రామకృష్ణ యాదవ్ ఆద్వర్యంలో జేవి అగ్రహారంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకి పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి ఆత్మీయ సాదర స్వాగతం పలికి ఘనంగా నిర్వహించడం జరిగింది. పర్యటనలో భాగంగా వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు పాలన నాలుగు ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా బోర రామకృష్ణ యాదవ్ ఆద్వర్యంలో కేకు కటింగ్ అవంతి చేతులు మీదుగా చేసి స్థానిక ప్రజలకు స్వీట్స్ బాక్స్‌లు అందించారు. మొదటి రోజు పర్యటనలో బాగంగా 480 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను అవంతి వివరించడం జరిగింది. అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని ఇప్పుడు పేదలకు పెత్తందారులకి మధ్య జరుగుతున్న యుద్ధం అని రాజన్న రాజ్యం జగనన్నతో సాద్యం అనేలా ముఖ్యమంత్రి జగన్ పాలన ఉందని మనకి ఏదైనా అవసరం ఉంటే ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి నుంచి మన వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వచ్చేలా చేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మీరంతా ఆయన వెంట ఉండాలని గత ప్రభుత్వాలు ఉన్నోడికి కొమ్ము కాస్తే వైసిపి ప్రభుత్వం పేదల పక్షపాతి అయి ప్రతీ పేద మధ్య తరగతి వాడి కళ్ళల్లో ఆనందమే చూడటమే లక్ష్యంగా పని చేస్తుందని మహిళలకు అన్ని విధాలా పెద్దపీట వేసిందని మీరంతా ఆయన పక్షాన నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీని గెలిపించి మరింత మంచి పాలన అందించడానికి తోడ్పాటు ఇవ్వాలని మాట్లాడారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి, శాసనసభ్యులు అవంతి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే పాలన అందింస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కాలనీలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అవంతి అడగగా జేవి అగ్రహారం ఎస్సి కోలనీ కొయ్యపేట, ఈత పేటలో ఎస్సి కోలనీలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యార్థం ఇంటింటికి కొళాయిలు నిర్మాణం చేపట్టాలని, చందక వారి కళ్ళాలలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు అందలేదు వీలైతే కారణాలు సమస్య తీర్చి పథకాలు అందేలా చేయాలని, సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలు పరిష్కారంకి శ్రీకారం చుట్టిన అవంతి కి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వార్డు వైసిపి శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ‘నీతి ఆయోగ్’ సహకారంపై సమీక్ష జరిపిన సిఎం జగన్

# గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంపై ఉన్నతాధికారులతో చర్చలు

**విజయవాడ,మే23, ప్రభాతవార్తప్రతినిధి:**నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న అంశాలపై ఏపీ సీఎం జగన్ సమీక్షించారు.ఈ నెల 27న కేంద్రం నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ఢిల్లీలో నిర్వహిస్తుంది.ఈ సమావేశానికి సీఎం జగన్ రాష్ట్రం తరపున హాజరవుతారు.ఈ సందర్భంగా ఆయన తన క్యాంపు కార్యాలంలో అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు.నీతి ఆయోగ్ సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలు,రాష్ట్రానికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం తదితరంశాలపై సీఎం జగన్ అధికారులతో చర్చించారు.వికాస్‌భారత్,ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాలు- పెట్టుబడులు, వ్యాపార వర్గాలకు సులభతరమైన విధానాలు, మహిళాసాధికారత, ఆరోగ్యం, పౌష్టికాహారం, నైపుణ్యాభివృద్ధి,గతిశక్తి ఏరియా డెవలప్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై నీతి ఆయోగ్ పాలక మండలిలో కీలక చర్చ జరుగుతుంది.ఈ చర్చలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాభివృద్ధిలోను వివిధ అంశాల్లో సాధించిన ప్రగతిని వివరించడంతో పాటు కేంద్రం నుంచి సహాయాన్ని కోరుతుంది.అదేలా ఉండాలనే అంశంపై సీఎం జగన్ అధికారుల నుంచి సూచనలు తీసుకున్నారు.ఆయా అంశాలకు సంబంధించి నివేదికను రూపొందించాలని ఆదేశించారు.104 వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, విలేజీ క్లినిక్‌ల మధ్య అనుసంధానం ద్వారా కార్యక్రమం ఎలా విజయవంతగా సాగుతుంది గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తారు.ఫ్యామిలీ డాక్టర్, ఎన్‌సీడీఎస్‌ల నియంత్రణ, ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో నాడు,నేడు,తల్లులు,పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ,ఆస్పత్రుల్లో సరిపడా సిబ్బందిని నియమించడం తదితరంశాలు,ఆరోగ్యం, పౌష్టికాహారం రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన చారిత్రాత్మక మార్పులను నీతి ఆయోగ్ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వివరించనున్నది, నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులతో సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి కీలకాదేశాలు ఇచ్చారు.ఈ సమావేశానికి సీఎస్ జవహర్‌రెడ్డి , పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి వ్యవసాయ, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం తిరుమల కృష్ణబాబు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి,కోటేశ్వరరావు, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్‌కుమార్, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్, వైద్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె.నివాస , స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీ డాక్టర్ వినోద్‌కుమార్, సీసీఎల్‌ఏ సెక్రటరీ ఏఎండీ ఇంతియాజ్,మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి విజయసునీత ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుదిబండ

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు తలమానిక కాదు, తెలంగాణాకు గుదిబండ అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆమె మంగళవారం ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రజలకు జీవధాన కాదు, నీ కుటుంబానికి కమీషన్ల ధార తెలంగాణ ఖజానాకు కన్నీటి ధార అన్నారు. కాళేశ్వరం అంటే తండ్రికొడుకులు, ఎప్పుడు కమీషన్లు కావాలన్న వాడుకునే ఏటిఎం అన్నారు. దేశాలు దాటి పచ్చి అబద్దాలు వల్లించినంత మాత్రాన అవి నిజాలు కావన్నారు. ప్రాజెక్టు ఇంజనీరింగ్ అద్భుతం కాదని, అది పెద్ద వైఫల్యం అన్నారు. మీలాంటి పనిమంతులు పందిరి వేస్తే కుక్క తోక తగిలి కూలినట్లు గాలివానకే కూలిన కట్టడం అన్నారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని ఎకరాలకు సాగునీరు ఇచ్చారో మీకే తెలియని అయోమయ పరిస్థితి అన్నారు. కమీషన్ల కాళేశ్వరంపై ఎవరి మాట నిజం? ఎవరి మాట అబద్ధం అన్నారు.తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నట్లు అంటూ ప్రశ్నించారు. వైట్ ఎలిఫెంట్‌లా మారిన కాళేశ్వరంపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**రాష్ట్రంలో ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ వైఎస్సార్‌టిపి**

తెలంగాణలో ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ వైఎస్సాఆర్‌టిపి అని ఆ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డికి సొంత పార్టీలోనే అభద్రతాభావం ఉంద న్నారు. బండి కాంగ్రెస్‌ది, డ్రైవర్ టిడిపిది అన్నారు. కాంగ్రెస్ అంటేనే వైఎస్ఆర్ అన్నారు. షర్మిల కాంగ్రెస్‌కి దగ్గర అవుతుందనే భయం రేవంత్‌కు ఉందన్నారు. మేము కాంగ్రెస్‌తో పొత్తు అనే అంశం ఇప్పటి వరకు ప్రకటన చేయలేదన్నారు.

# సిట్జర్లాండ్‌లో పాట చిత్రీకరణ

మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మూవీ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతంయూనిట్ ఓ పాట చిత్రీకరణ కోసం స్విట్జర్లాండ్‌లో ఉన్నారు. చిరంజీవి , తమన్నాపై ఓసాంగ్‌నుగ్రాండ్‌గా చిత్రీకరించారు.. ఈ పాటకు సంబంధించిన విశేషాలను స్వయంగా మెగాస్టార్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌లోతెలిపారు.. స్విట్జర్లాండ్‌లో కళ్లు చెదిరే అందాలతో మైమరపించే లొకేషన్స్‌లోభోళాశంకర్ కోసం తమన్నాతో ఆటపాట ఎంతో ఆహ్లాదకరంగా జరిగింది.. ఈ పాట ప్రేక్షకులను మరింతా అభిమానులందరినీ మెప్పిస్తుందని



చెప్పగలను.. త్వరలోనే మరిన్ని సంగతులు పంచుకుందాం.. అప్పటిదాకా ఈ చిరు లీక్స్ పిక్స్ అంటూ లొకేషన్ స్టిల్స్‌ను మెగాస్టార్ షేర్‌చేశారు.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. క్రియేటివ్ కమర్షియల్స్‌తోకలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ సమపాళ్లలో ఉండనున్నాయని.. తమన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా కన్పించనుంది.. సుశాంత్ లవర్‌బాయ్ పాత్రలో నటిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

**సీనియర్ నటుడు నరేష్ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. యూనిక్ కథతో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు.. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మించారు. ఈనెల 25న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన పవిత్ర లోకేష్ మీడియాతో మాట్లాడారు.**



## మంచి ఎంటర్‌టైన్‌మెంట్ హై ఎమోషన్స్....

**చాలా విరామం తర్వాత మళ్లీ పెళ్లిలో మళ్లీ హీరోయిన్‌గా చేయటం ఎలా అన్పించింది?**

నా కెరీర్ ప్రారంభం నుంచి పాత్రలపై దృష్టిపెట్టాను గానీ హీరోయిన్‌గానే చేయాలని ఎపుడూ అనుకోలేదు.. నా కెరీర్‌మొదల్లోనే సు ప్రసిద్ధ దర్శకుడు గిరీష్ గారు నన్ను హీరోయిన్‌గా ఏసి రెండు సినిమాలు చేయటం నాఅదృష్టం.. తర్వాత నాకు వచ్చిన,నచ్చిన పాత్రలు చేసుకుంటూ వచ్చాను.. మళ్లీ పెళ్లి లోప్రధానపాత్రలో నటించాను.. నరేష్‌గారుచెప్పినట్టు , హీరో, హీరోయిన్ అనుకుంటే హీరో హీరోయిన్ అనుకోవచ్చు.. ఎలా కన్సిడర్ చేస్తారనేది మీ ఇష్టానికి వదిలేస్తున్నానను.

**మళ్లీ పెళ్లి బయోపిక్ అనుకోవచ్చా?**

బయోపిక్ అనేది చాలా పెద్ద వర్డ్.. మళ్లీ పెళ్లి కథ సమాజానికి అద్దం పడుతుంది.. ఇలాంటి పరిస్థితులు , ఆలోచనలు సమాజంలోఉన్నాయి... ఆడియెన్స్ తప్పకుండా కనెక్ట్ అవుతారు..

**మళ్లీ పెళ్లి సినిమా మీరు చేయటానికి కారణం?**

ఎమ్మెస్ రాజుగారు ఈ కథచెప్పినపుడు నచ్చింది.. నరేష్‌గారు, నేను కలిసి చేస్తేనే ఇది బాగుంటుందని అన్నారు. మా ఇద్దరికీ నచ్చి ఈసినిమా చేశాం..

**ఇందులో చాలా బోల్డ్ కంటెంట్ ఉంటుందని రాజుగారు చెప్పారు కదా?**

మనం సమాజంలో కొన్ని కండీషన్స్ పెట్టుకుని ఉంటాం.. దాన్ని దాటితే బోల్డ్ అంటాం.. ఈ రకంగా చూసుకుంటే ఇందులో చాలా బోల్డ్ ఉంటుంది.

**జీవితంలో ఫస్ట్‌హాఫ్ కంటే సెకండాఫ్ బావుండాలనే సందేశం లాంటిది ఇస్తున్నారా?**

ఇలాంటి సందేశం అయితే ఉంది.. ఎవరైనా అదే కోరుకుంటారు కదా..

**మళ్లీ పెళ్లి .. అనే పదాన్ని సమాజం ఇప్పటికీ తక్కువగానే చూస్తుంది. దీనిపై మీ అభిప్రాయం?**

ఇదొకకటే కాదు సమాజంలో చాలా నిబంధనలు ఉంటాయి.. అయితే సమాజంలో ఎవరు ఎవరిని సరిచేయలేరు.. ఎవరి ఆలోచన, అభిప్రాయాలతో వాళ్లు ఉంటారు... మా విషయంలో కొన్ని సంఘటనలు జరిగాయి... నా విషయానికొస్తే.. కొందరు పరిస్థితులను అడ్డుపెట్టుకుని చాలా తప్పుగా చూశారు.. నా వ్యక్తిత్వం, నా కెరీర్‌పై బ్లాక్‌మార్క్ పెట్టాలని చూశారు.. దీని నుంచి బయటికి రావటం చాలా కష్టం.. నేను ఒంటరిగా ఉంటే ఆత్మహత్య చేసుకోవాలి లేదా ఇంట్లో కూర్చోవాలి... నేను బయటికి వచ్చానంటే కారణం నరేష్‌గారు.. నా వెనుక బలంగా నిల్చున్నారు.నేను ఉన్నానని చెప్పారు.. దేనికీ భయపడలేదు.. నేను ఒక్క అడుగు వెనకి వేసినా పరిస్థితి దారుణంగా ఉండేది.. నరేష్‌గారు చాలా సపోర్ట్‌చేశారు.

**ఈసినిమా గురించి ప్రేక్షకులకు ఏం చెబుతారు?**

చాలా మంచి మ్యూజిక్ ఉంది.. సినిమానుచాలా అద్భుతంగా ప్రజెంట్ చేశాం.. కథ పరంగా సమాజంలోని పరిస్థితులను డీల్ చేశారు. కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్, హై ఎమోషన్స్ ఉన్న చిత్రం మళ్లీ పెళ్లి.. ప్రేక్షకులు చాలా ఆసక్తికరంగా చూసి ఎంజాయ్ చేస్తారు.

**కొత్త ప్రాజెక్టులు?**

ఒక కన్నడ సినిమా చేస్తున్నాను. అలాగే నితిన్ మూవీలో చేస్తున్నాను. ఇంకొన్నికథలు వింటున్నాను.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జీరో బడ్జెట్ మూవీ 'గండ'




జీరో బడ్జెట్‌తో సినిమా సాధ్యమా? అంటే సాధ్యమే అంటూ వారణాశి సూర్య ఓ వినూత్న ప్రయోగానికి తెరతీస్తూ ఈజీ మూవీస్ బ్యానర్‌పై గండు అనే చిత్రాన్ని తెరకెక్కించారు.. జీరో బడ్జెట్ పాలిటిక్స్ ప్రారంభించిన పవన్‌కల్యాణ్ , స్ఫూర్తితో జీరో బడ్జెట్ మూవీని తెరకెక్కించామని దర్శకుడు వారణాసి సూర్య అన్నారు.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. ప్రముఖ రచయిత శివశక్తి దత్త ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. వారణాశి సూర్య చేస్తున్న జీరో బడ్జెట్ చిత్రం గురించి ఆశ్చర్యపోయానని, ఆ తర్వాత ఆనందించానని అన్నారు. ఈసినిమా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.. దర్శకుడు వారణాశి సూర్య మాట్లాడుతూ, తెలుగు సినిమా చరిత్రలో మొదటి జీ రోబడ్జెట్ మూవీ అన్నారు.. మా టీం అంతా కొత్తవారే అన్నారు. కంటెంట్‌ను నమ్ముకుని సినిమా తీశామన్నారు.. అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.



న్యూ ఫొటో షూట్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్

# 'బ్రో' నుంచి సాయిధరమ్‌తేజ్ ఫస్ట్‌లుక్



పవన్‌కల్యాణ్, సుప్రీమ్ హీరోసాయిధరమ్‌తేజ్ మొదటిసారి కలిసి నటిస్తున్న చిత్ర బ్రో.. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీ స్టూడియోస్‌తో కలిసి టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈచిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తు న్నారు.. అభిమా నులతో పాటు ప్రేక్షకుల్లోనూ ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి..తాజాగా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. బ్రోమూవీలో మార్క్ అలియాస్ మార్కండేయులు అనే పాత్రలో సాయిధరమ్‌తేజ్ కనువిందు చేయ నున్నారు.. తెల్ల దుస్తులు, ధరించి ఫస్ట్‌లుక్‌లో ఎంతో అందంగా కన్పిస్తున్నారాయన.. జూలై 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలోవిడుదల కానుంది. ప్రస్తుతం నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. దాదాపుచిత్రీకరణ పూర్తయింది.. చివరి షెడ్యూల్ జరుగుతోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'జస్ట్ థ్రిల్ అండ్ చిల్'





రకుల్‌ప్రీత్‌సింగ్, విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్, మేఘా ఆకాష్, రెబ్బాజాన్, మంజియా మోహన్ వంటి స్టార్ నటులు కలిసి నటించిన హారర్ థ్రిల్లర్ మూవీ భూ.. జియో సినిమా ఓటిటి ఫ్లాట్‌ఫామ్‌లో మే 27న స్ట్రీమింగ్‌కానుంది.. భూ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో ప్రముఖ దర్శకుడు విజయ్ తెరకెక్కించారు.. శర్వంత్‌రామ్ క్రియేషన్స్ అండ్ షిరిడీసాయి మూవీస్ పతాకాలపై సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రానికి జవ్వాజి రామాంజనేయులు, యం. రాజశేఖరరెడ్డి నిర్మాతలు.. ఈసందర్భంగా మేకర్స్ మాట్లాడుతూ, భూ సినిమా అద్యంతం సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు.. దర్శకుడు విజయ్ సినిమాను చాలా బాగా తీశారన్నారు..

# ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేస్తారు



లహరి ఫిల్మ్స్, ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేసిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేమ్‌ఫేమస్... సుమంత్ ప్రభాస్ దర్శకత్వం వహించటంతోపాటు ప్రధానపాత్రలో నటించారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర ప్రముఖ తారాగణం.. అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మించారు.. ఇప్పటికే ప్రామిసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హై బజ్‌ను క్రియేట్ చేసింది.. ఈచిత్రం ఈనెల 25న విడుదల కానుది.. ఈనేపథ్యంలో సుమంత్ ప్రభాస్ మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. సినిమాల్లోకి రావాలనే ఉద్దేశ్యం మొదట్లో లేదు.. కాలేజీలో అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో షార్ట్‌ఫిల్మ్‌చేశాను.. కాగా ఈసినిమా కోసం ఆడిషన్స్ చేశాం.. కానీ ఎవరూ సరిగ్గా కుదరలేదు.. షూట్‌కు వెళ్లే పదిరోజుల ముందు ఇందులో నటుడిగా చేరాను.. ఇదంతా చాయ్‌బిస్కెట్ నిర్మాతలు నాపై పెట్టుకున్న నమ్మకం వలనే సాధ్యమైంది.. సినిమాను సింక్ సౌండ్లఓ షూట్‌చేశాం... చాలా నమ్మకంగా ఉన్నాం.. ఇందులో ఉన్న కుర్రాళ్ల ఎనర్జీని తెరపై ట్రాన్స్‌లేట్ చేయటానికి ప్రయత్నించారు.దాదాపు అందరూ కొత్తవారితోచేశాం..అందరూ బ్రిలియెంట్‌గా పెర్ఫార్మ్ చేశారు.. ఇది బయోపిక్ కాదు.కానీ ఏం పనిచేసినా, ఫేమస్ అవ్వాలనుకునే ఉద్దేశ్యం ఉన్న వాళ్లకి ఇది బయోపిక్.. నా మొదటి ప్రాధాన్యత రచన, దర్శకత్వానికి ఉంటుంది... ఈసినిమా ద్వారా ఒక మార్కెట్ క్రియేట్ అయితే రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ వెళ్లాలని ఉంది. చిన్నప్పటి నుంచి పాజిటివ్‌గా ఉండటం అలవాటు మనం పాజిటివ్‌గా ఉంటే మనకి అంతా పాజిటివ్‌నే జరుగుతుందనే నిజాన్ని బలంగా నమ్ముతాను..

# 'ఆర్‌ఆర్‌ఆర్' విలన్ కన్నుమూత



ప్రముఖ హాలీవుడ్ నటుడు రే స్టీవెన్ సన్ షూటింగ్‌లో సెట్‌లోనే అకస్మాత్తుగా మృతిచెందారు.. థోర్ మూవీతో ఆయన సినీ అభిమానులకు చేరువయ్యారు. ఐర్లాండ్‌కు చెందిన స్టీవెన్ బ్రిటీష్ ఓల్డ్ వీక్ థియేటర్‌లోయాక్టింగ్ పూర్తిచేశారు. ఆపై బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చారు.. ఇదిలా ఉంటే ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో బ్రిటీష్ ఆఫీసర్ స్కాట్‌పాత్రలో నటించిన ఈయన్ని అంత తేలిగ్గా ప్రేక్షకులు మర్చిపోలేరు. కేవలం చూపుల తోనే క్రూరత్వాన్ని పండించిన ఈ టాలెంటెడ్ యాక్టర్‌కు ఆర్‌ఆర్‌ఆర్ ఇండియన్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్ తీసుకొచ్చింది.. రాజమౌళి పర్ఫెక్ట్‌గా ఆ పాత్రకి రే స్టీవెన్ సన్‌ను ఎంపిక చేశారనే కితాబు కూడ లభించింది. తాజాగా ఆయన హాలీవుడ్ వెబ్‌సిరీస్ అషికాలో నటించారు. త్వరలో ఇది డిస్నీహాట్ స్టార్‌లో స్ట్రీమిగ్‌కానుంది.. కాగా స్టీవెన్‌మృతికి కారణాలు తెలియరా లేదు..షూటింగ్ సెట్‌లోనే ఆయన మృతిచెందినట్టు సమాచారం.. ఆయన మృతిపట్ల హాలీవుడ్ ప్రముఖులతోపాటు ఆర్‌ఆర్‌ఆర్‌కు పనిచేసిన ప్రతిఒక్కరూ గుర్తుచేసుకుంటూ ట్విట్టర్‌లోపోస్టులు పెడుతున్నారు.

# పబ్లిసిటీ డిజైనర్ హీరోగా 'ఓతండ్రి తీర్పు'



ప్రముఖ పబ్లిసిటీ డిజైనర్ వివ రెడ్డి (విష్ణువర్ధన్‌రెడ్డి మావూరపు) హీరోగా ఏవీకే ఫిలిమ్స్ బ్యానర్‌పై లయన్ ఆరిగ పూడి విజయ్‌కుమార్ సమర్పణలో రాబో తున్న చిత్రం ఓ తండ్రి తీర్పు. లయన్ శ్రీరామ్ దత్తి నిర్మాత... ప్రతాప్ భీమ వరపు దర్శకత్వంలో ఓ తండ్రి తీర్పు సినిమా ఎడి టింగ్ పనులు పూర్తిచేసు కుంది..రాజేంద్ర రాజు కాంచనపల్లి రచన, దర్శకత్వ పర్యవేక్షణలో తల్లి దండ్రుల ఆస్తులపై ఉన్న ప్రేమ, తల్లి దండ్రులపై లేకపోవటం ఎంత మానసికక్షోభకు గురిచేస్తుందో ఇతి వృత్తాంతంగా పూర్తయిన ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగవంతంగా పూర్తిచేసు కుంటుంది.. ఈచిత్రంలో కొడుకుగా వివ రెడ్డి ప్రధాపాత్రలో నటిస్తున్నారు.. ఒకమంచి కుటుంబ కథాచిత్రంగా నిర్మిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని నిర్మాత శ్రీరామ్ దత్తి పేర్కొన్నారు.

# 'జస్ట్ ఏ మినిట్' టీజర్



అభిషేక్ పచ్చిపాల, నాజియాఖాన్, వినీషా, ఇషిత నటీనటులుగా రూపొందుతున్నచిత్రం జస్ట్ ఏ మినిట్.. రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కలిసి డాక్టర్ ధర్మపురి ప్రకాష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పూర్ణస్ యశ్వంత్ దర్శకుడు.. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం సెన్సార్ పను ల్లో ఉంది..ఇటీవల ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. ఈ టీజర్‌చూసిన ప్రతిఒక్కరూ చక్కని ప్రశంసలు అం దించారు. త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈసందర్భంగా దర్శక, నిర్మాతలు మాట్లాడారు. చక్కని 'ప్రేమకథ'తో సాగే వినోదాత్మక చిత్రమన్నారు.. అభిషేక్ పచ్చిపాల ఇందులోహీరోగా చక్కని నటన కనబర్చారన్నారు.. కామెడీ, లవ్ ఎంటర్‌టైనర్‌తో అలరించనుందని అన్నారు.. సెన్సార్ పనుల్లో ఉన్న ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు.

# జాన్వీ తీరుపై... నెటిజన్ల కామెంట్లు



'అతిలోకసుందరి' శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ ఇపుడు వరుస సినిమాలతో బిజీగా ఉంది.. అందం, అభినయంతో ప్రశంసలు అందుకుంటూనే ఉంది.. ఇటీవల మిలి, గుడ్ లక్ జెర్రీ సినిమాలతో అదరగొట్టింది.. తన అద్భుతమైన అభినయాన్ని చూపించి సినీఅభిమానులను అలరించింది.. సినిమాలతోపాఉట నిజజీవితంలోనూ అదిరిపోయే ఔట్‌ఫిట్‌లతో నెట్టింటిని షేక్ చేస్తోంది.. రెడ్ కార్పెట్‌పై అద్భుతమైన వేషధారణతో అంతకు మించిన ఆత్మ విశ్వాసంతో నడుస్తూ ముందుకు సాగుతోంది.. తాజాగా ఆమె ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలోమీడియా కంట పడింది.. స్కైబ్లూ అండ్ వైట్ కలర్ ప్రింటెడ్ సింగిల్ పీస్ డ్రెస్‌లో చాలా అందంగా కన్పిం చింది. ఆదే సమయంలో ఆమె ఓ తెల్లటి పిల్లోని మోస్తూకన్పించింది.. జాన్వీ లుక్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది.. ఇదిలా ఉండగా నెటిజన్స్ ఆమెపై దారుణమైన ట్రోల్ చేస్తున్నారు. అసలు ఆ దిండు ఎందుకంటూ కామెంట్లు చేస్తున్నారు.. ఓ నెటిజన్ అయితే ఆమె హోటల్ నుంచి ఈ దిండును దొంగతనం చేసి ఉంటుందని చెప్పగా, మరొకరు ఆమె ఫ్లైట్‌లోవెళ్తుందా లేక రైలులోవెళ్తుందా అంటూ కామెంట్ చేశారు..ఏది ఏమైనా జాన్వీకపూర్ దిండుతోకన్పించటం పెద్ద చర్చనీయాంశంగా మారింది.. కెరీర్‌పరంగా జాన్వీ నితేష్ తివారి దర్శకత్వంలో రాబోతున్న మాంటిక్‌డ్రామా బవాల్లో కన్పించనుంది..

# తెలుగు ప్రేక్షకుల కోసం '2018'

మలయాళంలో రీసెంట్‌గా విడుదలైన చిత్రం '2018'. ఈసినిమా బ్లాక్‌బస్టర్‌టాక్‌తో ముందుకు సాగుతూ మంచి కలెక్షన్లు రాబడుతోంది.. పదిరోజుల్లోనే 100 కోట్ల క్లబ్‌లోకి చేరింది..ఇదిలా ఉండగా 2018 ఆగస్టులోరుతుపవనాల కారణంగా భారీవర్షాలు కురిసి కేరళలో సుమారు 164మంది



ప్రాణాలు కోల్పోయారు.. కేరళ చరిత్రలో సుమారు ఓ శతాబ్దంలో ఇదే అతిపెద్ద వరదలుగా నిలిచాయి.. దీన్ని బేస్ చేసుకుని జూడ్ అంథనీ జోసెఫ్ ఈచిత్రాన్నిఅద్భుతంగా తెరకెక్కించారు.. కేరళలోని ఓమార్మూల పల్లెటూరు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది..మలయాళంలో సంచలనం సృష్టించిన ఈచిత్రాన్ని తెలుగులోప్రముఖ నిర్మాత బన్నీవాసు రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తోంది.. ఈసినిమా తెలుగు రిలీజ్ హక్కులను ఆయన దకి ్కంచుకున్నట్టు తాజా సమాచారం..

## తిరుపతిలో అలరించిన వెంకటేశ్వర బృందం



ఇచ్ఛాపురం, మే 23 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట స్థానిక వెంకటేశ్వర కళాబృందం హరినామ సంకీర్తన నిర్వహించింది. కళా కారులు చిన్నా గురుస్వామి భగవద్గీత శ్లోకాలు, అన్నమయ్య కీర్తనలు, ఘంటసాల పాడిన పాటలు, అదివో అల్లదివో పొదగం టిమయ, గణగణాసుందర, బ్రహ్మామొక్కటే పరబ్రహ్మ మొక్కటే, అంతర్యామి అలసి సొలసితి, ఏడుకొండలవాడా ఎక్కడున్నావయ్యా అనే గీతాలు ఆలపించారు. తెలంగాణ హైదరాబాద్ నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పి.జీ లింగం టీటీడీ దేవస్థానం సత్కరించింది.

## ఫకీరుపేట సచివాలయంకు సేవా వజ్ర అవార్డు

ఇచ్ఛాపురం, మే 23 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు ఫకీరుపేట సచివాలయం పరిధిలో వలంటీర్ ఎర్ర అప్పారావుకు సేవావజ్ర అవార్డు దక్కింది. నియోజక వర్గస్థాయిలో ఐదుగురికి అవార్డులకు ఎంపిక చేయగా అప్పారావుకు అవార్డు రావడం పట్ల కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ సన్మానించారు. అలాగే వాలంటీర్లుకు సేవా మిత్ర అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో అడ్మిన్ కనకరత్నం, వెల్ఫేర్‌అసిస్టెంట్ ఊర్వశి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో వైఎస్సార్ బీమా పంపిణీ



ఇచ్ఛాపురం, మే 23 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ 12వవార్డులో నర్తు పాపమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుమార్తె నయనాల సుజాతకు వైఎస్సార్ బీమా తక్షణ పరిహారం 10వేల రూపాయలు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుడ్డెపు త్రినాధ్, బాలకృష్ణ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రోజువారి నీటి సరఫరా

ఇచ్ఛాపురం, మే 23 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో బుధవారం నుంచి రోజువారి కొళాయిల ద్వారానీటి సరఫరా పునరుద్దరిస్తున్నట్లు కమిషనర్ ఎన్. రమేష్ చెప్పారు. పంపుహౌస్‌లో రెండు మోటార్లు మరమ్మతుకు గురి కావడంతో వాటి స్థానంలో సామాగ్రి కొనుగోలు చేసి మర మ్మతులు పూర్తి చేశారు. బాహుదానదిలో నిర్మిం చిన అడ్డుకట్టను కూడా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పరిశీలించారు. వెంటనే నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు.



## రాష్ట్రాభివృద్ధే జగన్ ధ్యేయం

గార, మే 23 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం పూసర్లపాడులోని సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపిపి గొండు రఘురాం అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం జరిగిన భూసర్వేను మళ్లీ రైతుల ప్రయోజనాల కోసం రీసర్వే చేయించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అలాగే రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించే ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. ఈనాడు ఒక్కపైసా కూడా ఖర్చు లేకుండా ప్రజలకు అన్ని సేవలను అందించడానికే ఈ సచివాలయాలు అన్నారు. ముంజేటి కృష్ణమూర్తి, గొండు కృష్ణ మూర్తి, పీస శ్రీహరి, అరకల కల్పనా రామకృష్ణ, పీస గోపి, మార్పు పృద్వీరాజ్, గొల్లంగి ఆరుద్ర వెంకటేశ్వర రావు, అరవలచిన అప్పారావు, కోయ్యాన నాగభూషణరావు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిపురంలో గడపగడపకు కార్యక్రమం

మందస, మే 23 ప్రభాతవార్త



మండలం హరిపురం పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్‌సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ముందుగా శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అప్పలరాజు పాల్గొన్నారు. అనంతరం హరిపురంలో నూతనంగా స్థాపించిన జూనియర్ కళాశాలను పార్టీ నాయకులతో కలిసి మంత్రి ప్రారంభించారు. అలాగే ఇల్లు లేని పేదవారి కోసం నిర్మిస్తున్న జగనన్న కాలనీ పనులకు లేఅవుట్ వద్ద శంకుస్థాపన చేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అడుగడుగునా మంత్రి డాక్టర్ సీదిరికి మహిళలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు.

## శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులు



పలాస, మే 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్లను ఇచ్చే జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన శిలా పలకాన్ని దుండగులు ధ్వంసం చేసిన ఘటన మందస మండలం హరిపురం గ్రామంలో చోటు చేసుకుంది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు హరిపురం గ్రామంలో పాల్గొననున్న నేపథ్యంలో జగనన్న ఇల్లు కాలనీకి సాయంత్రం 3 గంటలకు శంకుస్థాపన చేసేందుకు గాను శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చీమలవలసలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ఆమదాలవలస, మే 23 ప్రభాతవార్త



మండలం చీమలవలస గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 10 నుంచి 23వరకు నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథిగా ఆమదాలవలస మండల సీనియర్ వైసీపీ నాయకులు సువ్వారి గాంధీ పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా పేడాడ వైకుంఠరావు, బగాది నేతాజీ, గురుగుబెల్లి రాజశేఖర్, 24 టీంలు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి రాగో లు, ద్వితీయ బహుమతి చీమలవలస కాలనీ, తృతీయ బహుమతి చీమలవలస జట్లుకు ఇవ్వడం జరిగింది. క్రీడాకారులకు క్రీడలు ఆడడం వలన మానసికంగా, శారీరక ధృడంగా ఉంటారని తెలియజేశారు. సర్పంచ్ సనపల చల్లన్నాయుడు, రామకృష్ణ, సుధాకర్, రామకృష్ణ, కనిమెట్ట మాజీ సర్పంచ్ కింతలి జగన్నాథం, కె. రమేష్, ఎన్.రామకృష్ణ, బి.సాయి, గురుగుబెల్లి రాజు, క్రీడాకారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నేరం



పలాస, మే 23 ప్రభాతవార్త

పలాస ఆర్‌డిఓ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం 1994 అమలు తీరుపై కార్యక్ర మం జరిగింది. ఆర్‌డిఓ టి.సీతారామ్మూర్తి మాట్లా డుతూ లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఆడభ్రూణహత్యలు అరికట్టడానికి అలాగే దేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి లింగ ఎంపిక పద్ధతులను ఆడ, మగ తెలుసుకోవడం నేరమని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ట్రెనింగ్ డాక్టర్ ఎం.ఎ.అంబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లో బర్త్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అలాగే అంగన్వాడీ వైద్య సిబ్బంది సమన్వయంతో అబార్షన్,రక్తహీనతపై దృష్టి పెట్టి పరీక్షలు జరపాలని కోరారు. గ్రీన్‌ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ సామాజిక విలువలు, వ్యక్తిగత విలువలు తెలియజేసి సరైన నడవడికతో సమాజాన్ని తీసుకువెళ్లవల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సిబ్బంది ఎస్.కరుణమ్మ, వి.సునంద విజయ్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సినీనటుడు శరత్‌బాబు మృతికి సంతాపం



ఆమదాలవలస, మే 23 ప్రభాతవార్త

సినీనటుడు శరత్‌బాబు మృతికి సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. మంగళవారం ఆమదాలవలస పట్ట ణంలోని శ్రీదేవి థియేటర్ ఆవరణలో రాష్ట్ర సాంస్కృ తికశాఖ బోర్డు డైరెక్టర్ జెజె మోహనరావు ఆధ్వర్యంలో సినీ నటుడు శరత్‌బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలసిన శరత్‌బాబు ధన్యులని, చలన చిత్రరంగానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెకె వెంకటేశ్వరరావు, బి.జనార్ధనరావు, బి.మోహనరావు, బి.రాజేష్, బి.భాస్కరరావు, బి.సూర్యనారాయణ, ప్రభాకరరావు, బి.సూర్యనారాయణ, కె.వి.రాజారావులతో పాటు పలు స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తల కళాభిమానులు, కళాపోషకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## గురండిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకు మన ప్రభుత్వం



కొత్తూరు, మే 23 ప్రభాతవార్త

మండలంలోని గురండి గ్రామ పంచాయతీలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం 146వ రోజు కార్యక్రమాన్ని చేపట్టిరు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురండి గ్రామంలో విస్తృతంగా ఇంటింటా తిరుగుతూ వైకాపా ప్రభుత్వ మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన గురించి ఆమె సవివరంగా తెలిపారు. అనంతరం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో వివిధ రూపాలలో పలు రకాల ప్రభుత్వ పథకాల ద్వారా అబ్ధి పొందిన లబ్ధిదారుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పనితీరు పట్ల వారి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల సమాధానాలతో ఆమె ఆనందాన్ని పొంది వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్నది జగనన్న ప్రభుత్వమేనని ఈ సందర్భంగా హితవు పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, వైకాపా మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ,జెడ్పీటిసి కామక భాగ్యవతి, గండివలస ఆనందరావు, బూర్లె శ్రీనివాసరావు, వనుము లక్ష్మీనారాయణ,పెదకోట సాధుబాబు, కుంచాల రత్నం, గంధవరపు నాగేంద్ర, కామక త్రినాధరావు, పంకజదాస్, వైకాపా నేతలు, శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, మహిళలతో పాటు మండల పరిషత్ ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు, గురండి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తకాలనీకి తాగునీటి కుళాయి ఏర్పాటు

సంతబొమ్మాళి, మే 23 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మించిన కొండ మీదకాలనీకి ఇంటింటికి తాగునీరు కొళాయిలు ఏర్పాటు చేశారు. గ్రామంలో అన్ని వీధులకు ఇంటింటికి కుళాయిలు ఇదివరకే ఉండగా తాజాగా కొండమీద కాలనీ ఇల్లు ఏర్పడ్డాయి. ఈ కాలనీ వాసులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిషయం సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి దృష్టికి కాలనీవాసులు తేవడంతో ఆమె స్పందించారు. ఈ విషయం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దృష్టిలో పెట్టి కాలనీ వాసులందరికీ ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ మధు, సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు దగ్గరుండి మంగళవారం నీటి సరఫరా చేయించారు. ఇంతవరకు తాగునీటికి ఇబ్బంది పడిన ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## జగనన్న ఆణిముత్యాలకు నగదు పురస్కారం: ఎంఈఓ డి.రామారావు



ఆమదాలవలస, మే 23 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో చదువుకుంటూ నియోజక వర్గస్థాయిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారాలను అందిస్తూ, జగనన్న ఆణి ముత్యాలకు సత్కరిస్తున్నట్లు మండల విద్యా శాఖాధికారి దువ్వల రామారావు తెలిపారు. స్థానిక ఎంఆర్‌సిలో మంగళవారం జరిగిన హెచ్‌ఎంల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 25వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక శారదా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, స్థానిక శాసనసభ్యులు తమ్మి నేని సీతారాం ముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థు లను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ కార్యక్రమంలో సత్కరిస్తున్నందున నియోజకవర్గస్థాయి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, పత్రికా ప్రతినిధులు హాజరయ్యేటట్లు చూడాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశానుసారం నాడు నేడు పనులు మంజూరైన పాఠశాలలు జూన్ నెల స్కూల్ ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని మండల విద్యాసంక్షేమాధికారి, ఎపిఎం పైడి కూర్మారావు, ఎఇ రామారావు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమ కన్వీనర్ పేడాడ ప్రభాకరరావు, పొందూరు మండల విద్యాశాఖ అధికారి పి.రామరాజుతో పాటు అన్ని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెదేపా మహానాడుకు శ్రేణులు భారీగా తరలిరండి : మాజీ ఎమ్మెల్యే కలమట పిలుపు

కొత్తూరు, మే 23 ప్రభాతవార్త



ఈ నెల 27, 28 తేదీల్లో రాజ మహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు పాతపట్నం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం శ్రేణులు, కార్యకర్తలు, నేతలు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలి రావాలని పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం కొత్తూరు మండల కేంద్రంలోని తెదేపా మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలమట మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా భారీ ఎత్తున మహానాడు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. మహానాడు విజయవంతం చేసేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలి రావాలని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 41 సంవత్సరాలు పూర్తి చేసుకోవడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఎనిమిది పర్యాయాలు విద్యుత్ చార్జీలుపెంచి ప్రజల నడ్డి విరవడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా కూడా చేయలేకపోయిందన్నారు. మండు వేసవిలో అప్రకటిత విద్యుత్‌కోతలు వలన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. మండలంలోని కుంటిభద్ర, కుద్దిగాం గ్రామాల్లో అమ్మవారి పండుగలు ప్రజలు నిర్వహిస్తే ఆయా రోజుల్లో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయలేని వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొత్రకొండమోహనరావు, గెడ్డవలస కమలాకరరావు, పెద్దిన అమర్,సర్పంచ్‌లు లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, నెల్లి అచ్యుతరావు, అగతముడి అరుణ్‌కుమార్, ఎద్దు శ్రీనివాసరావు, కృష్ణ,వాసు, కొప్పల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి మేట్‌లపై ఆధారపడొద్దు :డ్వామా పీడీ చిట్టిరాజు

హిరమండలం, మే 23 ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు మేట్‌లపై ఆధారప డొద్దని డ్వామా పీడీ జీవీచిట్టిరాజు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక డ్వామా పీడీ చిట్టిరాజు నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ చిట్టి రాజు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు చక్కగా పనిచేసుకోవాలని మేట్‌లు మస్టర్లు పనికి వస్తున్న వారికి వేస్తున్నారా లేక రానివారికి వేస్తున్నారా చూసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి నెల వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.10,25,60,263లు ఖర్చు అయ్యిందని ఈ సందర్భంగా సిఆర్‌పిలు వెల్లడించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పని కొలతల్లో తేడాలు వద్దని, పని జరుగు ప్రదేశానికి వెళ్లాలని, పనికి రాని వారికి వేతనాలు చెల్లించవద్దని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ నెల 8వ తేదీ నుంచి 22వతేదీ వరకు సిఆర్‌పిలు సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, ఎపిడి రాధా, డివిఓ లవరాజు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్.వెంకటేశ్వరరావు, పి.ఆర్.జె ఈఈ నర్తు భాస్కరరావు, ఎపిఓ ఎ.శ్రీనివాసరావు, ఆరుగురు సిఆర్‌పిలు,ఎస్‌ఆర్‌పిలు కె.వెంకటరమణ, కె.మన్మధరావు, సర్పంచ్ డి.సుందరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25

## శ్రీవైభవ వెంకటేశ్వరునికి విశేష హెూమాలు

కోటబొమ్మాళి, మే 23 ప్రభాతవార్త



మండలం జర్జంగి పంచాయతీ గుంజులోవ గ్రామంలో వెలసిన శ్రీభూసమేత వైభవ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉమారుద్ర కోటేశ్వర శర్మ ఉభయ వేదాంత పండితులు చామర్తి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు సుశరాపు గణపతి శర్మ బ్రహ్మత్వంలో ఆలయధర్మకర్త పేడాడ చిరంజీవులు భారతి దంపతులు అలాగే ఆలయ అర్చకులు రంప ఆదిత్యశర్మల సమక్షంలో రెండవ రోజు శ్రీభూసమేత వైభవ వెంకటేశ్వరస్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. పాతఃకాల మండప పూజలు, నారాయణ మంత్రసహస్ర హోమం నిర్వహించడం జరిగింది. మంగళవాయిద్యాలతో కోలాటం, హరిరామ సంకీర్తన నడుమ ఉత్సవ విగ్రహాలతో గ్రామం నుంచి కోటబొమ్మాళి వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అంజనసేవ చేపట్టారు. ప్రపంచంలోనే పేరుప్రఖ్యాతులు గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం నాద నీరాజనం విధ్వాంసులు మావడూరు సత్యన్నారాయణ శర్మ బృందం చేపట్టిన కార్యక్రమాలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో 15మంది రుత్వికులు, భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సంక్షేమ సారధులుగా వాలంటీర్లు



కోటబొమ్మాళి, మే 23 ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా, సంక్షేమ సారధులుగా నిలుస్తున్న వాలంటీర్ సోదరసోదరీమణులు అభినందనీయులని జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు అన్నారు. మంగళవారం మండలం కొత్తపల్లి సచివాలయంలో వాలంటీర్లుకు వందనం కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి, రామేశ్వరం, సరియాపల్లి, దంత గ్రామ పంచాయతీల వాలంటీర్లుకు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల పింఛనుదారులకు 1వ తేదీన పింఛను అందించి వారి మన్ననలు పొందుతున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొమ్మాళి ఇందురాము, పిట్ట భారతి శ్రీనివాస్, బెలమర మహేష్, ఎంపీటీసీ ప్రతినిధి పంకు లక్ష్మిరాము, కార్యదర్శులు కె.కృష్ణారావు, బి.నరేష్, క్షేత్రసహాయకుడు దుబ్బ సింహాచలం, స్థానిక పెద్దలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

**చిన్నసానలో:** చిన్నసాన పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య ఆధ్వర్యంలో వాలంటీర్లుకు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు.

## మినరల్ సెస్ విడుదల చేయాలి

కోటబొమ్మాళి, మే 23 ప్రభాతవార్త

మండలం చిన్నసానపంచాయతీ పరిధి సర్వేనెంబరు 278, 340లో నిర్వహిస్తున్న క్వారీల ద్వారా సంబంధిత శాఖకు సమకూరుతున్న మినరల్ సెస్ పంచాయతీకి రావల్సిన సెస్‌ను విడుదల చేయాలని ఆ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య అధికారులను కోరారు. 2019 నుంచి రావల్సిన సెస్ రాలేదని సెస్ విడుదలచేస్తే పంచాయతీ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. లేని పక్షాన ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయమై తీసుకువెళ్తానని ఆయన అన్నారు.

## పాఠశాల స్థాయికి ఈ ఫలితాలను తీసుకువెళ్లాలి : డీఈవో

జలుమూరు / గార, మే 23 ప్రభాతవార్త



గార మండలంలోని వమరవిల్లి డైట్ శిక్షణా కార్యక్రమంలో రెండవరోజు కార్యక్రమంలో జిల్లాలోని డిఎస్సీ 1998, 2008, 2018 బ్యాచ్ ఉపాధ్యా యులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ తిరుమల చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లా భారతమ్మ మాట్లాడుతూ శిక్షణలో ఆటపాటలతో కథలు, కల్పనగా ప్రాథమిక తరగతుల పిల్లలకు చక్కని బోధన అభ్యసన మెళకువలను తెలిపేందుకు ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమం అద్భుతంగా జరుగుతుందని మండు వేసవిలో కూడా చల్లనైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కోఆర్డినేటర్ డైట్ అధ్యాపకులు కుప్పిలి చంద్రశేఖరరావు, జివి. రమణ, వేణుగోపాలరావు, సంతోష్, రమణ, సూర్యనారాయణ, రమేష్, ఉర్లాం సురేష్‌కుమార్ పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



పాతపట్నం, మే 23 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో కొలువైన ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నం గ్రామ దేవత శ్రీనీలమణి దుర్గ అమ్మవారి మహోత్సవాల్లో భాగంగా టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతిని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లును పరిశీలించిన అనంతరం భద్రతా చర్యలవిషయమై పలు అంశాలను చర్చించారు. అనంతరం సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో శాసన సభ్యురాలు రెడ్డి శాంతితో కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతిచే తన భర్త కీ.శే.రెడ్డి నాగభూషణరావు జ్ఞాపకార్థంగా నిర్మించిన అద్దాల మండపాన్ని సందర్శించారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ధర్మాన

సారవకోట, మే 23 ప్రభాతవార్త



మండలం మాకివలస కూడలి నుంచి జలుమూరు మండలం నగిరికటకం వరకు 10కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారిని మాజీ డిప్యూటీ సిఎం, ప్రస్తుత శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. వైఎస్సార్ ప్రభుత్వ హయాంలోని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా యని ఆయన స్పష్టం చేశారు. ఇటు సంక్షేమం అటు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వంశీకృష్ణ,సర్పంచ్ దండాసి ఎంపీటీసీ జ్ఞానేశ్వరమ్మ, శ్రీనివాసరావు, ఎంపీడీఓ విశ్వేశ్వరరావు,ఆర్‌అండ్‌బి ఏఈ యోగేశ్వరరావు, డీఈ తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జి.వెంకటరావు, బాడాన కృష్ణారావు, ఎన్.కృష్ణారావు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలుదు పంచాయతీకి చెందిన వలంటీర్లుకు వందనం కార్యక్రమాన్ని జరిపారు. తొగిరిపంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎన్టీఆర్ శతజయంతి మహానాడు ఉత్సవాల సన్నాహక సమావేశం

కొత్తూరు, మే 23 ప్రభాతవార్త



ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలోని ఎన్‌టిఆర్ శతజయంతి, పార్టీ మహానాడు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు అవసరమైన సన్నాహక సమావేశానికి పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మంగళవారం సాయంత్రం కొత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని ఎన్టీఆర్ శతజయంతి,పార్టీ మహానాడుకు పాతపట్నం నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున పార్టీ నేతలు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు హాజరయ్యేలా ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కృషి చేసి విజయవంతానికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పొత్రకొండ మోహనరావు, ఆగతముడి అరుణ్‌కుమార్, నెల్లి అచ్యుతరావు, నూలు వీరభద్రస్వామి, చింతాడ కోటేశ్వరరావు, లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, కొప్పల రామకృష్ణలతో సహా పలువురు తెదేపా మండల కీలక నేతలు పాల్గొన్నారు.

24-5Pg10:Layout 1 5/24/23 12:42 AM Page 1



# ఎలిమినేటర్ మ్యాచ్‌కోసం ముంబై, లక్నోలు ఢీ!

## నేడు చెన్నై చేపాక్‌లో ముంబయి ఇండియన్స్ వర్సెస్ లక్నోసూపర్ జెయింట్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కీలకపోరుకు సిద్ధం అవుతోంది. బుధవారం చెన్నై వేదికగా లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు టోర్నీలో ముందడుగు వేయనుండగా ఓడిన జట్టు ఇంటిబాట పడుతుంది. దాంతో రెండుజట్లు విజయంపై పట్టుదలతో ఉన్నాయి. అనూహ్యంగా ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చిన ముంబయి ఇండియన్స్ అదేజోరు కొనసాగించి టైటిల్ సాధించాలని ఉవ్విళ్లూరుతోంది.సన్‌రైజర్స్‌తో పట్టు బిగించిన రోహిత్ ఆర్మీ ఫుల్‌జోష్‌లో ఉంది. సమిష్టిప్రదర్శనతో ఒక్కసారిగా కెకెఆర్‌ను ఓడించి ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారుచేసుకున్న లక్నోజట్టుకూడా పటిష్టంగానే ఉంది. ఈమ్యాచ్ ఇపుడు అభిమానులకు సైతం ఆసక్తికరంగా మారింది. రెండుజట్లమధ్య ఇప్పటివరకూ మూడు మ్యాచ్‌లు జరిగితే మూడింటా కూడా లక్నో జట్టే గెలిచింది. గత సీజన్‌లో రెండు, ఈసీజన్‌లో ఓమ్యాచ్‌లో లక్నో చేతిలో ముంబయి ఓడింది. ఈరికార్డు రోహిత్‌ఫ్యాన్స్‌కు కలవరం కలిగిస్తోంది. చెన్నైలోని చేపాక్ స్టేడియం వేదిక కావడంతో ఇపుడు స్పిన్నర్లు కీలకం అవుతున్నారు. రెండుజట్లలో స్పిన్నర్లు సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో ఎలాంటి మార్పులుచేయడంలేదు. రోహిత్‌శర్మతోపాటు ఇషాన్‌కిషన్‌ను ఇన్నింగ్స్ ప్రారంభిస్తారు. మిడిలార్డర్‌లో సూర్యకుమార్, కామెరూన్‌గ్రీన్, నెహాల్ వధేరాలు ఆడతారు. ఇక తిలక్‌వర్మ ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకి రావచ్చు. గాయంతో దూరం కాగా ఆకాశ్‌మధ్వాల్ విష్ణువినోద్ వచ్చాడు. ఇరువురిలో ఒకరు ఇంపాక్ట్ అవుతారు. ముంబయి ముందు బౌలింగ్‌చేస్తే వీరు ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకి వస్తారు. లేదంటే ఎక్స్‌ట్రా బౌలర్‌కోసం ముంబయి ఇంపాక్ట్ ప్లేయర్ వాడుకోవచ్చు. స్పిన్నర్లుగా పియూష్‌చావ్లా, కుమార్ కార్తికేయలు బరిలోకివస్తారు. చేపాక్ వికెట్‌పై చావ్లాకు మంచి పట్టుంది. లక్నోతో ముంబయి జట్టు రోహిత్‌శర్మతోపాటు ఇషాన్‌కిషన్, కామెరూన్‌గ్రీన్, సూర్యకుమార్‌యాదవ్, టిమ్‌డేవిడ్, నెహాల్‌వధేరా, క్రిస్ జోర్డాన్, పియూష్ చావ్లా, జాసెన్ బెహ్రాండార్ఫ్, కుమార్ కార్తికేయ, ఆకాశ్‌మధ్వాల్లున్నారు.ఇంపాక్ట్‌ప్లేయర్‌గా విష్ణువినోద్, తిలక్‌వర్మల్లో ఒకరో ఉంటారు.



## టీమ్ డిన్నర్‌లో మిస్టర్‌కూల్ ఏడ్చేశాడు: హర్భజన్‌సింగ్



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో సక్సెస్‌ఫుల్‌కెప్టెన్‌లలో మిస్టర్‌కూల్ ఎంఎస్‌ధోనీ ఒకడు. ఐపిఎల్‌లో కూడా దోనీ సక్సెస్‌ఫుల్‌కెప్టెన్. ఈ సీజన్‌లోనూ జట్టును ప్లే ఆఫ్స్ వరకూ తెచ్చాడు. ఐపిఎల్‌లో రెండేళుచెన్నైని బ్యాన్‌చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రీ ఎంట్రీలో చెన్నై అదరగొట్టింది. ఏకంగా టైటిల్ నెగ్గింది. ఆ ఏడాది టీం డిన్నర్ సందర్భంగా జరిగిన ఒక షాకింగ్ ఘటనను హర్భజన్ గుర్తుచేసుకున్నాడు. ఎప్పటికీ మరిచిపోనని అన్నాడు. 2018లో రెండేళ్ల బ్యాన్ తర్వాత చెన్నై జట్టు మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చింది. అప్పుడు టీమ్ డిన్నర్ జరిగింది. మామూలుగా మగాడి కంట కన్నీళ్లురావు అంటూ డైలాగులు వింటాం. కానీ ఆరోజు డిన్నర్ సమయంలో దోనీ ఏడ్చేశాడు అని హర్భజన్ గుర్తుచేసుకున్నాడు. ధోనీ ఆసమయంలో చాలా ఎమోషనల్ అయ్యాడు. ఈ సంఘటన ఎవరికీ తెలియదు. అందుకే చెపుతున్నానని భజ్జీ అన్నాడు. అప్పుడు పక్కనే దక్షిణాఫ్రికా స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్‌కూడా ఉన్నాడు. ఆతడు కూడా 2018లో ఐపిఎల్ నెగ్గిన చెన్నై జట్టులో సభ్యుడే. ఆతడు కూడా ఈ ఘటన గురించి చెప్పాడు. అఫ్‌కోర్స్ నేనుకూడా అక్కడే ఉన్నా. ఆక్షణం ఎంఎస్‌ధోనీ చాలా ఎమోషనల్ ఆతడినిచూస్తే ఈ టీమ్‌ను ఎంతగా ప్రేమిస్తున్నాడో అర్థం అయింది. జట్టును తన ఫ్యామిలీ అనుకుంటాడు. ఆతడినిచూసి మేమంతా కూడా ఎమోషనల్ అయిపోయాం అన్నాడు.

## సిఎస్కే నాకు ఒక క్రికెట్ టీమ్‌కంటే ఎక్కువే!: డుప్లెసిస్

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్ నాకు ఒక క్రికెట్ టీమ్‌కంటే చాలా ఎక్కువ. నా పెద్దకుమార్తె సిఎస్కే టీమ్ హోటల్‌లోనే తన తొలి అడుగులువేసింది. ఆ ఘటనను సిఎస్కే వేడుకగా జరిపింది. ఆ సంవత్సరం తర్వాత అదే హోటల్‌లో నాకుమార్తెకు టైఫాయిడ్ వచ్చింది నేను నాభార్య తనకోసం చాలారోజులు ఆసుపత్రిలోనే ఉన్నాం. ఆ సమయంలో సిఎస్కే సిబ్బంది నాకుటుంబంపై ఎక్కువ శ్రద్ధచూపించారు. సూపర్‌కింగ్స్ స్టాఫ్, ఆసుపత్రి డాక్టర్లు ఎంతో శ్రద్ధచూపించారు. నాకూతురి ఆరోగ్యమే తమ ఏకైక బాధ్యత అన్నట్లు కొనసాగారు. ఆసమయంలో తానుప్రాక్టీస్‌కు సైతం సరిగ్గా వెళ్లలేదు. అయినా చెన్నై టీమ్ దానిగురించి అసలు పట్టించుకోలేదు. నాకుమార్తె ఎలా ఉంది. నాభార్య నేను బాగున్నామా అని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. అదీ చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు అంటే,. నేను వారితో గడిపిన ప్రతిక్షణం ఆస్వాదించానని డుప్లెసిస్ చెన్నైజట్టుతో తనకున్న అనుబంధం, అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. 2012లో సీఎస్కే తరపున ఐపిఎల్‌లోకి అరంగేట్రం చేసిన డుప్లెసిస్ 2021లో ఆ జట్టు తరపున చివరిమ్యాచ్ ఆడాడు. సందర్భం వచ్చిన ప్రతిసారి సిఎస్కే యాజమాన్యాన్ని ధోనీ సారథ్యాన్ని కొనియాడుతున్న డుప్లెసిస్ తన కుమార్తె ఉదంతాన్ని తాజాగా బయటపెట్టాడు.



## డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం లండన్‌కు ఫస్ట్‌బ్యాచ్

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కోసం టీమిండియా లండన్ బయలుదేరింది. ఐపిఎల్ 2023సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరని జట్లలోని భారత ఆటగాళ్లతోకూడిన ఫస్ట్‌బ్యాచ్ మంగళవారం ఉదయం 4.30 గంటలకు ముంబయి ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కింది. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్, టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్‌తోపాటు ప్లేయర్లు మహ్మద్ సిరాజ్, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, నెట్‌బౌలర్లు అనికేత్‌చౌదరి, ఆకాశ్‌దీప్, యర్ర ప్రధ్వీరాజ్ లండన్‌లో అడుగు పెట్టారు. మాజీ కెప్టెన్ కోహ్లీతోపాటు స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కూడా ఫస్ట్‌బ్యాచ్‌తోనే లండన్ వెళ్లాల్సి ఉన్నా వ్యక్తిగత కారణాలతో రెండురోజులు ఆలస్యంగా వస్తామని బోర్డుకు సమాచారం ఇచ్చారు. ఐపిఎల్ సీజన్ ప్లేఆఫ్స్ ఆడుతున్న భారత ఆటగాళ్లు ఈనెల 30లోపు లండన్ బయలుదేరతారని బోర్డు అధికారులు తెలిపారు. గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తోపాటు ముంబయి ఇండియన్స్, లక్నోసూపర్‌జెయింట్స్ ప్లే ఆఫ్స్ బెర్త్‌లు దక్కించుకున్న సంగతి తెలిసిందే. చివరినిమిషంలో ఆర్సీబీ రేసులోనుంచి తప్పుకుంది. మొదటి క్వాలిఫయర్ గుజరాత్, చెన్నై జట్లమధ్య జరుగుతోంది. ముంబయి లక్నో ఎలిమినేటర్‌మ్యాచ్ ఆడనున్నాయి. శుక్రవారం క్వాలిఫయర్ జరుగుతుంది. 28న ఫైనల్‌తో ఈ ధనాధన్ లీగ్‌కు తెరపడుతుంది. ఓవైపు ఐపిఎల్ ప్లేఆఫ్స్ కొనసాగుతుండగానే మరోవైపు టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ కసరత్తులు ప్రారంభించింది.

ఆట



## ఇక ఫుల్‌స్టాప్ పెట్టేద్దాం

### కోహ్లీ, గంభీర్ వివాదంపై ఎల్‌ఎస్‌జి ట్వీట్

**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో లీగ్‌దశ మ్యాచ్‌లు ఉత్కంఠంగా సాగాయి. వీటిలో మ్యాచ్ తర్వాత జరిగిన సంఘటనలు కూడా వైరల్ అయ్యాయి. లక్నో సూపర్‌జెయింట్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో జరిగిన ఘర్షణ, కోహ్లీ వర్సెస్ గంభీర్ నవీన్‌ఉల్‌హక్‌ల గొడవ చర్చనీయాంశం అయింది. తర్వాత ముగ్గురి మ్యాచ్‌ఫీజుల్లో కోతకూడా పడింది. రెండుజట్లమధ్యజరిగినపోరాటంలో చెరోసారి విజయంసాధించాయి. ముచ్చటగా మూడోసారి తలపడితే చూడాలని ఫ్యాన్స్ కూడా ఆశించారు. లీగ్‌దశలో బెంగళూరు తన చివరిమ్యాచ్‌లో గుజరాత్‌ను ఓడిస్తే ఎలిమినేటర్‌లో లక్నోతో తలపడాల్సి ఉండేది. కానీ అది జరగలేదు.అయితే ఫ్యాన్స్ మాత్రం కోహ్లీ కోహ్లీ అంటూ అరుస్తూ గంభీర్ నవీన్ ఉల్ హాక్‌ను ఉడికిస్తూనే ఉన్నారు. నవీన్‌సైతం సోషల్‌మీడియాలో కోహ్లీని ఉద్దేశించి పోస్టులుపెడుతూ వివాదం కొనసాగించాడు. దీనిపై ఇప్పటికే కోహ్లీఫ్యాన్స్ నవీన్‌కు కౌంటర్లు వేస్తున్నారు. అయితే ఈ గొడవకు ఫుల్‌స్టాప్‌పెట్టేదిశగా లక్నో సూపర్‌జెయింట్స్ యాజమాన్యం అడుగులువేసింది. కాంప్రమైజ్ అవుదామంటూ ముందుకువచ్చింది. జరిగిందేదో జరిగింది. ఇంతటితో ఆపేద్దాం. వచ్చేసీజన్‌లో మళ్లీ కలుసుకుందాం అనే అర్థం వచ్చేలా ఎల్‌ఎస్‌జి టీమ్ ట్విట్టర్‌లో పోస్టుపెట్టింది. అయితే కొందరు ఫ్యాన్స్ మాత్రం వచ్చే సీజన్‌లో ఆటతోనే సమాధానం చెపుదాం అంటూ ట్వీట్లుచేసారు.


## ప్లే ఆఫ్స్‌లో రైనాను చెన్నైఫ్యాన్స్‌రీకాల్!



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్ ప్లే ఆఫ్స్ పరంగా ఇపుడు టీమిండియా మాజీ ఆటగాడు సురేష్‌రైనాగురించి ప్రస్తావిస్తున్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు సార్లు ట్రోఫీ అందుకోవడంలో కీలకపాత్రపోషించిన వ్యక్తి సురేష్‌రైనా. ఐపిఎల్‌తో ఆయనకు ఎంతో అనుబంధం ఉంది. టీమిండియాకు ఎన్నో ఏళ్లు ఆడి, ఎన్నో సక్సెస్‌లు సాధించడంలో కీలకంగా కొనసాగాడు. ఐపిఎల్ ఆతడికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. మిస్టర్ ఐపిఎల్‌గా పేరుగాంచాడు. ధోనీని థలా అంటే లీడర్ అని పిలుచుకునే సిఎస్కే ఫ్యాన్స్ రైనాను చిన్న థలా అంటూ ముద్దుగా పిలుస్తారు. దోనీ రిటైర్మెంట్‌ప్రకటించినరోజే 2020 ఆగస్టు 15న అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన సురేష్‌రైనా 2022 సెప్టెంబరులో ఐపిఎల్‌కు కూడా గుడ్‌బై చెప్పాడు. ఐపిఎల్‌లో సిఎస్కేజట్టు నాలుగుసార్లు విజేతగా నిలవడంలో కీలకపాత్రపోషించాడు. నాకౌట్‌దశలో ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల్లో సత్తాచూపించాడు. ఐపిఎల్ చరిత్రలో క్వాలిఫయర్, ఎలిమినేటర్, ఫైనల్‌మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన ఏకైక ప్లేయర్ సురేశ్‌రైనా. ఐపిఎల్‌లో మొత్తం 205 మ్యాచ్‌లు ఆడిన రైనా 5528 పరుగులుచేసాడు. ఒకసెంచరీ 39 అర్థశతకాలున్నాయి. ఇపుడు తాజా సీజన్‌లో చెన్నై జట్టు గుజరాత్‌తో తలపడుతున్న సందర్భంగా సిఎస్కే అభిమానులు రైనాను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ఆతడి రికార్డులతో పోస్టులు వెల్లువెత్తించారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు చివరి గంట వరకు అదే ధోరణిని కనబరచాయి. చివర్లో వచ్చిన అమ్మకాలు సూచీలను దిగజార్చాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు చివర్లో అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లను కలవరపచ్చాయి. అదానీ గ్రూప్ షేర్లు కూడా కొనసాగింది.



ఉదయం సెన్సెక్స్ 62,098.16 వద్ద లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 62,245.19 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 18.11 పాయింట్లు లాభపడి 61,981.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 18,419.75 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 33.60 పాయింట్లు పెరిగి 18,348 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్‌మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ గ్రూప్ కంపెనీ షేర్ల ర్యాలీ వరుసగా మూడోరోజు కొనసాగింది. సుప్రీంకోర్టు కమిటీ సమర్పించిన నివేదికను ఊరటగా భావిస్తున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఈ స్టాక్స్ కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. 18వ వార్షికోత్సవం సందర్భంగా స్పైస్‌జెట్ ప్రత్యేకధరలను ప్రకటించింది. కంపెనీ షేరు మంగళవారం 13.93 శాతం క్షీణించి రూ.24.16 వద్ద నిలిచింది.

## జియో మార్ట్‌లో ఉద్యోగుల తొలగింపు

**న్యూఢిల్లీ, మే 23:** ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా తొలగించే సంస్థల్లో రిలయన్స్ జియో మార్ట్ కూడా చేరిపోయింది. ఇ-కామర్స్ ప్లాట్ ఫామ్ అయిన జియో మార్ట్ వెయ్యి మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపుతోంది. అంతే కాకుండా రానున్న వారాల్లో మరో 9,900 మంది ఉద్యోగులను తొలగించనుంది. దీనికి కారణం ఏంటని పరిశీలిస్తే, లాభాలు పెంచుకునేందుకు జియో మార్ట్ ఈ కార్యక్రమానికి తెరతీసింది. ఖర్చులు తగ్గించుకోవడం ద్వారా లాభాలు పెంచుకోవడంపై సంస్థ ప్రస్తుతం దృష్టిసారించింది. కార్పొరేట్ ఆఫీస్‌లో 500 మందిని, క్షేత్రస్థాయిలో మరో 500 మందిని రాజీనామా చేయాలని జియో మార్ట్ కోరినట్లు తెలిసింది. పనితీరు మెరుగుపరుచుకోవాలనే ప్రణాళిక కార్యక్రమం మరింత మంది ఉద్యోగులను చేర్చినట్లు సమాచారం. లాభాలు పెంచుకోవడంలో భాగంగా సగం మేర ఫుల్ ఫిల్‌మెంట్ కేంద్రాలను మూసివేయనుంది. స్థానిక స్టోర్లకు ఫుల్ ఫిల్‌మెంట్ కేంద్రాల నుంచే ఉత్పత్తులను సరఫరా చేస్తుంటుంది. రిలయన్స్ రిటైల్ ఇటీవలే



344 మిలియన్ డాలర్లతో మెట్రో ఏజీ హోల్ సేల్ వ్యాపారాన్ని కొనుగోలు చేసింది. తాజా సంస్కరణల వెనుక ఇది కూడా ఒక కారణమేనని తెలుస్తోంది. మెట్రో ఏజీ కార్యకలాపాలను రిలయన్స్ రిటైల్‌తో అనుసంధానించే క్రమంలో అదనంగా ఉన్న ఉద్యోగులను తొలగించడం కూడా ఇందులో భాగంగా ఉంది.

## 12.12 లక్షల యూజర్లను కోల్పోయిన వొడాఫోన్ ఐడియా

**న్యూఢిల్లీ, మే 23:** భారతదేశంలో అతిపెద్ద టెలికం సంస్థలైన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ గత మార్చి నెలలో భారీ సంఖ్యలో కొత్త సబ్‌స్క్రైబర్లను పొందింది. అయితే వొడాఫోన్ ఐడియా మాత్రమే రోజురోజుకి తన యూజర్లను కోల్పోతూనే ఉంది. 2023 మార్చి నెలలో రిలయన్స జియోకు 30.5 లక్షల మంది కొత్త మొబైల్ యూజర్లు చేరారు. దీంతో జియో యూజర్ల సంఖ్య ఏకంగా 43 కోట్లు దాటింది. 2023 ఫిబ్రవరిలో ఈ సంఖ్య 42.71 లక్షలుగా నమోదైంది. ఎయిర్‌టెల్ కూడా మార్చి నెలలో 10.37 లక్షల కొత్త సబ్‌స్క్రైబర్లను పొందింది. ఈ కొత్త సబ్‌స్క్రైబర్ల సంఖ్యతో మొత్తం యూజర్ల సంఖ్య 37.09 కోట్లకు చేరింది. అంతకుముందు ఫిబ్రవరిలో ఎయిర్‌టెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 36.98 కోట్లుగా ఉండేది, ఈ రెండు సంస్థలు మార్చిలో మంచి వృద్ధిని నమోదు చేసుకోగలిగాయి. ఇక వొడాఫోన్ ఐడియా విషయానికి వస్తే, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ సంస్థ యూజర్లు క్రమంగా తగ్గుతున్నారు. ఈ యేడాది మార్చిలో 12.12 లక్షలమంది యూజర్లను కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో వొడాఫోన్ ఐడియా సబ్‌స్క్రైబర్ల సంఖ్య 23.67 కోట్లకు పడిపోయింది. ఫిబ్రవరిలో ఈ సంఖ్య 23.79 కోట్లుగా ఉండేది. మరింత వృద్ధిని సాధించడానికి, ఎక్కువ మంది సబ్ స్క్రైబర్లను ఆకర్షించడానికి జియో, ఎయిర్‌టెల్ రెండూ 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాయి. అంతేకాకుండా రూ.239 అంత కన్నా ఎక్కువ ప్లాన్‌తో రీచార్జ్ చేసుకున్న కస్టమర్లకు 5జి ఉన్నప్రాంతాల్లో 5జి నెట్‌వర్క్‌పై ఉచితంగా అన్‌లిమిటెడ్ డేటా అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌ను విస్తరించడంతో పరుగులు పెడుతుంటే వొడాఫోన్ ఐడియా మాత్రం ఇంకా 5జి నెట్‌వర్క్ లాంచ్ చేయనే లేదు.

**ముంబై, మే 23:** రూ.2వేల నోట్ల ఉపసంహరణ ప్రకటన తర్వాత దేశవ్యాప్తంగా బ్యాంకుల్లో నోట్లను మార్చుకునేందుకు మంగళవారం తొలిరోజు. అయితే నోట్లు మార్చుకోవడానికి వెళ్లిన అనేక మంది గందరగోళానికి గురయ్యారు. అసలు ఆధార్, పాన్, ఇతర ధృవపత్రాల విషయంలో ముందుగా

## నోట్ల మార్పిడి గందరగోళం..ఒక్కో బ్యాంకులో ఒక్కోలా..

ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థలైన యాక్సిస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, ఎస్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు బ్యాంకు ఆఫ్ ఇండియా ఎలాంటి ఐడీ ప్రూఫ్ అడగటం లేదని తెలిసింది. ఇదే క్రమంలో కోటక్ మహీంద్రాబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బ్యాంకుఆఫ్ బరోడాలు తమ ఖాతాదారులు కాని వారు నోట్లు మార్చుకోవడానికి ఐడీప్రూఫ్ తప్పనిసరి చేశాయి. ఇక ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల విషయానికి వస్తే అందరూ ఫారమ్స్ పూరించాల్సి ఉండగా, ఖాతాదారులు కాని వారి విషయంలో ఐడీ ప్రూఫ్ తప్పనిసరని సదరు బ్యాంకులు వెల్లడించాయి. అయితే ఢిల్లీలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, ఇండియన్‌బ్యాంకులు మాత్రం రూ.2వేల నోట్లు మార్చుకోవాలంటే వాటిని కస్టమర్లు తమ ఖాతాల్లో డిపాజిట్ చేయాలని చెబుతున్నట్లు కొందరు కస్టమర్లు వెల్లడించారు. అయితే నోట్ల మార్పిడికి ప్రత్యేకమైన రూల్స్ లేదా విధానాన్ని తీసుకురాలేదని బ్యాంకులు తమకు నచ్చిన పద్ధతులను అవలంభించొచ్చని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపిన విషయం విదితమే.



## బిటి గ్రూప్‌లో ఉద్యోగులు ఇంటికి..

**న్యూఢిల్లీ, మే 23:** ప్రపంచవ్యాప్తంగా భారీ లేఆఫ్స్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే దిగ్గజ టెక్‌కంపెనీలు తొలగింపులను ప్రకటించగా, ఇటీవల టెలికం దిగ్గజం వొడాఫోన్ కూడా లేఆఫ్స్ ప్రకటించింది. తాజాగా బ్రిటిన్‌కు చెందిన మల్టీ నేషనల్ టెలీ కమ్యూనికేషన్ సంస్థ బిటి గ్రూప్ భారీగా ఉద్యోగాల తొలగింపును ప్రకటించింది. రాబోయే 5-7 యేళ్లలో 55వేల మంది ఉద్యోగులను తీసేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రతికూల పరిస్థితుల మధ్య ఖర్చులను తగ్గించడంతో పాటు సంస్థను లాభదాయకత వైపు కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం బిటిగ్రూప్‌లో మొత్తం 1.30లక్షల మంది పనిచేస్తుండగా, 2028-30 నాటికి ఉద్యోగుల సంఖ్య తగ్గించాలని కంపెనీ సిఇఒ ఫిలిప్ జాన్సన్ అన్నారు. ఇదే సమయంలో కంపెనీని డిజిటలైజ్ చేసి మరింత సమర్థవంతంగా మార్చాలని నిర్ణయించామని, పనితీరును సరళతరం చేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. 2030 నాటికి పూర్తిస్థాయి ఫైబర్ నెట్‌వర్క్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# వాణిజ్యం

## భారత్‌లో ఐఫోన్ తయారీ నిలిపివేత!

**న్యూఢిల్లీ, మే 23:** కర్ణాటకలోని కోలార్ ప్రాంతంలో విస్ట్రాన్ ఐఫోన్ అసెంబ్లింగ్ యూనిట్ కలిగి ఉన్న విషయం విదితమే. ఆపిల్ నిబంధనల ప్రకారం ఉత్పత్తి ద్వారా లాభాలను ఆర్జించడం కష్టతరంగా మారింది. దీంతో ఇండియాలో ప్లాంట్ విక్రయించాలని కంపెనీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విస్ట్రాన్ కేవలం ఐఫోన్ అసెంబ్లీ ప్రొవైడర్‌గా దీర్ఘకాలిక లాభదాయకత లేకపోవడాన్ని ఎదుర్కొంటోంది. దీంతో వచ్చే యేడాదిలోగా మెజారిటీ పెట్టుబడిని ఉపసంహరించుకోవాలని విస్ట్రాన్ చూస్తోంది. ఈ క్రమంలో కంపెనీ ఇండియాలో తన కార్యకలాపాలను క్రమంగా తగ్గిస్తోంది. ఇప్పుడు కంపెనీ వియత్నాం, మెక్సికో వంటి దేశాల్లో ఉన్న ప్రధాన ఐటి వ్యాపారంపై దృష్టిపెట్టాలని విస్ట్రాన్ నిర్ణయించింది. ప్రస్తుతం ఐఫోన్ అసెంబ్లింగ్ వ్యాపారంలో ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ సింహభాగాన్ని కలిగి ఉన్నాయి. ఇవి ఆపిల్ సంస్థకు అతిపెద్ద సరఫరాదారులుగా ఉన్నాయి. ఇవి ఇన్వెంటరీని కూడా భారీస్థాయిలో నిర్వహిస్తూ ఉంటాయి. వీటితో పోలిస్తే విస్ట్రాన్ పరిమాణం చాలా చిన్నగా ఉన్నందున అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని తెలుస్తోంది. కంపెనీ 2017లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. బెంగళూరు సమీపంలోని కోలార్ ప్రాంతంలో విస్ట్రాన్ ప్లాంట్ కలిగి ఉంది. ఇది తన ఉద్యోగులను నిలుపుకోవడానికి చాలా కష్టపడింది. 2020 డిసెంబరు-2021 జనవరిలో అల్లర్లు భారీస్థాయిలో జరిగాయి. చైనాతో పోల్చినప్పుడు భారతీయ ఉద్యోగుల మనస్తత్వం భిన్నంగా ఉండడం, పని సంస్కృతిలో తేడాలు కంపెనీకి అనేక సవాళ్లను తెచ్చాయి. పునర్నిర్మాణంలో భాగంగా విస్ట్రాన్



తన ఐఫోన్ అసెంబ్లీ సౌకర్యాన్ని టాటా గ్రూప్‌కు విక్రయిస్తోంది. నివేదికల ప్రకారం టాటా గ్రూప్ దేశంలో రాబోయే ఐఫోన్ 15 మోడల్ అసెంబుల్ చేయడానికి ట్రయల్స్ నిర్వహిస్తోంది.

## అదానీ ఇన్వెస్టర్‌కు జాక్‌పాట్

**ముంబై, మే 23:** అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ భారీ నష్టాలను మూటగట్టుకుంది. లక్షల కోట్ల విలువైన మార్కెట్ విలువ తుడిచుపెట్టుకుపోతోంది. అయితే తాజా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అదానీకి చెందిన స్టాక్స్ అన్నీ తిరిగి ఫామ్‌లోకి వచ్చాయి. సంస్థ మార్కెట్ విలువ కూడా పది లక్షల కోట్లను అధిగమించింది. ఈ క్రమంలో జీక్యూజీ పార్ట్‌నర్స్ చైర్మన్ రాజీవ్ జైన్ అదానీ నాలుగు కంపెనీలలో పెట్టిన పెట్టుబడులతో కేవలం 100 రోజులలోపే 65.18 శాతం రాబడిని పొందారు. విలువపరంగా మార్చి 2న రూ.15,446.35 కోట్లుగా ఉన్న పెట్టుబడులు మంగళవారం నాటి ట్రేడింగ్‌తో కలిపి ఏకంగా రూ.10,069 కోట్లు పెరిగి రూ.25,515 కోట్లకు చేరింది. మార్చిలో అదానీ గ్రూప్ కంపెనీలో జీక్యూజీ పెట్టుబడి రూ.15,446 కోట్లతో పోలిస్తే ఇది 65శాతం పెరగడం విశేషం. కేవలం 52 ట్రేడింగ్ సెషన్‌లలో జీక్యూజీ పార్ట్‌నర్స్ పెట్టుబడి రూ.25వేల కోట్లకు పెరిగింది. ఈ కంపెనీలలో పెట్టుబడులు పెట్టడంపై పెట్టుబడిదారులు ఆశ్చర్యపోనవసరం లేదని, సమర్థుడైన ప్రమోటర్ ద్వారా నిర్వహించిన ఆస్తులని రాజీవ్ జైన్ ప్రకటించారు. కాగా జీక్యూజీ చైర్మన్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీస్ రాజీవ్ జైన్, 2 బిలియన్ డాలర్ల నికర విలువతో ఫోర్బ్స్ బిలియనీర్స్ 2023 జాబితాలో ప్రవేశించారు. నాలుగు అదానీ గ్రూప్ కంపెనీలు 20-75 శాతం మధ్య ర్యాలీచేశాయి. దీనికి తోడు అదానీ గ్రూపులో



అవకతవకలపై ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీం నియమించిన ప్యానెల్ తేల్చి చెప్పడంతో అదానీ షేర్లలో ఇన్వెస్టర్ల ఆసక్తి నెలకొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.